కారణాలవల్ల ఇదివరకు రైతాంగం సాగుచేస్తున్నటువంటి అనేక బంజర్లు, తరాల నుంచి అనుభవిస్తున్నవన్నీ కూడా ఇప్పుడు ప్రభుత్వము పట్టాలకు ఇవ్వడం లేదు. అవి ఎంతోకాలమునుంచి రైతులక్రింద ఉన్నప్పటికినీ, వాటిని ఎంత బాగుచేసిఉండినప్పటికినీ, కేవలం technical కారణాలచేత, అవి గవర్నమెంటు భూములే నసే దృష్టితో వారిని evict చేసే సందర్భంలో వారికి rehabilitation కల్పించేందుకు వాళ్లకు బంజర్లు ఏమైనా ఇవ్వడమో, లేక తక్కువ ఖరీదుకు ఇవ్వడమో, లేక ఆ భూములు ఉచితంగా ఇవ్వడంగాని చేయవలసి యుంటుంది. ఈ సందర్భంలో ఆ భూమిని ఇంతకుముందు రైతు ఏవిధంగా సాగుచేస్తున్నాడు అనే విషయాన్ని ప్రభుత్వము దృష్టిలో ఉంచుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ఇక్కడ దీనికి amendment ఖచ్చితంగా, statutory గా పెట్టడానికి వీలులేదు. కాబట్టి కేవలం amendment తీసుకురావడం లేదు. కాని ఈ విషయాన్ని ప్రభుత్వము దృష్టిలో ఉంచుకోకపోయినట్టయితే నెల్లూరు జిల్లాలో దర్శి, పొదిలి, ఉదయగిరి, ఆత్మకూరు, ఇవన్నీకూడ ఇదివరకు estates క్రింద ఉన్నవి కాబట్టి చాలా నష్టము వస్తుంది. ఉపముఖ్యమంత్రిగారు తప్పకుండా ఈ విషయంలో ఏదైనా వాగ్దానం చేయాలని మనవిచేస్తున్నాను.*

Mr. SPEAKER :—Mr. Gopalakrishnayya, you are not moving your amendment to refer the Bill to the select committee.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—No, Sir.

Mr. SPEAKER :—There are two sets of amendments of yours, of which, one refers to the date of the market price of land to be taken into account and the other refers to the rehabilitation.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—

అధ్యక్షా ! ఇప్పుడు ముఖ్యంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు వస్తున్నప్పుడు, చుట్టుప్రక్కల areas లో మొట్టమొదట ధరలు చాలా తేడాలుగా వేసినారని గవర్నమెంటు reports లో ఉన్నప్పటికీ మొత్తానికి పాతపద్ధతిలో ధరలు వేస్తూ వచ్చారు. ఈవేళ అక్కడ ధరలు పెరుగుతున్నాయి. సాధారణంగా ఒక ప్రాజెక్టు వస్తుంది అంటే ధరలు పెరిగిపోవడంసహజమే. అక్కడ ఎక్కువ ధరలు లేకపోయినప్పటికీ, పైనుంచి జనము వచ్చేటప్పటికి, ఆత్రుతతో కొనివేస్తూవుంటారు. క్రిందటి తడవ తుంగభద్ర area లో కూడ అదే సమస్య వచ్చింది. అప్పుడు చివరకుఒక శాసనం కూడ తీసుకురావలసివచ్చింది. ఆశాసనంద్వారా తుంగభద్ర area లో ఉన్నటువంటి జనం తప్ప, బయటివారు ఆ భూములను కొనడం నిషేధించింది. అందువల్ల ధరలు పెరుగుతాయి అనేదాంట్లో ఎవరికేమి అనుమానం లేదు. దీంట్లో రెండు రకాలున్నాయి. ఉత్త inflation పెంచేందుకు ప్రయత్నించేది ఉన్నది. సహజంగా అక్కడే ఉన్నటువంటి పరిణామం పెరిగినందువల్ల, వాళ్ళయొక్క జీవిత పరిణా

మంలోకూడ మార్పు వచ్చినందువల్ల, అవి పెరిగి కొనుక్కోక తప్పనటువంటి పరిస్థితి వున్నది. ఈ రెంటిని మనం సమన్వయం చేసి డబ్బు ఏమైనా ఇప్పించాలి.

రెండవది, స్థలాలు acquire చేసే సందర్భంలో, ముఖ్యంగా ఇళ్ళకోసం ఇందాక నాగిరెడ్డిగారుకూడ చెప్పారు. అక్కడ పనిచేసేటటువంటివాళ్ళు ఇళ్ళు ఎక్కడ వేసుకోవాలో, ఎక్కడ వుండాలో తెలియకుండేదు. రోడ్డు పొడవునా, 20 మైళ్ళవరకూ ఆ ప్రాంతాలు వుంటాయి. ఆ ప్రాంతాలలో అంతాకూడా కూలిజనాన్ని తీసుకు వచ్చి వారికి తగిన provision చూపకుండానే మీరు పని చేస్తూఉండండి, contractors మిమ్ము చూచుకొంటారని చెప్పుతూ వాళ్ళతో పని మాత్రం చేయించుకొంటూ ఉంటారు, వాళ్ళకు accommodation ఉండదు. Transport facilities ఉండవు, మరే facilities కూడా ఉండవు.

Mr. SPEAKER :—This is not general administration. This is only land acquisition.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Land acquisition లోనే ఆ భూములు తీసుకోవలెననే సమస్య వస్తుంది. అందువల్ల వారికోసం భూములు తీసుకోవాలనేదికూడ వున్నది. కనుక ఆ workers ఉండేందుకు కూడ వారికి ముందు భూమి provide చేసేటటువంటి ఏర్పాటు చేస్తే సరిపోతుంది. తరువాత భూమి ఇవ్వడం అనేదాన్ని గురించి ఆ క్లాజు వచ్చినప్పుడు మాట్లాడు తాను.

Mr. SPEAKER :—The question is :

The Nagarjunasagar Project (Acquisition of Land) Bill, 1956 be taken into consideration.

The motion was carried.

Clause 3.

Mr. SPEAKER :—Motion moved :

Clause 3 do stand part of the Bill.

THE HON. SRI N. SANJEEVA REDDI :—Sir, I beg to move:

In clause 3, for the figures, letters and word "8th December 1952" in the two places where they occur *substitute* the figures, letters and word, "1st July 1953".

దీనికి Government amendment ఒకటి ఉన్నది. వచ్చిన amendments అన్నీ పరిశీలనచేసి అన్నింటినీ సమన్వయ పరచి అనవసరంగా వేరే amendments ఏవి పెట్టకుండా ఉంటారనే అభిప్రాయంతో ఈ రకమైన amendments ను తీసుకు వచ్చాను.

21st August 1956]

Mr. SPEAKER :—Is Mr. Gopalakrishnayya giving up his amendment ?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—గవర్నమెంటు amendment వచ్చింది. మా amendment కూడ పెడతాము. ఏదైనా రానివ్వండి. నేను ఎందుకు మూడు amendments ఇచ్చానో, నా ఉద్దేశం మనవిచేస్తాను. ఒకటి, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినరోజు శాశ్వతంగా ఉండేందుకు, రెండవది, నందికొండ ఎప్పుడు ఏర్పడేది అంటే, అది ఇంకా contemplation లో ఉన్నది. మళ్ళీ గవర్నరు trip వెళ్లి, Planning Commission వారు దానిని final గా accept చేశామని అన్నప్పుడు దాదాపు అది ~~fair~~ fait accomply అవుతుందేగాని అంతవరకు కాదు. అందువల్ల ఈ రెండు తారీఖులలో ఏదో ఒకటి తీసుకోవలెనని నా ఉద్దేశము. ఇప్పుడు వచ్చిన amendment లో ప్రభుత్వంవారు దాదాపు ఒప్పుకొని July అన్నారు, నేను October అన్నాను. చరిత్ర ప్రసిద్ధమైన రాష్ట్రమును సాధించుకొన్నాము. గనుక ఆ తారీఖు historical గా ఉంటుంది గనుక, ఆ తారీఖు ఏర్పాటు చేయడానికి బహుశా వీలుంటుందేమో వారినికూడా మరొక తూరి ఆలోచించమని కోరుతున్నాను.

THE HON. SRI N. SANJEEVA REDDI :— మనకు కొత్తగా రాష్ట్రము వచ్చింది కాబట్టి, dates of birth అన్నీ మారుస్తామని అంటే ఎట్లా ? అందరూకూడ different dates లో పుట్టారు గదా. (laughter)

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—I am not pressing my amendments.

Mr. SPEAKER :—The question is :

In clause 3, for the figures, letters and word " 8th December 1952" in the two places where they occur *substitute* the figures, letters and word, " 1st July 1953 ".

The amendment was carried.

Mr. SPEAKER :—I suppose there are no other amendments to clause 3.

SRI V. VISWESWARA RAO :—Sir, there is an amendment of mine to add a new explanation to sub-clause (1) (iii) of clause 3. It runs thus :

Explanation :—The Government may, on the request made by the land-owner agree to give any other Government land the cost of which is equal to the cost of the land acquired, or agree to pay the cost

of a portion of the land taken and to the remaining portion, the Government may give Government land the cost of which will be equal to the amount due."

THE HON. SRI N. SANJEEVA REDDI :— Sir, Government have no objection to accept the Explanation with a slight variation. The explanation as suggested by Government will read thus:

"The Government may, on the request of the landowner, agree to give in exchange any Government land the cost of which is, in their opinion, equal to the cost of the land acquired, *or*, agree to pay the cost of a portion of the land acquired and for the remaining portion give the Government land the cost of which is in their opinion equal to the amount due."

The amendment was put to vote and carried.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Sir, I have given notice of an amendment to clause 3.

Mr. SPEAKER :—Yes, there are two amendments of yours, one of which is to substitute '10th November 1955' for '8th December 1952' in two places where they occur, and the other is to substitute '1st March 1955' for the words '8th December 1952' where they occur. Those two amendments do not arise in view of the amendment of the Deputy Chief Minister which has just now been carried.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Then there is an amendment of mine to add an explanation to clause 4. I request that amendment may be taken up for discussion under clause 3 in view of the amendment of the Deputy Chief Minister adopted by the House just now. I mean the explanation now adopted.

Mr. SPEAKER :—All right.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Mr. Speaker, Sir, I beg to move:

Add the following as an explanation to clause 3:

Explanation: "The compensation so awarded must be paid to the landowner within three months of the acquisition."

Mr. SPEAKER :—You cannot fix the dates, Mr. Gopalakrishnayya. It is not practicable.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ఇక్కడ ఒక విషయము చెప్పవలసి యున్నది. ప్రధానంగా జరిగేదేమిటంటే పొలము తీసుకుంటారనుకోండి. ఆ తరువాత వాళ్లు వరుసగా అనేక పర్యాయములు తిరుగవలసి వస్తు

న్నది. అప్పటికి ఆ పొలము తీసుకుని మూడు సంవత్సరాలు అయినది. ఇంతవరకు ఎన్నిసార్లో తిరిగారు. Acquisition డబ్బు యింతవరకూ యివ్వలేదు. ఆరు సంవత్సరాలవరకు యివ్వలేదని మొన్న మంత్రిగారు ఒక Local Board వ్యవహారములో రోడ్డువేసిన విషయములో చెప్పారు. అక్కడ రోడ్డుమాత్రము ఉన్నది. కాని పొలము అనుభవించటానికి వీలులేకుండా పోతున్నదని మంత్రిగారే చెప్పారు. ఇటువంటి పరిస్థితులున్నప్పుడు మూడు నెలలు కాకపోయినా ఆరు నెలలు అని పెట్టినా కూడా అభ్యంతరము ఉండదు. ఏ వ్యవహారము చూచినా సంవత్సరాలు జరిగి పోతున్నవి. అందువల్ల యీ విషయములో time limit పెట్టాలని అంటున్నాను. Position ఎట్లా ఉన్నదంటే, యితని చేతులలో పొలము లేదు. వేరే పొలము కొనుక్కుందామని అనుకుంటే, యివ్వవలసిన డబ్బు యివ్వలేదు. అలాంటప్పుడు అతను ఏమి చేయాలో తెలియదు. కాబట్టి దీనికి ప్రభుత్వం వేరే ఏదైనా మార్గము చూపించదలచుకున్నదేమో చెప్పాలని అంటున్నాను. ఈ కారణములవల్ల నేను ఈ amendment ను తెచ్చాను. ప్రభుత్వము దీనిని accept చేస్తారని ఆశిస్తున్నాను.

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇది చాలా యిబ్బందులకు దారి తీస్తుంది. ఇందులో చాలా complications ఉన్నవి. ఒక్కొక్క చోట legal difficulty కూడ ఉంటుంది. ఉదాహరణకు ఈ భూమి నాది, అని ఒకరు అంటారు. కాదని యింకొకరు అంటారు. ఇలాంటి troubles ఎన్నో వస్తాయి. కాబట్టి 3 months అని ఒక hard and fast rule పెట్టితే, చాలా యిబ్బంది వస్తుంది. కాబట్టి నేను ఆ ప్రాజెక్టు వైపుకు వెళ్లినప్పుడు, అలాంటి కేసులు నా దృష్టికి తెస్తే, ఇవ్వవలసిన compensation త్వరలో యిచ్చేటట్లు ఏర్పాటు చేస్తాను. ఆ విధంగా ఏదైనా ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చునుగాని, statutory గా ఈ చట్టములోనే ఒక provision విధించి పెట్టితే, అది చాలా complications కు, difficulties కు దారి తీస్తుంది. Therefore I am not prepared to accept any such time limit. But we shall see that it does not exceed six months.

Mr. SPEAKER :—You can take that promise from the Minister. You are not then pressing your amendment, I suppose, Mr. Gopala-Krishnayya.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— No Sir, I am pressing it.

Mr. SPEAKER :—There are practical dfficulties. You are not considering them Mr. Gopalakrishnayya.

THE HON. SRI N. SANJEEVA REDDI :—I am not prepared to accept any limit. We shall see that it does exceed six months.

Mr. SPEAKER :—The question is :

Add the following as an Explanation to Clause 3 :

Explanation : The compensation so awarded must be paid to the landowner within three months of the acquisition.

The motion was lost.
Clause 3 as amended was put and carried.
Clauses 4 and 5 were put and carried.
Clause 2 was put and carried.

Clause 1

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Sir, there is an amendment of mine to this clause.

Mr. SPEAKER :—I do not think your amendment is necessary; because Government have taken power under clause 1 to extend this Bill to other districts. For this is what clause 1 (2) (b) says :

"(b) The Government may, by notification in the Andhra Gazette, extend all or any of the provisions of this Act to any other district in the said State on such date as they may appoint."

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—I am not moving my amendment, Sir.

Clause 1 was put and carried.
The preamble was put and carried.

THE HON. SRI N. SANJEEVA REDDI :—Sir, I beg to move that......" Nagarjunasagar Project (Acquisition of Land) Bill, 1956 be passed into law "

SRI G. YELLAMANDA REDDI :— ఇంతకుముందుగా నేను ఒక విషయము చెప్పాను. ఆ విషయము మంత్రిగారు catch చేసినట్లుగా లేదు. నీటితో మునిగిపోయే ప్రాంతం అంతయూ estate భూమిగా వున్నచోట్లు వున్నవి. ఆ estate అంతా ఇప్పుడు ప్రభుత్వము రద్దు చేస్తున్నది కాబట్టి, వాటికి పట్టాలు ఇస్తున్నారు. కట్టిన శిస్తులకు రశీదులు లేవు. పట్టాలు, కొన్నింటికి ఇవ్వలేదు. కొన్నిటికి ఇవ్వబోతున్నారు. పైగా project affected area అంతా అదివరకు బంజర్లే కాబట్టి, ఆ బంజరు భూములకు 'పట్టాలు ఇవ్వడము లేదని ప్రభుత్వము రూలు ప్యాసుచేసింది. కాని ఆ భూములలో చాలా కాలముగా సాగుచేస్తున్న

21st August 1956] [Sri G. YellamandaReddi

భూములుకూడా కొన్ని ఉన్నవి. అవి పూర్వము జమీందారీ ఏరియాలో ఉండడమువల్ల survey and settlement జరగకపోవడము మూలాన ఆ రైతాంగానికి ఇంతవరకూ పట్టాలు ఇవ్వలేదు. ఇప్పుడు కొత్తగా (interruption)

Mr. SPEAKER :— I find that what all you are saying is not relevant to the present bill.

SRI G. YELLAMANDA REDDI :— No, Sir. I am coming to the point, Sir.

THE HON. SRI N. SANJEEVA REDDI :—Sir, I have caught the point. Not that I have not understood it, but what Yellamanda Reddi is saying, is a still more difficult problem. ఆ భూమి ఆయనది అవునా కాదా అనేది ముందు determine చేయాల్సివున్నది. Then on a part with others they will get the compensation amount on that land పట్టా అనేది ఉంటే, అదిఎంత అని నిర్ణయించటానికి separate Act వున్నది. పట్టా వుంటే automatic గా compensation యిస్తారు, లేకపోతే land యిస్తారు. Therefore, it has nothing to do with this. Separate గా ఏదైనా ఉంటే దాని ప్రకారము చేయాలి.

Mr. SPEAKER :—All these matters will be considered under clause 3 as amended.

The question is :

The Nagarjunasagar Project (Acquisition of Land) Bill, 1956 be passed into law.

The motion was carried and the Bill was passed into law.

Mr. SPEAKER :—Before we take up the next Bill I shall read to the House the message from the Governor.

MESSAGE FROM THE GOVERNOR.

Mr. SPEAKER :—I have to announce to the House that the following message dated 13th August 1956 has been received from the Governor of Andhra :

In pursuance of Article 207(1) of the Constitution of India, I, Chandulal Madhavlal Trivedi, Governor of Andhra, hereby give my recommendation to the introduction in the Legislative Assembly of the Madras General Sales-Tax (Andhra Amendment) Bill, 1956.

(2) THE MADRAS GENERAL SALES-TAX (ANDHRA AMENDMENT) BILL, 1956

THE HON. SRI D. SANJIVAYYA :— Mr. Speaker, Sir, I beg to introduce the Madras General Sales Tax (Andhra Amendment) Bill, 1956 and move that the Bill be taken into consideration.

అధ్యక్షా! గత సంవత్సరము డిశంబరులో ఆంధ్ర ప్రభుత్వం ఈ పన్నుల చట్టము ఏ విధముగా ఉన్నది, ఈ పన్నులు ప్రభుత్వానికి సక్రమంగా వసూలు అవుతున్నవా, లేదా, లేకపోతే ఏ విధముగా వసూలు కావడము లేదు, వాటికి కారణములు ఏమిటి, సులభముగా వసూలు కావటానికి మార్గాలు ఏమిటి, అనే వివరాలు అన్నీ సమగ్రంగా విచారించటానికి ఒక కమిటీని ప్రభుత్వం నియమించింది. ఆ కమిటీ ఈ విషయములు అన్నీ సమగ్రంగా విచారించి గత మే నెల ఆఖరున ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ఆ కమిటీ వారు చేసిన సిఫార్సులు అన్నింటిలో ఒకటి తప్ప మిగతా సిఫార్సులు అన్నీ కమిటీ సభ్యులందరూ ఆమోదించారు. అందులో ముఖ్యంగా వర్తకులు పదేపదే కోరుచున్న ఒక వాంఛను వారు నెరవేర్చటానికి ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. అది ఏమిటంటే, యిప్పుడు ఉన్న multi point tax ను తీసివేసి, single point tax ను వేసేటట్లు చేస్తే బాగా ఉంటుందని వర్తకులు అందరూ చెబుతున్నారు. వర్తకులు ఆ విధముగా చెప్పటానికి ప్రధాన కారణము ఒకటి ఉన్నది. Single point tax వేస్తే ఒక్క చోటనే ఎవరో ఒక పెద్ద వర్తకుడు ఈ పన్ను చెల్లిస్తాడు. మిగతా చిన్న చిన్న చిల్లర వర్తకులందరూ కూడా దీనికి సంబంధించిన ఈ పన్నులు, చట్ట నిర్వహణకు సంబంధించిన లెక్కలు తయారు చేయడము చాలా కష్టముగా ఉంటుందని, అందువల్ల single point tax కావాలని కోరుతున్నారు. ఈ single point tax చాలా వరకు recommend చేశారని నేను భావిస్తున్నాను. అందులో యిప్పుడు ప్రవేశపెట్టిన బిల్లులోని మూడవ సెక్షనులోనే మూడు భాగాలుగా మేము ఏర్పాటు చేశాము. మొదటి భాగములో articles మీద మామూలుగా ఉండే multi point tax గాక additional Sales-Tax అనేది యింతకు ముందు ఉన్నది. ఈ multi purpose tax అట్లాగ retain చేస్తూ, ఈ additional tax ను మాత్రం ఎక్కడెక్కడైతే ఆరుపైసలు ఉన్నదో దానిని తొమ్మిది పైసలు చేశాము. ఎక్కడెక్కడైతే మూడు పైసలు ఉన్నదో, దానిని ఆరు పైసలు చేశాము.

రెండవ లిస్టులో ఉండేవాటి మీదనే కేవలం single point sales tax ఏర్పాటు చేసినాము. మూడవ లిస్టులో చెప్పబడిన వాటిమీద single point purchase tax

ఏర్పాటు చేసినాము. ఇవన్నీకూడా కమిటీవారు ఏకగ్రీవంగా చేసిన సిఫార్సులే. కమిటీవారు Sales-Tax Officers కు కొన్ని అధికారాలు ఇచ్చే విషయమై పరిశీలించి కొన్ని అధికారాలను ఇవ్వడం అవసరమనే సిఫార్సు చేశారు. ఆ సిఫార్సులను పురస్కరించుకొని assessing authority కి అంటే Assistant Commercial Tax Officer మొదలుకొని పై అధికారులు అన్నమాట. ఏ shop ను అయినా godown ను అయినా, lorry ని అయినా search చేయడానికి అధికారం ఏర్పాటు చేసినాము. అంతేకాకుండా కమిటీవారు ఇండ్లనుకూడా search చేయడానికి అధికారం ఇవ్వాలని సిఫార్సు చేశారు. ఈ విషయంలో మాత్రం వారి సూచన ఏకగ్రీవంగా చేయబడలేదు. ముగ్గురు సభ్యులు dissent minutes వ్రాసినారు, వీటి నన్నింటినీ మేము పరిశీలన చేసినాము. పరిశీలన చేసి కొంత మార్పుకూడా చేసినాము. Shops, Godowns, Lorries మొదలయినవి warrants లేకుండా పరిశీలన చేసే అవకాశం ఉన్నది. కాని residential accommodation search చేసే సందర్భంలో, అధికారి మేజస్ట్రేటు దగ్గరకు పోయి, అతనిని satisfy చేసి, అతని దగ్గర నుంచి ఒక warrant తీసుకున్న తరువాత search చేసే పద్ధతిని ఇందులో పెట్టినాము. ఇవి ఈ బిల్లులోని ప్రధాన విషయాలు. Penalties విషయంలో,fines విధించే అధికారంమాత్రమే కాకుండా ఒక ఆరు మాసములవరకు simple imprisonment కూడా వేయడానికి ఇందులో అవకాశం కల్పించాను. ఈ విషయాన్ని కమిటీ వారే ఏ భేదాభిప్రాయం లేకుండా తెలిపినారు. మిగతా విషయాలు అంత ప్రధాన విషయాలుకావని మనవిచేస్తూ దీనిమీద చర్చజరగడానికి సమ్మతిస్తున్నాను. చర్చలో సభ్యులేమైనా సూచనలు చేస్తే వాటి విషయం ఆలోచించడానికి అవకాశం ఉంటుంది.

Mr. SPEAKER :—Motion moved:

The Madras General Sales-Tax (Andhra Amendment) Bill, 1956 be taken into consideration.

There is a dilatory motion of Sri Vavilala Gopalakrishnayya to refer the Bill to a select committee. Are you moving it ?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Yes, Sir.

Mr. SPEAKER : We have had an expert committee on it recently.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— Sir, I beg to move that......The Madras General Sales-Tax (Andhra Amendment) Bill, 1956 be referred to a select committee.

ఈ బిల్లును తిరిగి select committee కి పంపాలని కోరడానికి కారణం ఏమిటంటే కమిటీవారి అభిప్రాయాలన్నింటినీ ప్రభుత్వంవారు ఒప్పుకోలేదు.

95% ఒప్పుకున్నారనుకోండి; కాని vital point ఒకటి వున్నది. అది ఒప్పుకో లేదు. కమిటీ రిపోర్టు 11 వ పేజీ 28 వ పేరాగ్రాఫులో చూడండి.

దానిలో "The Committee recommends exemption in millets, onions, potatoes, dried and salted fish and hand-pounded rice sold in the All India Village and Cottage Industries Boards and registered Co-operative Societies for the reason that the millet is the poor man's food. The onions and potatoes are also liable to perish easily.

Dried and salted fish are also perishable commodities and provide only a hand-to-mouth existence for the persons dealing in them. And the encouragement of hand-pounded rice as the main employment for hundreds of womenfolk in villages." అని ఉంది.

THE HON. SRI D. SANJIVAYYA :—కమిటీవారు చేసిన సిఫార్సులలో millets, onions, potatoes, dried fish - వీటి మీద tax తీసి వేయాలన్నారు. Handloom cloth విషయంలో కూడా చెప్పారు. ప్రత్యేకంగా handloom cloth ను మాత్రమే అమ్ముతుండే దుకాణాల విషయంలో ఏ tax వసూలు చేయడం లేదు. కాని handloom cloth ను ఏ దుకాణంలో అమ్మినా tax లేకుండా చేయాలని వారు సిఫార్సు చేశారు.

Dried fish విషయంలో tax లేకుండా చేయడానికి మేము అంగీకరించినాము. Hand pounded rice మీద వారు చేసిన recommendation ను అంగీకరిస్తున్నాము. Handloom cloth అమ్మకం మీద tax ఉండకూడదని మేము అంగీకరిస్తున్నాము. కాని hanloom cloth కు నిజమైన ప్రోత్సాహం కావాలంటే దానికై ప్రత్యేక దుకాణాలు పెట్టుకుంటేనే ప్రోత్సాహం ఇవ్వాలని ప్రభుత్వం అభిప్రాయానికి వచ్చింది. Mill cloth తో కలిపి అమ్మే handloom-cloth కు యీ అవకాశం యిస్తే వ్యాపారస్థులకు లెక్కలు తయారు చేయడానికి, అధికారులకు checking చేయడానికి చాలా కష్టంగా ఉంటుంది. Onions విషయంలో కమిటీవారు చేసిన సిఫార్సు ఏమిటంటే perishable కాబట్టి tax తీసి వేయాలన్నారు. Perishable goods అంటే కాయగూరలు - వంకాయ, బెండకాయ, గోంగూర - ఇటువంటివి ఒకటి రెండురోజుల్లో చెడిపోతాయి; మూడవ రోజుకు ప్రయోజనం లేకుండా పోతాయి కాబట్టి perishable అనవచ్చు. మేముమాత్రం ఇండ్లలో ఉర్లగడ్డలు, ఉల్లిగడ్డలు తినడంలేదా ? ఇవి జాగ్రత్త పరిస్తే మూడు మాసాలు చెడకుండా వాడడానికి వీలు వున్నది. Onions, potatoes వర్తకులు చేసే complaint ఏమిటంటే, wagon facilities సరిగా లేవు.

wagons మూసివేయడంవల్ల మురిగిపోతున్నాయని, అదీగాక onions, potatoes మీద వేసే tax మామూలు పద్ధతిమీద వేస్తున్న tax కాదు. 10 వేల రూపాయల లోపుగా అయితే tax లేనేలేదు. 10 వేలనుంచి 15 వేలరూపాయలవరకుకూడా tax లేదు; licence fees రు. 95 లు మాత్రం ఉన్నది. Tax అయితే రు.125 లు అవుతుంది; దాని బదులు రు. 95 లు మాత్రమే కట్టాలని చెబుతున్నాము. 15 వేలు మొదలుకొని 25 వేలవరకు licence fee రు. 44 లు కట్టాలి అని అన్నాము. ఇన్ని concessions ఉన్నాయి. ఇంకా concessions కావాలంటే ఆలోచించడానికి సిద్ధంగా ఉన్నాము. 25 వేల వరకు licence fees పెట్టాలంటే ఆలోచిస్తున్నాము. అధికారులు ఈ సంతకు ఆసంతకు వెళ్లి చిన్నచిన్న వర్తకులను బాధిస్తున్నారు; ప్రభుత్వానికి సరిగా రాబట్టవలసిన పన్నును రాబట్టడం లేదు. బెండకాయలు, బీర కాయలు ఒకటిరెండు సేరులిస్తే చాలును, ఈ అధికారుల బాధలనుంచి తప్పించాలి అంటున్నారు. ఇటువంటి బాధలనుంచి తప్పించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తాము. అధికారులకు సరిఅయిన instructions యిచ్చి బాధలు లేకుండా చేస్తాము. Single point tax వేయండి అని ఒక సూచన వచ్చింది, దానినికూడా ఆలోచన చేయాలి - రూపాయికి మూడు పైసలు; single point tax అయితే 6 పైసలు చేయాలి; single ponit tax కు ఒప్పుకుంటూ printed memo కూడా ఇచ్చారు. Tax rate ను మళ్లీ పెంచాలంటే గవర్నరు దగ్గరకు మరలవెళ్లాలి. ఈ విషయాన్ని నేనూ ముఖ్యమంత్రిగారు ఆలోచించాము. అనంతపురం Deputy Commissioner కూడా ఇక్కడే ఉన్నారు. ఆయన Sales Tax Enquiry Committee secretary గా పనిచేశారు. ఆయనను పిలిపించి ఆలోచించి వారికి ఉన్న ఇబ్బందులు తొలగించాలని అనుకున్నాము. Millets మీద ఎందుకు తీసి వేయకూడదు అంటే వీటిమీద 1938 నుండి tax వేస్తున్నారు. ఇప్పుడు ఈ బిల్లు వచ్చేసరికి Enquiry Committee వచ్చేసరికి ఎట్లా కష్టాలువచ్చాయో తెలియదు. ఇది ప్రధానమయినది; దీనివల్ల కొన్ని లక్షల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వస్తోంది. ప్రస్తుత ఆర్థికపరిస్థితుల దృష్ట్యా ఈ tax ను పోగొట్టుకొనడానికి ప్రభుత్వం సిద్ధంగాలేదని మనవి చేస్తున్నాను.

SRI B. RATHNASABHAPATHY :— అధ్యక్షా, Sales Tax Advisory Committee Reportచాలా అమూల్యమైనది. వారు ఎన్నో విషయాలు పరిశీలనచేసి ఆంధ్రదేశం అంతటా పర్యటనచేసి ఎక్కడెక్కడ evasion జరుగుతున్నదో తెలుసుకుని, వర్తకులు, చిన్నవర్తకులు, Consumers, experts - వీరందరి అభిప్రాయాలను, సలహాలను తీసుకుని ఒక అమూల్యమైన రిపోర్టును మనకు ప్రసాదించారు. దానిని ఆధారంగా చేసుకుని మంత్రివర్గంవారు ఒక బిల్లు తయారు

చేశారు. మంత్రిగారు చెప్పినట్లు చాలా విషయాలు బిల్లులో సమకూర్చారు. ఇది అందరూ సంతోషించవలసిన విషయం. ఇందులో ముఖ్యంగా రెండు విషయాలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని మనవిచేస్తున్నాను.

మొదటిది వర్తకుల యొక్క నివాస గృహాలను సెర్చిచేయడం. అడ్వయిజరీ కమిటీవారు ప్రసాదించినటువంటి రిపోర్టులో మర్చెంట్సు ఎసోసియేషనువారి ఎగ్జిక్యూటివ్ బాడీలో ఉన్నటువంటి సభ్యులలో ఒక ముఖ్యమయిన సభ్యుని వెంట తీసుకునిపోయి వారి సమక్షంలో డెప్యూటీ కమిషనరు హోదాకు తక్కువలేని ఆఫీసరు పోయి సెర్చిచేసి వారికి కావలసిన రికార్డులు దొరికితే వాటిపయిన చర్య తీసుకోవచ్చునని సూచించారు. దానికి కూడా కొంతమంది సభ్యులు వ్యతిరేక భావము వెలిబుచ్చారు. ఇదివరకు మదరాసు రాష్ట్రంలో యిటువంటి అధికారం యివ్వడానికి ప్రయత్నంచేసి కూడా, దానివల్ల చాలా ప్రమాదాలు కలుగుతాయని, యెక్కువ లంచగొండితనానికి అవకాశం ఉంటుందని, హరాస్‌మెంటుకు అవకాశం ఉంటుందని, ఆఫీసరులు అధికారాన్ని దుర్వినియోగం చేయడానికి అవకాశం ఉంటుందని, ఉద్దేశించి మదరాసు ప్రభుత్వంవారు ఇటువంటి సవరణను తీసికొనివచ్చుట మానివేశారు. ఇదే సందర్భంలో రాబడిపన్ను, వసూలు విషయంలో కేంద్ర ప్రభుత్వంవారు అవలంబిస్తున్న విధానాన్నిగురించి మనవి చేస్తాను. రాబడిపన్నును, సరిగా వసూలు చేయడానికి కేంద్ర ప్రభుత్వంవారు చక్కని యంత్రాన్ని తయారుచేశారు. రాబడి పన్ను వసూలు చట్టములో కూడా ఇండ్లను సెర్చిచేయవచ్చుననే నిబంధనను కేంద్ర ప్రభుత్వంవారు ఏర్పాటు చేయలేదనేటటువంటి విషయాన్ని మనం గుర్తించాలి. ఆహార ధాన్యాలపై కంట్రోళ్లు ఉంటున్నప్పుడు రైతుల యిండ్లనుసోదా చేయడానికి కొందరు ఉద్యోగులకు అధికారాలు యీయబడ్డాయి. ఇటువంటి నిబంధనలవల్ల ఎట్టి దుష్ఫలితాలు గలిగిస్తాయో, మనము గమనించాలి. పెద్ద పెద్ద భూస్వాముల యిండ్లను యెవరూ సోదా చేయలేదు. కాని, చిన్న రయితుల యిండ్లను. చిన్న వ్యాపారస్థుల యిండ్లను సోధించడం జరిగింది. ఇందువల్ల అధికారులు అధికార దుర్వినియోగాన్ని చేయడం, లంచాలు స్వీకరించడం కూడా సంభవించింది. పేదప్రజలను ఈ విధంగా బాధించడానికి యీ అధికారాలు ఉపయోగపడ్డాయి గాని, యే ఉద్దేశంతో అవి యేర్పరుపబడ్డాయో ఆ ఉద్దేశాన్ని అవి నెరవేర్చలేకపోయినాయని తెలియచేస్తున్నాను. యిటువంటి నిబంధనలవల్ల అధికారుల దుర్వినియోగం మాత్రం జరుగుతున్నదేగాని ప్రజలకు ఎట్టి ఉపకారం జరగదు. ఎడ్వయిజరీ కమిటీవారి రిపోర్టులో యీ సేల్సుటాక్సు డిపార్టుమెంటు యే విధంగా ఉన్నదో చాలా విశదంగా, నిశితంగా విమర్శించారు.

ఈ సేల్సుటాక్సు డిపార్టుమెంటులో ఎక్కువగా కరప్షన్‌కు అవకాశం ఉందని, అది చాలా రకాలుగా ఉందని, ఒకరకంగా డబ్బుతీసుకోవడము లేక ప్రజెంట్సు, గిఫ్ట్సు, అంగీకరించడానికి ఆఫీసర్లు పూనుకుంటున్నారని వారు చాలా స్పష్టంగా, విశదంగా నిరూపించారు. అధికారాలు తక్కువున్నప్పుడే ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ ఉంటే అధికారాలను యింకా పెంచినట్లయితే లంచగొండి తనము మితిమీరిపోవడమేకాకుండా వ్యాపారస్థుల స్థితి కష్టతరమవుతుంది. కాబట్టి యీ ప్రొవిజనును తొలగించవలసినదని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

SRI B. V. SIVIAH :— అధ్యక్షా, ప్రస్తుతం మనముందున్న బిల్లు విషయంలో పుగాకుపై పన్నువిధించే విషయంగురించి కొన్ని ముఖ్యవిషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ విషయంలో మాకున్న అనుమానాలను కూడా వారు తీరుస్తారని అనుకుంటున్నాను. రాజ్యాంగ చట్టంలోని 288 వ ఆర్టికల్‌లో

" No law of a State shall impose, authorise the imposition of a tax on the sale or purchase of goods, where such law or purchase takes place in the course of import of goods into or export out of the territory of India."

అని ఉన్నది.

Mr. SPEAKER :—That is amended.

SRI B. V. SIVIAH :—I am coming to that. The amendment is:

" In Article 288 of the Constitution, in clause 1, the Explanation shall be omitted. For clauses 2 and 3 the following clause shall be substituted : "

" The Parliament may by law formulate principles for determining when a sale or purchase of goods takes in any of the ways mentioned in clause 1. "

రాష్ట్రంలోపలకాని, రాష్ట్రానికి బయటకాని అమ్మకం జరిగినప్పుడు యే స్టేజిలో పన్ను విధించాలో పార్లమెంటు శాసనంచేస్తుంది అనే అభిప్రాయాన్ని యీ సవరణలో సూచించారు. తరువాత రెండవ క్లాజులో విదేశ వ్యాపారాలకు సంబంధించిన నిబంధనలన్నింటినీ మినహాయించారు. ఈ విధంగా చేయడంలోగల ముఖ్యోద్దేశమేమో మనం గుర్తించాలి. భారతదేశాన్నంతను ఆర్థికంగా, ఒకే యూనిటుగా రాజ్యాంగ రచయితలు గుర్తించారు. విదేశ వ్యాపారానికి సంబంధించినంతవరకు రాష్ట్రాలు వాటి యిష్టప్రకారంగా పన్నువిధించడం మంచిది కాదు. మనరాష్ట్రం ఎగుమతులపై రూపాయకు 2 అణాలు, ఉత్తరప్రదేశ్‌లో

రూపాయకు 6 అణాలు, మద్రాసులో రూపాయకు 1 అణా విధించినట్లయితే విదేశ వ్యాపారం దెబ్బతింటుంది. ఈ విషయాన్ని గుర్తించే, రాజ్యాంగ రచయితలు 286 వ ఆర్టికలులో కొన్ని నియమాలను విధించారు. ఈ విషయాన్నే, మార్జినలు నోట్సులో ఉదహరించారు. రాజ్యాంగ సవరణ బిల్లుయొక్క ఆబ్జక్ట్సు అండు రీజన్సులోకూడా యీ విధంగా ఉంది.

It is proposed to insert a provision empowering Parliament to formulate principles for determining when a sale or purchase of goods takes place :

(a) outside the State,

(b) in the course of import of goods in the territory of India,

(c) in the course of export of goods out of the territory of India.

పుగాకు వర్తకులు -రాష్ట్రంలోని వర్తకులకు సరకునమ్మినప్పుడు ఒక ఫారములోను, ఎగుమతులకుగాను విక్రయించేసరుకును ఇంకొక ఫారములోను చూపవలసిఉంది. దేశంలో వాడకానికై అమ్మిన సరుకుపైననే మనము పన్ను విధించవచ్చును. విదేశాలకు ఎగుమతి అయ్యే సరకుపై మనము పన్ను విధించకూడదు.

THE HON. SRI D. SANJIVAYYA :—కాన్‌స్టిట్యూషన్ సవరణ చట్టాన్ని రాటిఫై చేస్తూ ఒక తీర్మానాన్ని యీ సభ ఆమోదించినప్పుడు గౌరవ సభ్యులు ఉండినట్లు లేదు.

SRI B. V. SIVIAH :— విదేశాలకు ఎగుమతి అయ్యే పుగాకుపై పన్ను విధించడానికి మనకు అధికారం లేదేమోననే అనుమానం మాకున్నది. ఈ విషయమై మంత్రిగారు వారి అభిప్రాయం తెలియ చేయకోరుతున్నాను.

Mr. SPEAKER :—Inter-State trade and not intra-State trade. It draws a distinction between inter-State trade and intra-State trade.

SRI B. V. SIVIAH :— Provision empowering Parliament to formulate principles for determining when a sale or purchase of goods takes place

(1) outside the State, (2) in the course of import of goods into India, (3) in the course of export of goods outside the territory of India. So it was laid down clearly in the Statement of Objects and Reasons of the Constitution Amendment Bill.

అయినప్పటికీ కూడా Inter-State వేరు. Out of the State territory అనేది వేరు. Constitutional గా State Legislature కు powers లేవని మా అనుమానం. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలని ప్రార్థిస్తున్నాను.

THE HON. SRI D. SANJIVAYYA :—Within the State. Even though it is for the purpose of export, we can distinguish it from sales from local dealers and those from exporters.

Mr. SPEAKER :—Item 54 of Schedule II as amended governs this Bill.

THE HON. SRI D. SANJIVAYYA :—

"No law of a State shall impose the authorisation of a tax on sale or purchase of goods where such sale or purchase takes place outside the State." అని ఉంది.

I have not been able to see any valid objection.

SRI K. SUBBA RAO :— అధ్యక్షా ! ఈ అమ్మకం పన్ను సవరణ బిల్లులో 2, 3 క్లాజులపైన మాత్రం నేను మాట్లాడదలచుకున్నాను. ఈ అమ్మకం పన్ను చరిత్ర మహాభారతం వంటిది. 1939 వ సంవత్సరంలో శ్రీ రాజగోపాలాచారిగారి ధర్మాన ఒక కల్పవృక్షంగా మద్రాసు కోస్తాలో ఏర్పడింది. ఆయన గొప్ప రాజకీయవేత్త. ప్రజలందరినీ కూడా ఒప్పించడమేకాక వర్తక శిఖామణులకు నచ్చజెప్పి, ఈ అమ్మకం పన్నుకు ధర్మకర్తలుగా, ఏజంట్లుగా మీరు ఉండి ఇతరులనుంచి వసూలుచేసి డబ్బును ఈ దేశంయొక్క అభివృద్ధికి, భాగస్వాములని మనస్సులో పెట్టుకొని ఇవ్వవలసినది అనేటటువంటి ఒక సూత్రం గట్టిగా చెప్పినారు. కాని యీ అమ్మకం పన్నుగురించి వర్తకులు, వ్యాపారస్థులు ఆందోళన పడవలసిన అవసరంలేదు. వారి చేతినుంచి యిచ్చేడబ్బు కాదిది. ఇదంతాకూడా ఎవరు వస్తువులను కొనుక్కుంటారో వాళ్ళదగ్గరనుంచి వసూలుచేసి ప్రభుత్వానికి సమర్పించేటటువంటి పన్ను. కాని యీ పన్నువిషయములో అనేక విధములయినటువంటి తగాదాలు, అనుభవములో వస్తున్నవి. జరుగుతున్న వ్యవహారాలనుబట్టి చూచినచో రావలసినంత పన్ను రాలేదని నిర్ధారణగా వర్తకులు మొదలుకొని, వ్యాపారస్థులే కాకుండా యావన్మంది ప్రజలు చెపుతున్నారు. అందులో ప్రభుత్వంకూడా యీ దేశంలో జరుగుతున్నంత వ్యాపారానికి సరి సమానంగా ప్రభుత్వ బొక్కసంలోనికి పన్ను రాలేదని చెబుతున్నారు. దానికి

కారణాలు, ఏమని అడిగితే మీరు సింగిల్ పాయింటు టాక్సు వేయకుండా ఎక్కడ పడితే అక్కడ వ్యాపారం జరుగుచుండేటప్పుడు పన్ను వేస్తుండడంబట్టి, ఒకటికి నాలుగైై 'ఇంతంతై, వటుడింతై అన్నట్టు' పదెనిమిది చోట్ల ఈ పన్ను పడి ప్రజలు బాధపడుతూ లెక్కలు పెట్టలేకుండా ఉన్నామంటారు. ఏదో ఒక చోట అనగా ఉత్పత్తి అయ్యేచోట మీరు సింగిల్ పాయింటు టాక్సు వేసి మమ్మల్ని ఏజంట్సుగా పెట్టినట్లయితే బాగా ఉంటుందనే ఆందోళన వర్తకులలో నుంచి వచ్చింది. ఈ ఆందోళనానుసారముగా ఎక్కడెక్కడ వర్తకసంఘాలున్నాయో వారంతా సింగిల్ పాయింటు టాక్సు వేస్తే మాకేమీ నష్టం కష్టం లేదు; మేము అప్పుడు ధర్మకర్తలుగా డబ్బు వసూలుచేసి, ప్రభుత్వానికిఇస్తూ ప్రభుత్వంయొక్క బాగోగులను గమనించి ఉంటామని అన్ని సంఘాలలోను హామీ యిచ్చారు.

సరే, ఒప్పుకున్నాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపి కమిటీ రిపోర్టు తెచ్చుకున్నారు. చాలమట్టుకు కమిటీవారు సింగిల్ పాయింటు టాక్సు వేయడానికి సమ్మతించినారు. ఇక్కడ ప్రభుత్వమువారికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యమంత్రిగారు కూడా వినవలసినది. ప్రపంచంలో ఎప్పుడయినాకాని రాజ్యపరిపాలన చేసేవారికి అవసరం వచ్చినప్పుడు ప్రజల బాగుకు, లేక అభ్యుదయానికిగాను తమ రక్తాన్ని ధారపోసి యిచ్చే ఉదార శక్తి, త్యాగశక్తి కావలెను. ఒకచోట ఒక దుర్మార్గం జరుగు చుండునప్పుడు ఆ దుర్మార్గం కన్నకొడుకే చేస్తున్నప్పటికీ కత్తిరించి రక్తం త్రాగేటటువంటి ధైర్యసాహసములుండవలెను. అప్పుడే రాజ్యపరిపాలన కర్హులని రాజకీయవేత్తలందరూ చతుర చాణుక్యుడు సహితము చెప్పినారు. ఈనాడు ఎందుకో ఏదో ఒక విధంగా మెత్తనితనం ప్రభుత్వపాలనలో ఉన్నది. ఆ మెత్తనితనమునకు కారణం ప్రజాస్వామ్యం అంటారు. కాని ఈనాడు democracy has become demonocracy. ప్రజాస్వామ్య పిశాచమే. ప్రజాప్రతినిధులు గులాములుగా ఉండడానికి వచ్చిన వాడుగా భావిస్తున్నారు. ఎవరికీ ఏమీ యెక్కడా మాట్లాడడానికి అవకాశంలేదు. మేము చెప్పినదే వినవలెననే భావం ఏర్పడింది. నిజమే. మేము ప్రతినిధులం, ప్రజల ప్రతినిధులం, ఒక వర్తకానికేకాదు, అందరికీ కూడా ప్రతినిధులం. కనుక ప్రజాప్రతినిధివర్గం ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం యెదుట చెప్పవలెను. ఈ సింగిల్ పాయింటు టాక్సు మాత్రమే కాదు. వర్తకులు యింతవరకు వసూలు చేస్తున్నటువంటి డబ్బు యీ ప్రభుత్వానికి కడుతున్నట్టులేదు. అనేకులు ప్రభుత్వవర్గాలలో ప్రజావర్గాలవారు ఎక్కువసంఖ్యాకులు చెబుతున్నారు. కనుక ఎక్కువ సంఖ్యాకులయొక్క మనోభావ తత్వాన్ని

మేము స్పష్టంగా ప్రభుత్వం యెదుట పెట్టవలసిన సందర్భం వచ్చినపుడు ధైర్యంగా చెప్పవలసిఉన్నది. అంతమాత్రంచేత వర్తకులంతా దుర్మార్గులని చెప్పేటటువంటి గుంపుకు చేరినటువంటివాడను కాను నేను. నేను వర్తకుల మధ్యనుండి వస్తున్నాను. వ్యాపారంలో అదేమి కారణంచేతనో యీ దినం అనాదికాలం నుంచి వ్యాపారం చేస్తుండే వంశాలలో ఎక్కువ డబ్బును వెంటనే సంపాదించి జీవనం చేయా లనేటటువంటి భావంలేదు. ఈ దినం ఎవరంటేవారు వర్తక రంగంలోకి వస్తున్నారు. వారు లెక్కపెట్టకుండా ఒక సంచిలో జన్మకర్మసంచితంగా కలిగిన సంచిలో లెక్కలు పెట్టుకుని ఎక్కడెక్కడికోపోయి వ్యాపారం చేసుకుంటూ లక్షలు గడించినవారు మా కండ్ల యెదుట కనపడుతున్నారు. అనాదిగా వ్యాపారం చేస్తూ వచ్చినటువంటివారు గృహస్థధర్మంగా వర్తకం చేస్తూ వుండే వాళ్ళు, ఎక్కడ ప్రభుత్వంవారు ఏమంటారో అని భయంతో భక్తితో వ్యాపారం చేసుకుంటూ ఏదో కాలంగడుపుతూ ఉండడం గమనించుచున్నాము. కాని వాళ్ళు లెక్కకు మిక్కిలిగా ఉన్నప్పటికీ తక్కువమంది అయినటువంటి దగా లేక దొంగ వ్యాపారం చేసేవాళ్లు ఈ యెక్కువమందికి అవమానకరమయిన ప్రయత్నం చేస్తూండబట్టి విశ్వాసఘాతకోద్రోహ చింతకులు అనుమాటలు వచ్చినవి గనుక వ్యాపారస్తులంతా విమర్శకు గురి అగుచున్నారు.

Mr. SPEAKER :—Present company is always excepted.

SRI K. SUBBA RAO :— లెక్కలనుబట్టి చూచిన అనాదిగా వ్యాపారంచేసే కుటుంబాలలోనుంచి వచ్చినవారి కంటే బ్రాహ్మణులు మొదలుకొని, రెడ్లు మొదలుకొని అన్నికులాలువారు వ్యాపారం చేస్తున్నవారున్నారు. ఇటువంటివారు ఎక్కువగా దగా చేస్తున్నారు. కావున మనం గమనించవలసిన విషయాలు ఏమన యిప్పుడు అన్నికట్టుబాట్లు చేసి చట్టంచక్కగాచేసి లోటుపడిన ప్రభుత్వానికి, సర్వప్రజల సుఖసౌభాగ్యాలకు చక్కని ప్రయత్నం చేసేటందుకు ముందుకు పోవాలనేటటువంటి ప్రభుత్వానికి యీ చట్టం విషయంలో రాబడికి కట్టుదిట్టాలు చేసుకోవలెను. మొట్టమొదట మన ట్రాన్సుపోర్టు మినిస్టరుగారు - అదీ వీరిదే కనుక అందులో ముఖ్యమంత్రిగారు ఉన్నారు గనుక యీ దినం సేల్సుటాక్సు ద్వారా ప్రభుత్వానికి రావలసినంత రాబడి రావాలని కోరికవుంటే లారీలు అన్నీ కూడా దేశంలో ప్రభుత్వ పరం చేసుకోవలసినటువంటి పరిస్థితి వున్నది. లారీలు ముఖ్యముగా వ్యాపారస్థులని చేస్తున్నటువంటి దోహదమే యీ వ్యాపారానికి చాలా ఎక్కువగా ఉన్నది. పాసింజరు బస్సులను నేషనలైజేషను సర్వీసు చేసేదాని కంటే లారీట్రాన్సుపోర్టు సర్వీసు యావత్తు ప్రభుత్వం చేతులలో పెట్టుకొనవలెను.

ప్రభుత్వంవారు ఎక్కడ కావలసిఉంటే అక్కడ ట్రాన్సుపోర్టు స్టేషనులు పెట్టుకుని ప్రతి తాలూకాకు 10 లారీలు పెట్టి ప్రభుత్వపరంగా నడిపించి నట్లయితే వచ్చేటటువంటి డబ్బు పన్ను మూలంగా 2 కోట్ల రూపాయలకు ఎక్కువగా ఉంటుంది అని సేల్సుటాక్సు అనుభవజ్ఞు లంటున్నారు. అవకాశం ఉంటుంది.

వారి విషయం చెబుతున్నాను. గవర్నమెంటు అధికారులు కూడ అవినీతికి పాల్పడి దోపిడీచేస్తారనేటటువంటిది వున్నది. అదీ తెలుసును. జాతీయము. (Nationalisation) ఏ పద్ధతిలో ఏవృత్తిలో ఏవ్యాపారంలో చేయవలసినప్పటికీ కూడా జాతీయ శీలసంపద (నేషనల్ క్యారక్టరు) వుంటేనే దేశంలో బాగా అమలు అవుతుందని చెప్పుతున్నాను. జాతీయ శీలాభివృద్ధి చెందడానికి యావత్తు ప్రజలకు సంబంధించిన మేళ్లకుగాను డబ్బువస్తుందని అభిప్రాయం కావలెను. ప్రజలంతా ప్రభుత్వం మాది, ప్రభుత్వానికి సంపాదించే డబ్బంతా కూడా జమకట్టవలెనను భావం దేశంలో కల్గించవలెను. అనేకమంది ఇక అంగళ్లకు పోతున్నారు. బిల్లు యిచ్చి వస్తువులివ్వవలెనా లేక బిల్లు లేకుండా వస్తువులు యివ్వవలెనా అనేప్రశ్న వస్తున్నది. ఏమయ్యా, ప్రభుత్వములో ఎన్నోపనులు కావలసియున్నవి. గవర్నమెంటు వాళ్ళకువచ్చు డబ్బులోనే రోడ్లు వేసుకుంటున్నాము. రైళ్ళలో పొరాడుతున్నాము, దీపాలు పెట్టుకుంటున్నాము, కాన గవర్నమెంటుకు వచ్చే టటువంటి రొక్కం ఎందుకు దగా చేయడం, బిల్లువేసి ఇవ్వకూడదా ? ఈ ప్రశ్న వేసినందుకు ఎందుకు నిన్ను దండించకూడదు అని అడుగుతున్నాము. అందుకు కొంతమంది ఏవో ఒక రూపాయి తగ్గిపోతుంది కదా అని బిల్లు తీసుకోవడంలేదు. కనుక అమ్మకం పన్ను ఎక్కువగా యీ దినం వసూలుకావడము లేదు. వర్తకులే స్వంత లారీలు పెట్టుకొని వ్యవహారం చేస్తున్నటువంటివాళ్ళకు వ్యాపారవస్తువులు ఎప్పుడు, ఎక్కడ, ఏవేళలలో, ఏ సందులో, ఏ గొందిలో పంపిస్తున్నారో తెలియకుండా పోతుండడము చేతను బిల్లులు లేకుండా వ్యాపారం జరుపుచుండుటచేతను, ఏ అధికారిగాని పట్టుకునేదానికి వీలులేదు. వీటిని భద్రపరచ వలెను.

ఇంకపట్టుకుంటారాఅంటే, ఏమిజరుగునో చెప్పెదను. ఒకతహశీల్దారు బియ్యం పట్టుకొనేదానికి పోయినాడు. తహశీల్దారు కాళ్ళను, చేతులను గట్టిగా బిగపట్టి లారీలలో బియ్యం ఎత్తుకొని పోయినారు. దేశంలో ఇది జరిగింది. మేము ఆవూరి లోనే ఉండినాము.

21st August 1956]

THE HON. Dr. B. GOPALA REDDI :— మీరు లాకీలలోనే ఉండినారా ?

SRI K. SUBBA RAO :— లారీలలో కాదు. మేము ఆ లారీలు వుండే వూరిలో వుండినాము. తహశీల్దారు ఒక్కదినం రెండు దినాలు చూచినారు. ఇదే ప్రభుత్వంవారు బార్డర్లలో కావలి చూచేదానికి పోలీసువాళ్ళను సహాయం పంపినారు. వ్యాపారస్తులు ఏమి చేసినారు? వారికి రుసుము చెల్లించినారు. ఇలా వ్యాపారం జరుపుకునే ప్రయత్నం జరుగుచున్నది. కనుక ఇందులో దండింపదగినవాడు లంచం ఇచ్చినవాడా ? లంచం తీసుకున్నవాడా ? పోలీసు కానిస్టేబులా ? లేకపోతే తహశీల్దారా ? తహశీల్దారు రెండు మూడు దినములు చూచినాడు. 4 వ దినమునుంచీ అతనూ నెమ్మదిపడినాడు. కనుక వ్యాపారంలో ఇలాంటి విపరీతాలన్నీ జరుగడానికి అవకాశం లేకుండా చేయడానికి ప్రభుత్వంవారు బాగా ఆలోచించవలెను.

రెండవది : మర్యాదస్థుల ఇండ్లకు ఎక్కడ అయినా సెర్చి చేసే అవకాశం ఎందుకు కావాలి, అని శ్రీ రత్న సభాపతిగారు అడిగినారు. వారు ఇప్పుడిక్కడ లేరు. వ్యాపారస్థులు ధర్మాత్ములు. సత్యహరిశ్చంద్రుని గృహంలోనుంచి వచ్చినట్లు అధికారులు మాత్రం అవినీతి కుటుంబాలనుంచి పుట్టుకొని వచ్చినట్లు చెప్పడం ఆశ్చర్యంగా వుంది. ఉభయత్ర దోషం వుంది. ఒకరికొకరు జోస్తి, ఒకరికొకరు ఆధారం, ఇద్దరిలో ఒకరికి లాభం, మరొకరికి భాగ్యం యేర్పడే ప్రయత్నం జరుగుతున్నది. వర్తకులలోనూ సజ్జనులు ఎలాగున్నారో అలాగే అధికారులలోను కూడ సజ్జను లున్నారు. దేశంలో ఈ సజ్జనులను దుర్జనులుగా మార్చడానికి ప్రయత్నాలు చేసేవాళ్ళు కుజనులు, ఎక్కువమంది వున్నారు. ముఖ్యముగా వారిని గమనించుచుండవలెను. ఈ సెర్చి క్లాజును వీరు ఎందుకుగాను ఆక్షేపణ చేయవలసి వచ్చినదో నాకు అర్థంకాకుండా వున్నది. లెక్కలు సరిగ్గా వ్రాస్తున్నటువంటివారిని ఎవరయినా వచ్చి లెక్కలడిగినచో వెంటనే వారికి అందీయవచ్చునే. ఈ క్లాజునుబట్టి చూస్తే ఇదివరకు జరుగుచుండు దానిని చట్టబద్ధం చేయడమని అంటున్నారు. ఇప్పుడుకూడా సెర్చి చేయుచున్నారు. మంచో చెడ్డో లెక్కలు తీసుకుంటున్నారు. ఒక అధికారి పోయి లెక్కలను తీసుకొనబోయినప్పుడు రూలరు కట్టెతో ఒక వ్యాపారి అధికారి వేళ్ళపై కొట్టినాడు. ఆ అధికారి ఏమీ చేయలేకపోయినాడు. ఏమి చేసేదానికి ఉంది ? ఎవరితో చెప్పుకోవలెను ? చెప్పుకుంటే సిగ్గుచేటు. రూల్సులో లేదు. ఆ లెక్కలను అక్కడ పారవేసి పోయినాడు. కాబట్టి సెర్చి చేయడానికి అధికారమీయ సమ్మతించవలెను. పోతే

రెసిడెన్సెస్, ఆడవాళ్లు కాపురముండే చోటు అంతా సెర్చి చేయరాదు అనేటటు వంటి దున్నది. మీకు తెలియదు ? ఆడవాండ్లే లెక్కలను దాచిపెట్టుకొనేది జరుగు చున్నది. రివాల్వరు సెర్చి చేసేదానికి ఒక సబ్ ఇనస్పెక్టరు మా జిల్లాలో ఇంట్లోకి వస్తే అరటికాయ లంటూ, చీర కుచ్చెళ్ళ ముడిలో రివాల్వరును దాచి కట్టుకుని పోయినవారిని చూచినాము. కనుక ఆడవాండ్లలోను, సజ్జనులు, ఘటికులు వున్నారు.

SRIMATHI C. AMMANNA RAJA :—నేను చెప్పేదికూడాఅదేనండి.

SRI K. SUBBA RAO :— అయితే ఒప్పుకుంటాను. ఆయమ్మ చెప్పుతున్నది గనుక సంతోషం. కనుక ఆడవాళ్ళంటే సజ్జన కుటుంబాలలోని వాండ్లు, ఎటువంటివారైన ఇండ్లకు సెర్చి చేయాలని పోయే అధికారి ఏదో దురాలోచనతో పోతున్నారన్నది లేదు. అయినా ఇప్పుడు పెద్దలంతా రెసిడెన్సులకు సెర్చి లేకుండా సవరించినారు. మంచిదే. మా దేశంలో ఎక్కడ చూచినా రెసిడెన్సు అంగడి అంతా ఒక్కటే. అంగడి వేరేలేదు. రెసిడెన్సు వేరేలేదు. అంతా ఒక చోటనేవుంది. ఇక్కడనుంచి ఆ పోస్టలువరకూ పెద్ద ఇల్లు. ఆ పెద్ద ఇంట్లోనే 'గోడౌను. ఆ పెద్ద ఇంట్లోనే వ్యాపారం జరుగుతూవుంది. కాబట్టి సెర్చి చేసేవిషయంలో ఏదో కుటుంబగౌరవానికి భంగం కలుగకుండా ఉండేదానికి సమ్మతిగ ఉంది. ఈ విషయంలో మున్ముందు ముప్పువస్తుందేమో అనే అనుమానం ఉన్నది.

ఇక శిక్ష విషయం. శిక్ష ఆరునెలల సింపుల్ ఇంప్రిజన్‌మెంటు. 1,000 రూపాయల జుల్మానా వేస్తే ఇచ్చేదానికంటే 6 నెలలపాటు హాయిగా జైలు శిక్ష మంచిదనుకునే పెద్దమనుషులు వున్నారు. అయితే కోర్టులో శిక్ష రుజువయినప్పుడు దగా చేసినాడని తీర్మానము చేసినప్పుడు గవర్నమెంటుకు రావలసిన డబ్బును ఇవ్వకుండా వున్నారని నిర్ధారణ అయినప్పుడుపొంచి పట్టుబట్టి బజారులో ఒకరిని పొడిస్తే వారు ఎంత శిక్షార్హులో చట్టరీత్యా పైవాడు కూడ అంతే శిక్షార్హుడు. ప్రజలదగ్గరనుంచి డబ్బును వసూలుచేసి ప్రభుత్వ బొక్కసానికి కట్టకుండా వుండేటటువంటివారు ప్రపంచంలో పాపాత్ములని అనేవాళ్ళున్నారు. కనుక అటువంటివారు భయపడవలసినదే. శిక్షను ఇస్తేమాత్రం జడ్జీలు కావలసినట్లుగా శిక్ష వేస్తారా ? అధికారులు ప్రయత్నం చేసినప్పటికీ జడ్జీ ఇష్టానుసారము 6 నెలల శిక్షను చెప్పటం ఉంటుందా? అన్యాయంగా శిక్షను చెప్పడమన్నది ఎన్నడూ ఉండదు, గనుక శిక్షా కాలం ఇందులో నున్నంతమాత్రాన సర్వకాల సర్వావస్థలలోను ప్రభుత్వ అధికారులు వీళ్ళ అన్యాయపు కేసులు మోపుతారనే భయం వలదు. కలం

ఉండాలి. దేశంలో ఈ జన్మలో పాపం చేస్తే ముందుజన్మకు పాపం పట్టుకొంటుందన్న భీతిచేత కొంతదుర్మార్గం చేయకుండా ఉండేవాళ్ళు ఉన్నారు; ఏదో కర్మం తప్పి ఒక సాక్షి చెప్తే, ఏదైనా బాధవస్తే, శిక్షపడుతుంది. పదిమందిలో అవమానము, అని భయభక్తితో నడిచేవారున్నారు. ఈ వ్యాపారస్తులలో దగా వ్యాపారంచేసి ధన సంపాదనే ప్రధానంగా మనస్సుగలవారు అవసరంవచ్చినప్పుడు, దేశంలో జైలుకు పోవడానికి సిద్ధమయ్యే ఈ పనులన్నీ చేయుచున్నారు. ఎన్నడూ కూడా దొంగగా వ్యాపారంచేసి ప్రభుత్వానికి రావలసిన డబ్బును హరించడానికి సిద్ధమైన వానిని పట్టుకున్నప్పటికీ, సరే ఏమవుతుందిలే, నేను సంపాదించినది సంపాదించి నాను. ధనమూలమిదంజగత్ అనేటటువంటివాళ్లకు సంబంధించితే ఈ శిక్షాకాలం వర్తించును. న్యాయమైన వర్తకులకూ, దినదినం వ్యాపారం చేసుకుని, నేనూ ప్రభుత్వంలో ఒక భాగదారుడను, నేనూ ఈ ప్రజా సంఘంలో ఒక్కడనూ, నా చేత నయినంతవరకూ, ప్రజలనుంచి వసూలుచేసి యిచ్చే డబ్బు ఇది, అనుకునే వారికి బాధలేదు, భయములేదు. శిక్షాకలం వర్తించదు. లెక్కలు అనగా జమలు, ఖర్చులు, పెట్టేటటువంటి పద్ధతిలో కొంచెం సూక్ష్మం చేయవలసిఉంది. ఎక్కువగా లెక్కలుబాధ తప్పిస్తే డబ్బు ఇచ్చేదానికి ఒప్పుకుంటామంటున్నారు. ఇక నేనేదో చెప్పినానట, పేపర్లలో పడిందట, The Evasors of Vasees must be shot అని. దానిమీద 10 టెలిగ్రాములు వచ్చినవి. అది నేను మాత్రము చెప్పినది కాదే, శ్రీ నెహ్రూగారే అనేకమార్లు చెప్పినారు. అంతకంటే ఎక్కువగా వల్లభాయి పటేలు They must be shot dead in the streets అన్నారు. ఎందుకో యీ భయం. దగాచేసేవారికి భయంగాని, దగాచేయకుండా ధర్మంగా వ్యాపారం చేసేవారికి భయం ఎందుకో తెలియదు. అందుకోసమని ఎవరూ భయపడవలసిన పనిలేదు. ఏమిచేసినా చెల్లిపోతుందనే భావంతో దోవనపోయే దానప్పకు కూడా జవహరులాలు మున్నగువారందరిని తిట్టేటటువంటి సర్వాధికారంఇచ్చిన ఈ దేశంలో యిప్పుడు ఎవరినంటే వాళ్ళనుటపయినా అనే ప్రయత్నం జరుగు తున్నది. అందుకు భయపడపనిలేదు. ఈ రెండు కలములలో రెసిడెన్సు సెర్చి చేయ కూడదని చెప్పేటటువంటి ఒక సరణకు అమెండుమెంటు సమ్మతించెదము, గౌర వించెదము, మర్యాద నిచ్చెదము. ఈ సభద్వారా వర్తకులకు ఒకటే ప్రార్థన చేయు చున్నాము. ఇది నీదేశం. నీవు కూడా యిక్కడే పుట్టి గిట్టుతావు. ఈ దేశాన్ని అభివృద్ధి చేసేటటువంటి భారం నీదికూడాను. ఇది నువ్వు యిచ్చే డబ్బుకాదు. ప్రజలనుంచి వసూలుచేసిన డబ్బు. ఈ డబ్బును యావత్తు వసూలుచేసి ప్రభుత్వ బొక్కసానికి సరిగా జమకట్టి పెద్ద మనిషివికమ్ము. పేరు ప్రతిష్ఠలు పొందుము. ఇంతటితో విరమిస్తున్నాను.

[21st August 1956

SRI P. SREERAMULU :—అధ్యక్షా ! గౌ॥ సహకార శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన general sales-tax బిల్లును నేను బలపరుస్తున్నాను. ఈ sales-tax వలన ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండా ఎగగొట్ట బడుతున్నదనే దృష్టితో దీనికి ఒక కమిటీని నియమించారు. ఆ పన్నుల విచారణసంఘం వారు ప్రజాభిప్రాయమును సేకరించి ప్రస్తుత పరిస్థితులన్నింటినీ దర్యాప్తుచేసి ఒక వస్తువు తయారైనప్పటినుంచి వినియోగింప బడే వరకూ ఎన్ని పర్యాయములు పన్ను విధించబడుతున్నదనే విషయాలన్నింటికీ స్వస్తి చెప్పి ఒక వస్తువు మీద ఆ వస్తువు అమ్మకం మీద గాని, కొనుబడి మీదగాని ఒకేసారి పన్ను విధించడం ఉచితమని తెలియ జేశారు. దీనిని మన మంత్రిగారు బిల్లుగా ప్రవేశ పెట్టడం అభినందించతగ్గ విషయం. ఇందువల్ల న్యాయ బుద్ధితో ప్రవర్తించే వర్తకుడు దొంగ లెఖ్ఖలు వ్రాయవలసిన అవసరంగాని, ఉద్యోగస్థులలో harassment కు గాని అవకాశం వుండదు.

దొంగబుద్ధితో పన్నులు ఎగవేయాలని తలంచే వర్తకులను కఠినంగా శిక్షించుటకు తగిన విధానాలను ఈ బిల్లులో సూచించుట మంచిదే. సరుకులు రవాణా కావలసినప్పుడు వాటి పూర్తి వివరములు ప్రభుత్వానికి తెలియుటకు గాను రహదారీ చీటీలను, లారీలకు trip chits, boats కు log accounts ను maintain చేయాలని వుంది. వాటన్నింటినీ ఉద్యోగులు తనిఖీ చేస్తున్నారు. Check Posts ను ఏర్పాటు చేయుటవలనకూడా పన్నుల ఎగవేతను తగ్గించుటకు అవకాశం వుంటుంది. Staff registers ను కూడా తప్పనిసరిగా maintain చేయాలని ఈ కమిటీవారు సూచించారు. వర్తకుడు stock books ను maintain చేసేటప్పుడు అధికారి ఆ పుస్తకాలకు ఇన్ని పేజీలు వుండాలని పేజీ నంబరులు ఫలానా నంబరు నుంచి ఫలానా నంబరువరకు వుండాలని నిర్ణయించి, తను సంతకం చేసి యిచ్చినట్లయితే దొంగ లెక్కలు వ్రాయుటకు అవకాశం వుండదని భావిస్తున్నాను. అట్లా చేసినట్లయితే ఈ బిల్లు పుస్తకాలు, stock books మార్చుకోడానికి అవకాశం వుండదు. A. C. T. O. చేత తన bill book కు stock book కు యిన్ని పేజీలుండాలని నిర్ణయం చేసేవరకూ ఆ పుస్తకాలను ఉపయోగించకూడదనే పద్ధతి ప్రవేశపెట్టినట్లయితే పుస్తకాలు మార్చివేయుటకు అవకాశం వుండదు.

ఇందువల్ల పన్నులు ఎగవేయుటకు అవకాశం వుండదు. దొంగ వర్తకుల ఇండ్లను సోదా చేయాలని మన ఉపాధ్యక్షులవారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. అసలు దొంగ వస్తువులనేవి ఎట్లా తయారౌతున్నాయి. అమ్మకం, కొనుబడి లేకుండా యివి వచ్చుటకు అవకాశం లేదు. ఈ వస్తువులు ఎక్కడో

కొనుబడిఅయి లారీలలోనూ, trains లోనూ బహిరంగంగా దిగుమతి చేసుకొను టకు, అరికట్టుటకు ఉద్యోగస్థులు కాపలా ఉంటున్నారు. ఇట్లా జరుగుతుంటే ఉద్యోగస్తులు ఏమి చేస్తున్నారు? తగిన చర్యలు తీసుకొనకపోవుటకు కారణ మేమిటి? ప్రభుత్వంవారు ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేయుచున్నాను. Sales Accounts లో turn over తగ్గించటంవలనగాని, పర్యవేక్షణాధికారులు ఆ వస్తువులను concession rates కు తీసుకొనుటవల్లగాని tax ను evade చేయుటకు అవకాశం కల్గుతోంది. ఉద్యోగులు జాగ్రత్తగా ప్రవ ర్తించుటకు ప్రభుత్వంవారు తగిన చర్యలు తీసుకున్నపుడే ఈ బిల్లును ప్రవేశపెట్టి నందుకు ఫలితం చేకూరుతుంది. లేకపోతే అధికారులు తమ అధికారాలను దుర్విని యోగపరచుటకు సావకాశం వుంది. కాబట్టి అధికారాలు దుర్వినియోగపరచ కుండా వుండేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ బిల్లును సమర్థిస్తు న్నాను.

SRI P. SURYANARAYANA :—అధ్యక్షా! మంత్రిగారు తీసుకువచ్చిన బిల్లును నేను బలపరుస్తూ ప్రభుత్వానికి కొన్ని సూచనలను చేస్తున్నాను. ఈ బిల్లు లోని 2 అంశములు వర్తకులకు చాలా ప్రమాదకరంగా వున్నాయని కొంత మంది సభ్యులు అంటున్నారు. వర్తకుల ఇండ్ల సోదా, జైలు నిబంధనలు rules లో ఉన్నాయి. ఆఫీసరులు సంసారుల యిళ్లను సోదా చేసేటప్పుడు వారిని అల్లరి పెట్టడం, కొన్నిసందర్భాల్లలో లంచాలు తీసుకోవడం మొదలైనచిక్కులున్నాయి. దేశంలో అనేకమంది ఉద్యోగస్థులు సరిగా ప్రవర్తించుట లేదని మనం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. మంత్రులు మాత్రం తగిన చర్యలు తీసుకొనుట లేదు. మా శ్రీకాకుళం జిల్లాలో ఒక Commissioner గారున్నారు. ఆయన అన్యాయంగా ప్రవర్తిస్తున్నారని నిదర్శనలతో సహా మంత్రిగారికి తెలియ జేశాము.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఆ Commissioner గారి మీద చర్య తీసుకుంటున్నాము.

SRI P. SURYANARAYANA :— ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి 2 సం॥లు అయింది. అప్పటినుంచి చర్యలు తీసుకుంటున్నామంటూ కాలయాపన చేస్తున్నారు. అటువంటప్పుడు ఉద్యోగస్థులకు ప్రభుత్వంమీద భయ భక్తు లెట్లావుంటాయి ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—చర్యలు తీసుకో డానికి ఒక regular procedure వుంది. ఆ procedure ప్రకారం తీసుకొనుటవలన ఆలస్యం అవుతున్నది.

SRI P. SURYANARAYANA:— మాకు Sales-Tax Officer గా సుబ్బారావుగారు వుండేవారు. వారు చాలా strict గా పనిచేసేవారు. వస్తువులు దిగుమతి, ఎగుమతి అయ్యేటప్పుడు అక్రమాలు జరుగకుండా కాపలా ఏర్పాటు చేశారు. ఆ కాపలాపద్ధతి ఒక వారంరోజులు బాగా నేసాగినది. తరువాత ఆ గుమాస్తాలు బండికి, లారీకి యింతయని మామూలు పుచ్చుకొని tax సరిగా వసూలు చేసేవారుకాదు. ఇప్పుడు ఉద్యోగస్థులు వర్తకులయిండ్లను search చేయా లంటే అనేకమంది ఉద్యోగులు లంచాలు తీసుకొనుట కవకాశముంటుంది. కాబట్టి సహకార శాఖామంత్రిగారు, ప్రధానమంత్రిగారు జాగ్రత్తగా పరిశీలించి ఈ ఇళ్ల సోదాపద్ధతిని తీసేస్తే బాగుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

SRI T. JALAYYA:—అధ్యక్షా! 1939 సం॥రంలో Sales-Tax Bill ను శ్రీ రాజగోపాలాచారిగారు ప్రవేశపెట్టారు. ఆ మంత్రివర్గంలో మన ముఖ్యమంత్రి గారు ఆర్థిక మంత్రిగా వున్నారు. ఆంధ్ర దేశంలో అంతాకూడా ఈ బిల్లును అను సరించారు. మన ముఖ్యమంత్రిగారు మద్రాసు రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా వున్న ప్పుడు "Sales-Tax అనేది మనకు కామధేనువు; మనకు ఎంతపంట కావాలంటే అంతా యిస్తుం" దని statement ఇచ్చారు. ఆర్థికమంత్రిగారు యిది వర్తకులకు కామధేనువు అంటున్నారని సంతోషంతో ఉప్పొంగిపోయారు. కాని ప్రభుత్వం వారు ఎక్కువ డబ్బు వసూలు చేస్తున్నారని గ్రహించలేదు.

తరువాత యుద్ధాలు వచ్చుటవలన ప్రతి వర్తకునకు సరకులను దాచు కొనుట అలవాటు అయింది. అందువల్ల దాచబడిన వస్తువులమీద Sales-Tax పడేదికాదు. ఇది ప్రభుత్వంవారు నేర్పినదేకాని వర్తకులు స్వతంత్రంగా నేర్చు కొన్నది కాదు. ఈ విషయము మనకందరకూ తెలుసు. మనిషిదగ్గర 10 బస్తాలు కంటే ఎక్కువ వుండకూడదని ప్రభుత్వంవారు ఉత్తరువులు జారీ చేస్తే అతని దగ్గర 15 బస్తాలు ఉన్నప్పటికి కూడా 10 బస్తాలే ఉన్నట్లుగా declare చేయించు కొని మిగిలిన 5 బస్తాలు దాచుకొని వేరే అమ్ముకుంటున్నాడు.

అది కనపడితే, గవర్నమెంటువారు పన్ను విధిస్తారేమో, punish చేస్తారేమోనని దాచిపెట్టుకుని ఆ సరకును అమ్ముకోవడం మొదలు పెట్టారు. అదే అభ్యాసం యుద్ధం అయిన తరువాతకూడా continue అయిందే తప్ప వర్తకుడు నేరుగా ఎగ్గొట్టాలనే సంకల్పం అతనికి కల్గడంలేదని నా నమ్మకము. ముఖ్యంగా sales-tax విషయంలో, sale చేసి, tax వసూలు చేసి, డబ్బు కట్టమన్నారు. Sale చేసి, tax వసూలు చేసి డబ్బు కట్టక పోతే దుర్మార్గమే. వసూలు చేయకుండా ఉండి డబ్బు కట్టకపోతే ఆ వర్తకుడు దుర్మార్గుడవుతాడా అని నాకు సందేహంగా ఉంది. వసూలు చేసి కట్టమన్నారు. వసూలు చేయలేదు కాబట్టి కట్టలేదు. ఆ విధంగా వసూలు చేసి కట్టకపోతే దుర్మార్గుడవుతాడా అని నా సందేహము. గవర్నమెంటు ఒక Act పెట్టారు, దాని ప్రకారం నీవెందుకు, tax వసూలు చేసి గవర్నమెంటు బొక్కసంలో డబ్బు కట్టకూడదని నింద మోపుతున్నారు. కాని, కొనుక్కోటానికి వచ్చిన పెద్దవారంతా, 'sales-tax bills తీసుకోండి' అంటే, 'మాకెందుకయ్యా, పెద్ద పెద్ద ఆఫీసర్లకు, అధికార్లకు, మాకెందుకయ్యా అది, రూపాయి ఆదా వస్తూంటే' అంటూ నూటికి 1-8-0, రూపాయ తగ్గించి డబ్బు ఇచ్చి పోతున్నారు. వాళ్లు డబ్బు ఇవ్వక, ఇతను స్వంతంగా చేతి నుంచి పెట్టుకోవాలంటే సాధ్యమా, అతనిచేత అవుతుందా? అసలే కరువు కాలములో రూపాయికి అణావస్తే అక్కడ కెంతో ఎక్కువ. కనుక వర్తకుడు గవర్నమెంటుకు ఎప్పుడూ అన్యాయం చేయాలనిగాని, ఎగ్గొట్టాలనిగాని లేదని నేను గట్టిగా చెపుతున్నాను. ఈ గవర్నమెంటు ఉద్యోగస్థులు, పెద్దలు ప్రజానాయకులు కూడ ఈ sales-tax ఏమి ఇచ్చేదిలే అని వర్తకులకు బోధించడం మూలాన వర్తకులు ఈ దోవలో పడ్డారు. కాని వర్తకులకు సహజంగా ఈ బుద్ధి పుట్టలేదని నేను గట్టిగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఎన్నో చేతులు మారడంవల్ల చాలా ఎగ్గొట్టడం జరుగుతున్నదని నేను గవర్నమెంటుకు చాలా మార్లు మొర బెట్టుకొన్నాను. Single-point-tax వేస్తే చాలా లాభకరంగా ఉంటుందనే అభిప్రాయపడే వారిలో నేను కూడ ఒక్కడిని. ముఖ్యంగా ఒక ఉదాహరణం చెప్పుతాను. మన State లో 640 rice mills ఉన్నాయి. ఆరువందల మంది వర్తకులు ఆ బియ్యము మీద వర్తకము చేస్తున్నారు. ఈ ఆరువందల మంది దగ్గర నుంచి యింతమంది ద్వారా యీ సరుకు circulation అవుతూన్నది. Rice Mill దగ్గర పన్ను కట్టి, wholesale dealer పన్ను కట్టి, మధ్య వర్తకుడు

పన్ను కట్టి ఆ తరువాత retail dealer పన్ను కట్టేటప్పటికి ఏమవుతుందంటే ఒక బస్తా బియ్యం consumer దగ్గరకు వచ్చేటప్పటికి, 3, 4 రూపాయలు ధర ఎక్కువ అయిపోతుంది. కనుక కొనేవాడు సాధారణంగా ఏమిచేస్తాడంటే దుకాణంలో కొంటే ఈ పన్ను అంతా కట్టవలసి వస్తుందని నెత్తిమీద పెట్టుకొని అమ్మేటటు వంటి ఏరైతు దగ్గరో కొంటాడు. దుకాణం దగ్గర కొనకుండా hawker దగ్గర కొని భోజనం చేస్తున్నాడు. ఈ విధంగా ఈ వర్తకం నాశనం కావడం మొదలు పెట్టింది. సాధారణంగా ఒక వర్తకుడు 10 వేల రూపాయల సరుకు అమ్మితే, అందులో ఆరు వేల రూపాయల బియ్యం అమ్ముతాడు, నాలుగు వేలకు మిగతా చిల్లర సరుకు అమ్ముతాడు. ఈ బియ్యం బేరం పోయేసరికి, ఈ చిల్లర బేరము పోవడం మొదలుపెట్టింది. ఎందుకంటే ప్రతి చోట, ప్రతి stage లోను బిల్లు, బిల్లు అంటే వ్యాపారం దెబ్బతింటుంది. గవర్నమెంటుకు రావలసిన డబ్బురాదు. నేను వర్తకుడను కాబట్టి జరుగుతున్నది, స్వయముగా చూచినది చెపుతున్నాను. అందుకనే నేను మన ముఖ్యమంత్రిగారికిని, concerned Minister కు ఎంతో ప్రాధేయపడి చెప్పాను, single-point-tax వేయండి, మీకు డబ్బు వస్తుందని. దాని మీద ఒక దోవకు వచ్చారు. దీని మూలాన డబ్బు ఎగ్గొట్టకుండా పోయి, వర్తకుడు కూడా బాగుపడతాడని నా నమ్మకము. ఎందుకంటే గవర్నమెంటు సదుపాయాలు కలుగ జేసిన తరువాతకూడ గవర్నమెంటుకు డబ్బు ఎగ్గొట్టాలని ఏవర్తకునికీ ఉండదు. 1955-56 సంవత్సరం లెక్కల ప్రకారం 540 కోట్ల రూపాయలు సరుకు పైకి, 156 కోట్ల రూపాయలకు ఒక్క బియ్యం పంటే ఉన్నది. అంటే మొత్తం మీద మూడవ వంతు అన్నమాట. 156 కోట్ల రూపాయల సరుకు ఆరు వందల Rice Mills కు distribute అయిపోతుంది. ఈ సందర్భంలో గవర్నమెంటు వారికి నేనొక సూచన చేస్తున్నాను. ఒక్కొక్క Rice Mill కు ఒక వంద రూపాయల మీద Inspector ను వేసినట్లయితే, 600 Rice Mills కు 600 మందికి 60,000 రూపాయలు అవుతుంది. సాధారణముగా మొత్తం సరుకులలో, బియ్యం 60 percent అమ్ముడుపోతూ ఉంటుంది; మిగతా సరుకు 40 percent ఉంటుంది. ఈవిధంగా Inspectors ను వేసి 60 percent సరుకు (బియ్యం) మీద వచ్చేడబ్బు గట్టిగా కాపాడినట్లయితే, మిగతా 40 percent సరుకు నుంచి కూడ automatic గా మనకు డబ్బు పూర్తిగా వస్తుంది. ఈవిధంగా చేసి గట్టిగా రాబట్టా

అని నాఉద్దేశము. ఎందుకంటే 150 కోట్ల రూపాయలమీద నూటికి 3¼ రూపాయల చొ॥న ఐదు కోట్ల రూపాయలు అచ్చం ఒక paddy మీదనే వస్తుంది. 150 కోట్లలో 50 కోట్లు తీసినా, నూరు కోట్లమీద మూడు కోట్ల రూపాయలైనా మనకు, వసూలు కావాలి. మిగతా సగముమీద 4, 5 కోట్లుకాదు, 10 కోట్లు వసూలు అయ్యే estimate మీవద్ద ఉన్నదనుకోండి. అయితే అది వసూలుకావడం, చెల్లించక పోవడం అనేది వర్తకుని తప్పుకాదు. మన గవర్నమెంటు తప్పు, Department తప్పుకూడా ఉన్నది. కాని Department ఏమి చేస్తుంది! బిల్లు మాత్రం April లో pass అయింది. నేను Chief Minister గారికి వెంటనే ఉత్తరం వ్రాశాను. ఈ విధంగా Department తిరగాలి, check చేయాలి, వారికి vans కావాలి, దీనికి తగినటువంటి help ఇస్తేనేగాని పన్ను వసూలుచేయడానికి సాధ్యంకాదు, అని నేను April 14 తేదీనే వారికి ఉత్తరము వ్రాశాను. Vans supply చేయండి, check gates పెట్టండి అని వ్రాశాను. ఇంటింటికి పోయి check చేయవలసివస్తే అది సక్రమంగా జరుగకపోవచ్చు, కనుక check gates పెట్టినట్లయితే, పెద్ద, చిన్న అనే తారతమ్యం లేకుండా అందరివద్దనుంచి మీకు డబ్బు వసూలు అవుతుందని April 14 వ తేదీన వ్రాశాను. మళ్లీ ఆగస్టు 2 వ తేదీన ఉత్తరం వ్రాశాను. ఈ check gates విధానము, వర్తకులను మందలించవలసిన విధానము, దానితో పాటు Department ను కట్టుదిట్టము చేయవలసిందిగా Chief Minister గారికి నేను వ్రాశాను. నేను వర్తకుణ్ణే అయినప్పటికీ, ఇది కఠినంగా చేస్తేతప్ప సరిగా వసూలుకాదని చెప్పుచున్నాను, అంతేకాకుండా, గవర్నమెంటుకు డబ్బు వస్తే వర్తకుడు క్షేమముగా ఉంటాడు. గవర్నమెంటుకు డబ్బు ఎగ్గొడుతూఉంటే వర్తకుడికి ఎప్పుడూ కష్టమే, ఈ మధ్యను గవర్నమెంటువారు గుంటూరు, కృష్ణా జిల్లాలకు special గా Evasion Department కు staff వేశారు. ఆ Evasion Officer గారు చాలా గట్టివారు, మా గుంటూరులో Executive Officer గా ఉండి నారు, పెద్దమనిషి, చాలా ఉత్తమ పురుషుడు. వారిని కృష్ణా, గుంటూరు జిల్లా లకు special గా వేసిన తరువాత 90 రోజులనుంచి కొన్ని కేసులు పట్టుకొన్నారు. ఆ విధంగా రెండు లక్షల, యాభై వేల రూపాయలు వసూలు చేయగలిగారు, ఆయన, staff అందరు కలిసి. తరువాత ఆయనను transfer చేసి ఒక చిన్న అబ్బాయిని A. C. T. O. గా, appoint చేశారు. గుంటూరు town కు, ఆయన వచ్చి " ఏమండీ డబ్బుపోకుండా ఏమిచేయాలి " అని మమ్మలను సలహాఅడిగాడు. ఆయన చిన్నవాడు గనుక, మనలను సలహా అడుగుతున్నాడు గనుక నేను సలహా ఇచ్చాను. ఈ విధంగా చేస్తే మీకు డబ్బు వస్తుంది, మీకు పేరు వస్తుంది, అని చెప్పాను. 1955 వ సంవత్సరం మార్చి, ఏప్రిల్, మే, జూన్ కు గుంటూరు

town కు లక్ష 47 వేల రూపాయలు tax వచ్చింది. 1956 వ సంవత్సరం ఏప్రిల్, మే, జూన్ కు నాలుగు లక్షల 70 వేల రూపాయల పన్ను వసూలు అయింది. జాగ్రత్త తీసుకొంటె ఎప్పుడుకూడ డబ్బు వసూలుకాక తప్పదు. మన ఇంటిలో మనము జాగ్రత్తగా వుంటే మన సొమ్ము యెక్కడికీ పోదు. అట్లా గాకుండా అజాగ్రత్తగా మన యింటిలో తలుపు తీసుకొని పండుకొని, యెవరో దొంగలు నా వస్తువులు ఎత్తుకొనిపోయినారని తిట్టితే సార్థకమేమున్నది? వర్తకుణ్ణి ప్రతివారు తిట్టుతారు. అతనివద్దే సహాయం పొందుతారు. వర్తకుడంటే ఇంత అసూయ చూపడం, అతనిపైనే నిందంతా మోపడం అనేది చాలా శోచనీయంగా ఉన్నది. వర్తకంకూడా మంచిదే. వర్తకులుకూడా మానవులే. వర్తకులద్వారా రాష్ట్ర పరిపాలనకూడ సాగుతుందని ప్రతివారు తెలుసుకోవాలి. మన దేశములో, పాతికమంది రైతులు, పాతికమంది కూలీలు వుంటే, మిగతా 50 మంది వర్తకులే వున్నారు. వర్తకులు అంటే ఒక వైశ్యులే కాదు, వర్తకము చేసే ప్రతివారుకూడ వర్తకులే. ముఖ్యంగా వర్తకులంటే పెద్దపెద్ద వాళ్ళంతాకూడా ఇంత హీనంగా మాట్లాడడం అంత బాగుండదని నా అభిప్రాయం. "వైశ్యో విశ్వాస ఘాతకః" అన్నారు మన డిప్యూటీ స్పీకరుగారు. అబ్బా, వైశ్యులు ఎంత పాపం చేశారండీ!

SRI K. SUBBA RAO :— వ్యాపారం చేసేవాళ్ళంతా వైశ్యులని నా అభిప్రాయము.

SRI T. JALAYYA :—అదే పొరబాటు అని నా ఉద్దేశము. వైశ్యులంటె వారు పెద్దవారిని గౌరవిస్తారు, మర్యాద చేస్తారు, వారికి కాఫీ ఇస్తారు, కాళ్లు నొప్పి అంటే బండికి డబ్బులు ఇస్తారు, వారిని మోయనుగూడ మోస్తారు. ఇట్లాంటి వారిని విశ్వాసఘాతకు లనుట చాలా శోచనీయము.

ముఖ్యమంత్రిగారు మా ఆర్య వైశ్యులందు ప్రేమ చూపించినందున ఆర్య వైశ్యుల తరపున వారికి నేను అభినందన తెలుపుతున్నాను. డబ్బు బాగా వసూలు అవుతుంది. తగిన కట్టుదిట్టంచేసి Government వారు డబ్బు వసూలుచేసే మార్గం చూడమని వారిని నేను కోరుతున్నాను. సిబ్బందికి తగిన conveyance ఇవ్వనిదే ఎప్పుడూ పన్ను వసూలుకాదు. ముఖ్యమంత్రిగారు staff కు కావలసిన conveyance ఇవ్వకుండా గట్టిపట్టు పడతారు. కోట్లరూపాయలు పోతూఉంటే చూస్తూ ఊరుకొంటామంటారు. కనుక ఆ పద్ధతి మార్చుకొని staff కు కావలసిన conveyance, తగిన staff ను ఇచ్చి కఠినంగా డబ్బు వసూలుచేయాలని నేను చీఫ్

మినిస్టర్ గారిని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. ఎండు చేపలమీద పన్ను తీసేసి బీదవాళ్ళకు చాల మేలు కలుగజేశారు. చాల సంతోషము. ఉల్లగడ్డలమీద పన్ను తీసివేయడానికి వీలులేదంటున్నారు. దానిని single-point-tax గా నైనా చేయమని కోరితే దానికి గవర్నరుగారి permission కావాలని అంటున్నారు. గవర్నరుగారు 23 వ తేదీన వస్తారు. Permission కావాలంటే 3 నిముషాలలో వస్తుంది. అసలు ఉల్లగడ్డలు మనదేశంలో పండడంలేదు. బైటనుంచి వచ్చేవి. వాటిని అమ్మేవారిలో వైశ్యులు సహజంగా ఉండరు. మిగతాజాతులు ఎక్కువగ ఉంటారు. అది మాకని చెప్పిందికాదు. అందువల్ల బీదవారియందు కరుణచూపించి దానిని single-point tax చేయాలని మనవిచేస్తున్నాను.

బంగారపు వస్తువులమీద రెండురకాల పన్ను ఉన్నది. వస్తువు చేస్తే ఒక పన్ను, బంగారం కొంటే ఒక పన్ను. నా ఉద్దేశం ప్రకారం వర్తకుడు తప్పు చేయకుండా, మామూలు దోవను పోతూ వర్తకం చేసుకొంటే ప్రభుత్వానికి 20 లక్షల రూపాయలు నష్టం వస్తుంది. State మొత్తంమీద 1000 షరాబు దుకాణాలు వున్నాయనుకోండి. అంతకంటె తక్కువ వుండవు, ఎక్కువే వుండవచ్చు. 300 రూపాయల బంగారము వస్తువుగా చేసి అమ్మితే 4½ రు. పన్ను, 300 రూపాయల బంగారంగా అమ్మితే 1—9—0 పన్ను. అందువలన రెండు పన్నులు కాకుండా, మొత్తం అంతటికీ ఒక పన్ను వేయమని నేను మనవిచేస్తున్నాను. అప్పుడు లెక్కలు వ్రాసుకోవడానికి సావకాశం వుంటుంది. నేను దీనిని కమిటీ ముందు పెట్టాను. వారుకూడా ఒకటే పన్ను విధించటానికి అంగీకరించారు. ఈ బిల్లులో నాకు కొంచెము సందేహము వచ్చింది. బంగారము మొదలైనవాటి మీద పాతపన్ను ఉంచి క్రొత్తపన్ను వేయడమా లేక పాతపన్ను తీసేసి క్రొత్తపన్ను వేయడమా ? అనే సందేహం వచ్చింది. ఇప్పుడు మంత్రిగారిని అడిగితే 1 వ schedule లో చెప్పినట్లు పాత పన్ను వుంచి క్రొత్త పన్ను కట్టాలని, రెండవ schedule లో చెప్పినట్లు single-point-tax ఒకటేనని, 3 వ దాంట్లో కూడా single-point-tax అని చెప్పారు. బంగారం bullion కూడా రెండవ schedule లో వున్నది. దానిమీద పాత పన్ను కాకుండా single-point-tax ఒకటేననే నేను అనుకొంటాను. దీనిలో ఇంకొక లోపము వున్నది. 10 వేల రూపాయల బంగారం వర్తకం చేసేవాడు పన్ను కడుతూ, 75 రూపాయలకు పైగా licence కడుతున్నాడు. 20 వేల రూపాయల వర్తకం చేసేవాడు 150 రూపాయలు licence కడుతున్నాడు. లక్ష రూపాయలు వర్తకం చేసేవాడు licence కడుతూ ఇంకా కొన్ని ఫీజులు కట్టమని order ఇచ్చారు. పన్ను కడుతూ, registration fees, అవి number వారీగా కట్టినట్లయితే, ఈ మొత్తం కట్టలేక automatic గా account మార్చుకో

వలసివస్తుంది. ఈ వర్తకం చేసేవారు registration fees ఒక్కటే కట్టేటట్లు చేస్తే బాగుంటుందని నా తలంపు.

Sales-tax బిల్లుగురించి నే నెప్పుడు మాట్లాడినా సుబ్బారావుగారే అధ్యక్షత వహించడం చాల శుభసూచకమని తలుస్తాను. శాస్త్రాలన్నీ బాగా చదివే ఉంటారు. ఏ రోజుల్లో వర్తకులను ఎవరు ఎట్లా పోషించారో వారికి బాగా తెలుసు ననుకొంటాను. శాంతి పర్వము రెండో అధ్యాయంలో భీష్ముడు అంపశయ్య మీద పడుకొని ధర్మరాజుకు కొన్ని నీతులు ఉపదేశించాడు. "భూమి ఎప్పుడూ తరగదు. Limit ఎంతవరకో అంతే భూమి ఎప్పుడూ వుంటుంది. తరగదు కాని వర్తకులను దగ్గరకుతీసుకొని వారిని నీ కన్నకుమారులుగా చూచుకొన్నట్లయితే వర్తకంచేసి డబ్బు సంపాదించడానికి సావకాశం ఉంటుంది. 100 ఎకరాల భూమి నీకు ఉన్నది అంటే అది ఎప్పుడూ అట్లాగే ఉంటుంది, తరగదు. వర్తకుని నీ కన్నబిడ్డ మాదిరిగా చూచుకొని, మర్యాదగా కాపాడినట్లయితే నీ బొక్కసమునిండా డబ్బు ఉంటుంది, వర్తకునియందు దయా దాక్షిణ్యములులేక కఠినంగా ప్రవర్తించినట్లయితే నీ బొక్కసంలో డబ్బుఉండదు. కనుక వర్తకుని క్షేమంగా కాపాడుతూ ఉండు". (Interruption) పద్యాలు రావుగాని వాటి తాత్పర్యాలు వ్రాసుకొచ్చాను.

"వీరు రాజునకు ధనము కలిగించువారని, వీరి కే హానియు కలుగకుండా రక్షించుచుండ వలయుననియు, ఎల్లప్పుడు వర్తకునికి సంతోషము కలిగించుచుండ వలెనేగాని కాఠిన్యము చూపించకూడదు, అట్లు సంచరించిన రాజుబొక్కసము ఎప్పుడూ ధనముతో కలకల లాడుచుండునని" ధర్మరాజుకు భీష్ముడు ఉపదేశించాడు.

"క్షామము వస్తుంది. పంటలు పండవు. అప్పుడు సరుకు బైటనుంచి రావలసి ఉంటుంది. మనకు ఎక్కువగా పండినపుడు సరుకు బైటదేశాలకు పోవాలి. అటువంటప్పుడు వర్తకుడు లేకపోతే హాని కలుగుతుంది. కనుక వర్తకుని ఎల్లప్పుడు, ఏ క్షణాన కూడా కష్ట పెట్టకుండా సుఖ సంతోషాలతో ఉంచితే నీకు ద్రవ్యము వస్తుం"దని ధర్మరాజుతో చెప్పినాడు.

ఇదివరకు బ్రిటిష్ ప్రభుత్వంవారు మన మాట వినలేదు. ఇప్పుడంతా ప్రజా ప్రభుత్వము, ప్రజా నాయకులు. అందులో సర్వము తెలిసిన వ్యక్తి మన ఛీఫ్ మినిష్టరుగారు. Sales-tax ను మొదటి నుంచి పెంపు చేసి దాని యొక్క ఫలితమును అనుభవించిన వ్యక్తి నేడు Chief Minister గా ఉన్నారు.

21st August 1956]

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇప్పుడు వసూలు అయినటువంటి sales-tax ప్రభుత్వానికి ఏ విధంగా ముట్టకుండా పోతున్నదో తెలియచేస్తే, ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది.

SRI T. JALAYYA :—వసూలు చేసినది కట్టాము. చెయ్యనిది కట్ట లేదు. వసూలు చేసినది కట్టకుండా ఉండమని ఖచ్చితంగా చెపుతున్నాను. ఇక ముందు single-point-tax వేస్తారు గనుక మేము Government తరఫున ఏజెంట్లుగా ఉండి పని చేస్తామని వర్తకుల తరఫున నేను మీకు గట్టిగా హామీ ఇస్తున్నాను. మా జిల్లా తరఫుననేకాదు. రాష్ట్రం మొత్తం అంతటా కూడా పన్ను సక్రమంగా వసూలు చేస్తామని మీకు హామీ ఇస్తున్నాను. ఎన్ని రకముల లెక్కలు కావలెనని కోరినప్పటికి వారి ఉత్తరువులను శిరసావహించి ఆ లెక్కలన్నిటిని తయారు చేయవలెనని వర్తకులలో ప్రబోధము చేస్తున్నాను. నేను గుంటూరు నగర నియోజకవర్గంనుంచి ఎన్నికై వచ్చాను. నా నియోజక వర్గంలోని ఓటర్లలో బహుసంఖ్యాకులు వర్తకులు, రైతులు చాల తక్కువ. మా వర్తకులలో ప్రబోధము కలిగించాలని, ప్రభుత్వానికి ఆదాయం సక్రమంగా రావాలని నేను ఎప్పుడూ కోరుతూ ఉంటాను. అందుకనే తాపత్రయం అంతా ప్రభుత్వానికి ఆదాయం రావాలని, వర్తకులపై నిందలేకుండా ఉండాలని మా ఆకాంక్ష. ప్రభుత్వము వారు, వారి సిబ్బందిని పటిష్టం చేయాలి. ఆనాడే వారికి తగినంతగా పన్ను వసూలు అవుతుందని ముఖ్యమంత్రిగారికి మరొకమారు విజ్ఞప్తి చేస్తున్నాను. చిల్లర వర్తకులను, ముఖ్యంగా బంగాళాదుంపలు, ఉల్లిపాయలు అమ్ముకొనేవారిని శ్రమ పెట్టవద్దని ఏదో ఒక చోటనే పన్ను విధించమని తెలియజేస్తున్నాను. వర్తకులను ఉదారబుద్ధితో చూడవలెనని, వర్తకులయొక్క కష్టాలను తొలగించుటకు ప్రయత్నము చేయవలెనని మరొకమారు ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకొక ముఖ్యమైన విషయము ఉన్నది. వర్తకులు ఎవరైనా దొంగ రవాణా చేస్తే, లెక్కలు చూపకపోతే, ఆరు మాసాలు శిక్ష అని యీ బిల్లులో పెట్టారు. ఉన్న వాస్తవము నేను ప్రభుత్వానికి హెచ్చరించవలచాను. శిక్ష అంటే వర్తకులు జడవరు. ఒక ఉదహారణ చెబుతున్నాను. నాగుజెముడు మట్టకు ముల్లు ఉన్నప్పటికి మెత్తని బుద్ధిగల మేక ఆ మట్ట తినేటప్పుడు ముల్లును తప్పించుకుని తినివేస్తుంది. అదే మాదిరిగా మెత్తగా ఉండే యీ వర్తకులు "ముల్లు" అనే "శిక్ష" యీ బిల్లులో పెట్టినప్పటికినీ దానిని తప్పించుకొని వ్యాపారము చేయగల శక్తి సామర్థ్యాలు వ్యాపారస్థులకు గలవు. అది ప్రభుత్వం గుర్తించాలి. శిక్షను తప్పించుకుంటూ, ప్రభుత్వానికి ఎంతైనా హాని చేయగలడు. ఇది వర్తక జాతికి

తప్ప మరొక జాతికి తెలియదు. ప్రభుత్వానికి డబ్బు ఎగగొట్టటానికి ఎంతైనా సిద్ధపడగలడు. ఎందుకంటే, ప్రభుత్వం వర్తకుని మేలుచూస్తే, అతను ప్రభుత్వానికి సక్రమంగా పన్ను చెల్లిస్తాడు, సహాయపడగలడు కూడా. కాబట్టి నేను మనవి చేసేది ఏమిటంటే, " శిక్ష " అనేది బిల్లులోనుంచి తీసివేయమని అంటున్నాను. ఆ మాట పెట్టడము వల్ల లాభము లేదు. వర్తకులందరు, చాలామంది, నాబోటివాండ్లు. నాబోటివాళ్లను పట్టుకోవడమువల్ల, అధికార్ల కాళ్లమీద పడడము, వీలుగాఉంటే లంచాలు పెట్టడము, డిపార్టుమెంటువాళ్లు వర్తకులను బెదరించడము, యిలాంటివి అన్నీ జరగటానికి అవకాశములు ఉంటాయి. అధికార్లు తడవ తడవకు వర్తకులనే బెదరించడము జరుగుతుంది. ఈ యిబ్బందులన్నీ వర్తకులు పడలేరు. చిట్టచివరకు ఎట్లాగైనా, వర్తకులది తప్పు ఉన్నా లేకపోయినా, డబ్బుతో వ్యాపారము చేసేవాళ్లు కాబట్టి, యీ వర్తకులనే అధికార్లు దబాయించడము జరుగుతున్నది. బిల్లును ప్రకటించినప్పటినుంచీ, యీ శిక్ష అనే పదమును చూచినప్పటినుంచీ, వర్తకులలో చాలా ఆందోళనగా ఉన్నది. వాళ్లు చాలా భయపడుతున్నారు. అది మర్యాదకు లోపమని చాలా బాధపడుతున్నారు. పదివేల రూపాయలు జరిమానా వేయటానికైనా వాళ్లు ఒప్పుకోటానికి సిద్ధముగా ఉంటారుగాని, శిక్ష అనేది సహించ జాలకున్నారు. ఏదో సామెత చెప్పినట్లు కొడితే కాస్సేపు నొప్పి పుట్టుతుంది, పోతుంది. తిట్టితే కాస్సేపు మనస్సుకు బాధ కలుగుతుంది. తరువాత ఆ బాధ మరచిపోతాడు. ఈ విధంగా చేసేబదులు పదివేల రూపాయలు జరిమానా వేస్తే, సంపాదించుకున్న డబ్బు పోతుంది. అప్పుడు ఒళ్లు గుల్ల, యిల్లు గుల్ల - అంతా గుల్లే అవుతుంది. మరల యీ డబ్బు సంపాదించుకోటానికి ఎంతోకాలము బాధపడుతాడు. దినమూ తాను చేసినతప్పును జ్ఞాపకము చేసుకుంటూ ఉంటాడు. ఇదే ఒకశిక్ష. ఆ తప్పు ఎల్లకాలము జ్ఞాపకము వస్తూనే యుంటుంది. ఇకమీదట అలాంటితప్పు చేయడు. ఇలాంటి జరిమానాశిక్షయే చాలునని అంటున్నాను. మంత్రిగారు యీ విషయంలో కొంత దీర్ఘాలోచనచేసి, యీ శిక్ష అనే పదమును బిల్లులోనుంచి తీసివేస్తారని నా ఆశయము. అంతేకాని జరిమానా, శిక్ష రెండూకూడా వేయవద్దు. ఇప్పుడున్నది ప్రజారాజ్యము గనుక శిక్ష ప్రజాస్వామ్య సిద్ధాంతానికి వ్యతిరేకమని గుర్తించాలి. ప్రజలకు శిక్ష వేసేటట్లయితే, ప్రజాప్రభుత్వము ఎందుకు? ప్రభుత్వానికి కావలసిన పనులకోసం మంత్రిగారు మాట్లాడుతూ, అందులో ఏమిలేకపోయినా, అంతా ఊడిపడేటట్లుగా చెబుతూ ఉంటారు. వర్తకుల తరఫున నేను నిజస్థితి చెబుతున్నప్పుడు వర్తకులను support చేయకపోతే ఎట్లాగో చెప్పండి? కనుక

శిక్ష అనే మాటను బిల్లులోనుంచి తప్పించమని మంత్రిగారికి నేను వినయపూర్వకముగా విన్నవిస్తున్నాను. ఆ సహాయము మాత్రము చేయమని వర్తకులందరి తరఫునా నేను ప్రార్థిస్తున్నాను. శిక్ష అనేది పెడితే వర్తకులను వంచన చేసినట్లవుతుంది. మరొక విషయము. ఈనాడు నూటికి అయిదుగురు మాత్రమే వర్తకులలో వ్యాపారము చేసేవారు ఉంటున్నారు. మిగతా వారందరూ యితర జాతుల వారే. ఇతర జాతుల వారు వర్తక వ్యాపారములో దిగబట్టిన్నీ, వారందరూ ప్రభుత్వాన్ని మోసము చేయడం ఆరంభించబట్టే, వర్తకులు ఎంత నిజాయితీగా వున్ననూ వాళ్లనుగూడా అందులో కలుపుతున్నారు. నిజానికి వర్తకులే నిజాయితీపరులు. వీరు ప్రభుత్వాన్ని ఎప్పుడూ మోసము చేయరు. వాళ్లను చూచి యీ 5% వర్తకులు గూడ మోసమునకు దిగుతున్నారని అనుకోవచ్చు. వాళ్లు ప్రభుత్వాన్ని మోసము చేస్తూ కట్టవలసిన డబ్బు ఎగగొట్టడానికి చూస్తూంటే, యిక యీ అయిదు పర్సెంటు వర్తకులు ప్రభుత్వాన్ని మోసము చేయడానికి దిగకపోతే, వాళ్లకు బ్రతుకేమున్నది? అందువల్ల మేముకూడా వారి వెంట పోతున్నాము. ఈ యాక్టులో శిక్ష అనేది పెట్టితేకూడా ప్రభుత్వము వాళ్ల జోక్యానికి పోరు. వర్తకులు మెత్తనివాళ్లు కాబట్టి, ప్రభుత్వాధికారుల కళ్లు వీళ్లమీదనే ఉంటాయి. తప్పు చేసినా చేయకపోయినా, అధికార్లు యీ వర్తకులనే పట్టి బాధిస్తారు. కాబట్టి వర్తకుల జోలికిమాత్రము పోవద్దని నా కోరిక. మంత్రిగారు యీ వర్తకులమీద కాస్త అభిమానము చూపించి, శిక్ష అనేదిలేకుండా చేస్తారని ఆశిస్తున్నాను. నా ఉద్దేశము ఎవరిమీదకూ పోవద్దు. వర్తకము చేసేవారు అందరూ సమానమే. నాయకులకు మేము వంగి వంగి సలాములు చేయవలసిందే కాబట్టి శిక్ష అనే పదమును తొలిగిస్తే మంచిదని మంత్రి సంజీవయ్యగారిని, ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారిని ప్రార్థిస్తున్నాను.

తరువాత బిల్లులో search అనేదికూడ పెట్టారుగదా, దానికి మాకేమీ అభ్యంతరము లేదు. చేయించండి. ఎన్నిసార్లయినా search చేయించుకోవచ్చు. వర్తకులు లెక్కల బుక్కులు బైట పెట్టకపోతేగదా search చేసేది? Warrant తో search చేయిస్తామని ఉన్నది. శిక్ష వద్దని అంటున్నాము. అది చాలు. Search కూడ వద్దని అంటే, యిక మన సుబ్బారావుగారే మమ్ములను నిందిస్తారు. నన్ను మందలిస్తే మందలించవచ్చును. నేను వద్దంటే, search చేయకుండా, లెక్కలు చూపించడము కూడా ఎగగొట్టడానికా అని అడుగుతారు.

Sri T. Jalayya] [21st August 1956

కాబట్టి search చేయించడానికి మేము ఒప్పుకుంటాము. అందుకు సిద్ధమే. Warrant లేకుండా search చేయరుగదా! దానికికూడ మేము అడ్డుపెట్టితే బాగుండదు. కాబట్టి అందుకు మేము సిద్ధముగానే ఉన్నాము. శిక్ష అనేది తీసివేస్తే చాలు. మిగతా కట్టుబాట్లు ఎన్నైనా ప్రభుత్వము చేయవచ్చు. అందుకు సిద్ధమే. 31-7-1956 వరకూ రైతులవద్ద ధాన్యము, కొట్లలోనికి మిల్లుల లోనికి చేరిపోయింది. మిల్లులవారి అభిప్రాయము ఏమిటంటే, మేము ముందు కొనేటప్పుడు sales-tax లేకుండా కొన్నాము కాబట్టి ఆ తేదీవరకు మాకు పన్ను వద్దు, అటుతరువాత stock చేసినవారికి పన్ను తగిలించవచ్చు అని అంటున్నారు. నా అభిప్రాయముకూడ ఆ తేదీవరకు sales-tax లేకుండా కొన్న stock మీద purchase-tax వేయడము న్యాయముకాదు. మేము ఆ తేదీవరకూ పన్ను కట్ట లేదు గనుక అది first-sale క్రింద treat చేస్తాము. అని ప్రభుత్వము నోటిఫికేషను పబ్లిషు చేయకుండా ఉంటే, ఆ స్టాకును మేము అమ్ముకొని, ఎట్లాగో అవస్థపడి తరువాత ప్రభుత్వానికి డబ్బు కట్టవలసివస్తేగూడ చాలా కష్టమే. కాబట్టి ప్రభుత్వం యీ విషయము consider చేసి 31-7-1956 తేదీవరకూ ఉన్న stock మీద purchase-tax కట్టకుండా చేయాలి. ఈ tax ఎవరు కట్టాలి అనే విషయముకూడ ముందు తేల్చాలి. అది తేల్చకపోతే యిప్పుడు ఉన్న stock చూస్తే, దానిమీద కనీసము ఏ యాభై లక్షల వరకో కట్టవలసి వస్తుంది. ఈ యాభై లక్షలకు మేము bind over అయినట్లవుతుంది. ప్రభుత్వము ఈ సొమ్ము వసూలు చేయడానికి తగిన చర్యలు తీసుకుని జాగ్రత్త పడకపోతే యీ యాభై లక్షలు ప్రభుత్వము పోగొట్టు కొంటున్నదనేది నిజము. క్రిందటి మాసములో గుంటూరు టౌనులోని rice mills మీద ఆరు వేల రూపాయలు పన్ను కట్టాము. ఈ నెలలో నేను యిక్కడికి వచ్చేసరికి, 34 వేల రూపాయలమీద పన్ను కట్టవలసినట్లుగా తేలింది. తొమ్మిది వేల రూపాయల పన్ను మీరు ఎగగొట్టటానికి చూస్తున్నారని చెప్పవచ్చు. బైటదేశాలకు stock పంపాము. పన్ను కట్టకుండా బైటకు వచ్చాము. ఆ నాడు పది లక్షలు ఉన్నది. ఈనాడు కూడా అంతే ఉన్నది. ఆ నాడు పది లక్షల మీద 3 లక్షల రూపాయలు పన్ను కట్టాము. 7 లక్షల రూపాయల సరుకు out of the State కు వెళ్లిపోయింది. ఈ నాడు పది లక్షలమీద పన్ను కట్టవలసివస్తే, దానిమీద ఒక్క నెలకే ఏ యాభై, అరవై వేల రూపాయలలో పన్ను అవుతున్నది. ఇది నేను ఉదాహరణగా చెబుతున్నాను. కాబట్టి యీ రోజున వ్యాపారస్థులవద్ద ఉన్న స్టాకుమీద ఒకే పన్ను వేద్దాము అనే అంశము పన్ను త్వరలో తేల్చి పత్రికలలో పబ్లిషు చేస్తేగాని వర్త

కులకు తెలియదు. కనుక నేను తేడాల విషయమే చెబుతున్నాను. ఎందుకంటే, అయిదు లక్షల రూపాయలు ఆ నాడు వస్తున్నదంటే సంజీవయ్యగారికి నామీద కోపము కూడా వచ్చింది. కాదు ఆరు కోట్లు వస్తుంది అన్నారు. ఆరు కోట్లే కాదు, పదికోట్లు కూడా ప్రభుత్వానికి వస్తుందేమో. నేను ఆ విషయము చెప్ప లేను. అట్లా కాదంటారా, ఆ సొమ్ము వసూలు విషయము నాకు ఒప్ప జెప్పండి. నేను ఆ పది కోట్లు వసూలు చేసి ఒప్పజెప్పే భారము నాది. అందుకు నేను జవాబుదారిగా ఉంటాను.

THE HON. SRI D. SANJIVAYYA:— అంతా అప్పజెప్పకపోతే యేమి చేసేది?

SRI T. JALAYYA:—చేసేది ఏమీలేదు. అందుకు నేనేమి చెప్పగలను? ఆ వసూలుచేసే అధికారము నాకు ఇవ్వండి అని అంటే, నాకు మంత్రివర్గములో చోటు యివ్వమని కాదు. నా కెందుకు మంత్రి పదవి? లక్షలు వచ్చే వీలుంది గనుక చెబుతున్నాను. మంత్రిపదవికి వచ్చేది నెలకు వెయ్యిరూపాయలే. నాకు వర్తకముమీద దినమునకు 300 వస్తుంది. 3 0 0 రూపాయలు వచ్చేదారి వున్నది. కనుక దినమునకు 3 0 0 రూపాయలు వచ్చేది పోగొట్టుకొని నెలకు వెయ్యి రూపాయలు వచ్చే మంత్రిపదవి నాకు అక్కరలేదు, దానికి నేను ఆశపడను. కాబట్టి వసూలుచేసే విషయము నేను చెప్పాను. నేను ఖచ్చితముగా అంతా వసూలుచేసే భారము వహిస్తానన్న మాటగా చెబుతున్నాను. కాబట్టి వర్తకులను బాధించకుండా, వంచనచేయకుండా వుండే మార్గము ప్రభుత్వము అవలంబిస్తే, ప్రభుత్వానికి సులభముగా వసూలు అయే మార్గము వర్తకులు చూస్తారు. కాబట్టి వర్తకులమీద నిందలేకుండా, శిక్ష అనేది లేకుండా చేస్తే ప్రభుత్వానికి సులభముగా వసూలు అయ్యే పద్ధతిని అవలంబిస్తే మనము ప్రజాప్రభుత్వము తెచ్చుకున్నాము గనుక నా సహచర వర్తకులు నిజాయితీపరులనే గుర్తించి బిల్లులో "శిక్ష" అనే పదము ఎత్తివేయమని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను, అధ్యక్షులవారు నాకు మాట్లాడడానికి ఈ మాత్రపు సావకాశము కలుగజేసినందులకు వారికి నా కృతజ్ఞతాభివందనములర్పిస్తు న్నాను.

SRI M. SATYANARAYANA RAJU:— అధ్యక్షా! గౌరవనీయులైన మంత్రిగారు తీసుకుని వచ్చిన యీ Sales-Tax Bill చాలా సమర్థనీయముగా ఉన్నప్పటికినీ, కొన్ని విషయాలలో మాత్రం విషమ పరిస్థితులున్నాయని చెప్ప

వలసి వస్తున్నది. అందులో ముఖ్యంగా వర్తకుల విషయములో శిక్ష అనేది బిల్లులో పెట్టడమువల్ల యిది నిజముగా విషమ పరిస్థితులకే దారి తీస్తుందని ప్రతి పక్షము వారు ఒక విధముగాను, కాంగ్రెసు పక్షములో వున్న జాలయ్యగారు మరొక విధముగాను వారివారి అభిప్రాయములు వెల్లడించారు. వర్తకులు కామధేనువు వంటివారు అని చెప్పారు. అయితే యీ కామధేనువును ఎట్లా పోషించేది, అది ప్రభుత్వానికి ఎట్లా లాభసాటిగా చేసుకునేది, అనే విషయము ఒకటి ఉన్నది. ఈ కామధేనువుకు మంచి గడ్డివేసి జాగ్రత్తగా పోషించుకుంటేనే అది బాగా పాలు యిస్తుంది. దానిని ప్రభుత్వానికి లాభదాయకముగా చేసుకోటానికి అవకాశము ఉంటుంది. గడ్డి వేయకపోతే, కామధేనువు పాలు యివ్వదు. అందువల్ల నష్టమే గాని, మరొకటి ఉండదు. దానిని సర్వకాలము పోషించుకొనేందుకు ప్రయత్నించాలి.

తరువాత వర్తకులకు punishment ను ఏర్పాటుచేసేటప్పుడు, ఆరు మాసాలు జైలులో పెడుతారని ఉన్నది. అయితే వర్తకులు ఆరు మాసాలు శిక్ష అనుభవించేటట్లయితే, యీ ఆరు మాసాలుకూడా వర్తకము ఏమవుతుంది? దాని మీద repercussions ఏమిటి? ఉన్న వర్తకులు ఏమవుతారు? ఈ విషయాలన్నీ ప్రభుత్వం ఆలోచించవలసి యున్నది. సరే, వర్తకులందరూ మంచివారు కాదనే అనుకుందాము. అయితే ఉద్యోగస్థులు మాత్రము మంచివారని చెప్పటానికి అవకాశము ఉన్నదా? అందుచేత తప్పుఒప్పులు ఉభయులలోనూ ఉంటాయి. ఉభయులను సన్మార్గములో పెట్టడానికి బాధ్యత ప్రభుత్వము మీదనే ఉంటుంది. అయితే సన్మార్గములో పెట్టే విధానము ఏమిటి? ఉదహారణ చెబుతున్నాను. Assistant Commercial-Tax Officer ఉన్నాడు గదా. ఆయన, వర్తకులు, యిద్దరూకూడా ఒకరికొకరు దగ్గర సంబంధముతో, సన్నిహితంగా, close dealings తో ఉంటూ ఉంటారు. ఆ విధముగా ఉంటేగాని, ప్రభుత్వము యొక్క పనులు కావు. అంత దగ్గరగా ఉండే ఉద్యోగులకు అంత పెద్ద అధికారము యివ్వడము సమంజసము కాదు. మామూలుగా official routine లో కూడ ఉద్యోగస్థులకు punishment యివ్వడములో సిఫార్సు చేసే పవరే ఉండాలి గాని, executive power అంత సన్నిహితంగా, close గా ఉండేవారికి యివ్వకూడదు. Sales Tax ఆఫీసర్లకు Sales Tax వసూలు చేసే బాధ్యత మాత్రము ఉంటే, వారిలో తప్పు ఏదైనా వుంటే, అందుకు punish చేసే అధికారులు, ప్రత్యేకంగా ఉండాలిగాని, సన్నిహితంగా వుండేవారికి ఇవ్వకూడదు. ఇది ప్రతిడిపార్టుమెంటులో జరుగుతున్నప్పుడు, ఈ Sales-tax Department లో ఎందుకు ఉండకూడదు? ముఖ్యంగా ఈ Sales-tax Depart-

ment లో పన్నులు ఎగగొట్టడం ఎక్కువగా వున్నదని మనకందరకూ తెలుసు. Evasive tactics ఎక్కువగా వుపయోగించడము కద్దు. Evasion ఎక్కువగా వున్న చోట అధికంగా powers ఇచ్చినట్లయితే, పన్ను వసూలు అవుతుందనుకోవడం ఒట్టి ఊహయే. దానివల్ల చెడు ఫలితాలు వస్తాయికాని, మంచి ఫలితాలు రావు. కాబట్టి జాలయ్యగారు చెప్పిన సలహాతో నేను కొంతవరకు ఏకీభవిస్తున్నాను. వర్తకులలో కూడా చాలామంది నిజాయితీపరులు వున్నారు. ఏకొద్దిమందో తప్పుచేస్తే, అది అందరిమీదకు వస్తుంది. ఒకరు తప్పు చేస్తే అది మిగతా వారందరూ చేస్తారని అనుకోటానికి వీలులేదు. ఆఫీసర్లలోకూడా కొంతమంది తప్పు చేసేవారు ఉంటారు. కొంతమంది నిజాయితీగా ఉద్యోగము చేస్తారు. అందువల్ల అందరూ అవినీతిపరులని అనటానికి వీలులేదు. కొంతమంది ఆఫీసర్లు వర్తకులకు స్వాభావికముగా వ్యతిరేకముగా ఉండేవారు వర్తకులకు హాని చేయదలచుకుంటే, ఎంతైనా హాని చేయగలరు. తప్పులనుండి తప్పించగల శక్తి సామర్థ్యములు వున్నవి. కాబట్టి అటువంటివి ఏమీ లేకుండా ఎప్పుడైతే మామూలుగా executive వారికి punish చేసే అధికారము ఇచ్చినప్పుడు, ఒకదఫా వర్తకుడు defaulter అవుతాడో, అప్పుడు ఆ వర్తకుని ఇల్లు సోదా చేయవచ్చు. ఆ విధముగా చేస్తే బాగా వుంటుందిగాని, ఏ తప్పు లేకుండా అధికారము వున్నదిగదా అని అతని ఇంటిమీద పడి సోదా చేయించడము అంత మంచి విషయము కాదేమోనని అనుకుంటాను.

ఒకసారి regular routine లో checking అయి penalty వేసిన తరువాత action తీసుకోవచ్చును, కాని అపోహల మీద action తీసుకోవడం గౌరవ భంగంగా ఉంటుందని నా ఉద్దేశం. ఖైదు విధించే విషయంలో sales-tax officers కు ఇంత అధికారం ఇవ్వడం సమంజసము కాదని, కాబట్టి ఆ క్లాజు ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పొగాకు మీద, onions మీద potatoes మీద tax వేశారు. Central duty వేసినందువల్ల country tobacco cultivation చాలా వరకు కుంటు పడింది. దీనికి తోడు provincial tax country tobacco మీద వేస్తే ఇంకా చాలా దెబ్బ తింటుంది. కాబట్టి ఈ tax వేయకూడదని కోరుతున్నాను. ఈ single-point-taxation evade చేయడానికి వీలుగా ఉంటుంది. అందుకై కొన్ని భాగాలుగా విభజిస్తే బాగుంటుంది; Wholesale dealer అని, మధ్య వర్తకుడని, చిన్నవర్తకులని మూడు నాలుగు grades క్రింద విభజించి wholesale dealer దగ్గరనో medium వర్తకుని దగ్గరనో checking and supervision పెడితే ప్రతిదానికి bill system పెడితే tax evade చేయడానికి అవకాశం ఉండదు. ఆ రకంగా చేసి సిబ్బందిని ఏర్పాటు చేస్తే evasion తగ్గు

తుంది అని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. Tobacco, onions, potatoes మీద tax వేయడం న్యాయం కాదని చెబుతూ విరమిస్తున్నాను.

SRIMATHI C. AMMANNARAJA:—అధ్యక్షా! సాధారణంగాచెప్పాలంటే ఈ బిల్లు controversial కాదు. చాలా భాగం అనుకూలంగానే ఉన్నది. దీనికి కారణం Commercial-tax Enquiry Committee వారు చక్కగా ఆలోచించి మనకు మార్గాన్ని చూపిస్తూ రిపోర్టును తయారుచేయడమే, ప్రతి సారి సమావేశంలోను 'sales-tax evasion ఎక్కువగా ఉన్నది; ఏదో విధంగా చర్య తీసుకుని గవర్నమెంటుకు రావలసిన డబ్బు రాబట్టుకోవాలని' సభ్యులు అందరు సలహాలు ఇస్తూనే వచ్చారు. ఇప్పుడు నిజంగా దీనికి అనుసరించదగు మార్గాలు చెప్పేసరికి కొంతమంది విమర్శిస్తున్నారు. వర్తకులమీద పడేభారం హెచ్చుగానే ఉన్నది; కాని విధిలేక ఈ బిల్లు తీసుకురావలసిన అవసరం ఏర్పడింది. కాబట్టి అందరూ ఒప్పుకోవాలి. నాటు పొగాకు, ఎండుచేపల విషయంలో గవర్నమెంటువారు ఒప్పుకున్నారు. కాబట్టి చర్చలోనికి రావడంలేదు. ఉల్లిపాయలు, ఉర్లగడ్డలు విషయంలోను అధికారులకు ఈ చట్టంక్రింద ఇచ్చిన అధికారాల విషయంలోను అధికంగా చర్చ జరుగుతున్నది. 1939 నుంచి కూడా ఉల్లిపాయలు, ఉర్లగడ్డల మీద పన్ను వసూలు చేస్తూనే ఉన్నాము వర్తకులు. కడుతూనే ఉన్నారు. 5, 6 నెలలుగా మాత్రమే వీటిపై పన్నులు వసూలుచేయుట ఆపుచేశారు. ఎపుడో ఒకప్పుడు తీసివేసినారు కాబట్టి మళ్లీ వేయరాదు అనడం 'ఏ బాధలేకపోయినా అడగడంతప్ప మరొకటికాదని' దానికి సంబంధించిన Minister చెప్పడం జరుగుతోంది.

THE HON. SRI D. SANJIVAYYA:— మినిష్టరే కాదు; మంత్రి వర్గంలోని వారందరమూ చెబుతూంటాము.

SRIMATHI C. AMMANNARAJA:— మాకు దానికి సంబంధించిన Minister మాత్రమే జవాబు చెప్పడం జరుగుతోంది. కాబట్టి ఆ విధంగా అనవలసి వచ్చింది.

THE HON. SRI D. SANJIVAYYA:—Joint responsibility.

SRIMATHI C. AMMANNARAJA:— తెలుసునండి. వారుకూడా ఆలోచించవలసిన విషయం ఏమిటంటే ఇన్నాళ్ళనుంచి కడుతూయుంటే ఈమధ్య ఎందుకు తీసివేయవలసివచ్చింది? ఇందులో కొన్ని ఇబ్బందులు, కష్టాలు వున్నాయి. కాబట్టే తీసివేయడం జరిగింది. ఇబ్బందులను, కష్టాలను గమనించి తీసివేసిననూ తిరిగి

వేస్తామంటే కష్టంగా వుంటుంది. 10 వేల రూపాయల turnover వుంటేకదా వసూలు చేస్తారు. అందులో వచ్చే లాభం ఎంతో చూడాలి. ఎన్ని బాధలు పడితే sale చేయగలుగుతున్నారో చూడాలి. కావలిస్తే పెద్ద వర్తకులమీద వేసుకోవచ్చు. Single-point-tax వేస్తే రెట్టింపు tax వేయవలసి వుంటుంది. అలా చేయాలంటే గవర్నరు దగ్గరకు వెళ్ళాలి అంటున్నారు. పెంచకుండా single point tax వేస్తే గవర్నరుదగ్గరకు వెళ్ళనక్కరలేదుకదా? అసలు exemptions ఇస్తే మరీ మంచిది. 7000 మంది వర్తకులకుపైగా అమ్ముకుంటే వారిదగ్గరనుంచి మీకు వచ్చేది రు. 1,12,000 లు మాత్రమే. ఇంతమందిని బాధలుపెట్టి హర్తాళులు చేశారని కోపంపెట్టుకుని వ్యవహరించడం న్యాయంకాదు, వారి బాధలకొద్దీ ఆందోళనచేశారే తప్ప గవర్నమెంటుమీద విరోధంగాకాదు. పైగా నాఅనుమానం ఏమిటంటే millets కు onions కు సంబంధంపెట్టి ఇది తీసివేస్తే, అది తీసి వేయాలనే అంటారని ఉద్దేశం ఉన్నదేమో అని. బియ్యానికి, గోధుమకు, millets కు సంబంధం ఉండవచ్చును. ఎక్కువ జనం వాడే వస్తువు అని కాదు. బీదవాళ్లు తింటారు జొన్నలు అని కాదు.

SRI K. SUBBA RAO :—వంకాయలు, ఉల్లిపాయలు సమానమే అంటారా ?

SRIMATHI C. AMMANNARAJA :— ఉల్లిపాయ perishable article కాదు; మూడు నెలల వరకు ఉంటాయి. మా ఇండ్లలో వాడుకోవడం లేదా అంటున్నారు మంత్రిగారు. పైనుంచి తెప్పించుకుని విక్రయించడానికి ఎన్నాళ్లు పడుతుంది ? పది బస్తాలలో ఒక బస్తా అయినా కుళ్లి పోకుండా ఉంటుందా? ఉల్లిపాయలు అనేవి ఆరపోసిఉంటేనే తప్ప లేకపోతే పాడై పోతాయి. దీనికి కావలసిన స్థలం ఉండాలి. చిన్న వర్తకులదగ్గర అంతస్థలం ఉంటుందా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—మినహాయింపు చేస్తామనుకోండి, వాళ్ల వ్యాపారం కోసమయినా ఆరపోసుకుంటారా, మానతారా?

SRIMATHI C. AMMANARAJA :— సరుకులో ఎంత మంచిదో ఎంత పోయిందో తెలియదు.

(At this stage Mr. Deputy Speaker occupied the chair.)

Mr. DEPUTY SPEAKER :—కుళ్లి పోయిన ఉల్లిపాయలను ఎవరూ కొనరు; మంచివే కొంటారు, దాని మీదనే పన్ను వేస్తారు.

SRIMATHI C. AMMANNARAJA :— అసలే నష్ట పోతున్నారు. బీద వాళ్లు, గతి లేక వర్తకం చేసుకుంటున్నారు. ఇందులో బాగు పడ్డవాళ్లు చాలా తక్కువ మంది. Wholesalers కు లాభం ఉండవచ్చు. ప్రతి ఇంట్లోను ఎలుకలు యుంటూనే ఉన్నాయి. తెల్లవారే సరికి అన్ని పాడై పోతాయి. స్వంత సామానులు కాపాడుకోవడమే చాలా కష్టంగా వుంటోంది, నాటు పొగాకుమీద పన్ను వేయడం మంచి పని గాదని కొంతమంది అంటున్నారు. దీని వల్ల నిజంగా నష్టంలేదు. తప్పకుండా పన్ను వేయవలసిందే. ఇది దురలవాటు. దీనివల్ల ఆరోగ్యానికి నష్టమేకాని లాభంలేదు, ఇది వాడనందువల్ల మనిషి బాగు పడతాడు.

THE HON. Dr. B. GOPALA REDDI :— విశాఖపట్నంలో ఆడ వాళ్ళుకూడా పొగ త్రాగుతారు.

SRIMATHI C. AMMANNARAJA :— ప్రతిదానికి ఆడవాళ్ళు, ఆడ వాళ్ళని ఎందుకు అంటారో నాకు తెలియదు. ఆడవాళ్ళయినంతమాత్రాన వారిని నేను side చేస్తానని కాని, support చేస్తానని కాని, అనుకోనక్కరలేదు. ఎవరికైనా ఆరోగ్యము ఒకటే. మంచి మంచే, చెడ్డ చెడ్డే. ఇందాక సుబ్బారావుగారు చెప్పారు, ఎవరయినా అధికారి corrupt గా వుంటే వారి ఆడవాళ్ళలో లోపం ఉన్నదేమో అని. అందరికి ఆశలు పుట్టుతూ వుంటాయి, ఒకరిని చూచి ఒకరు ఎక్కువ డబ్బు సంపాదించుకుందామని. ఆడవాండ్లయినంత మాత్రాన అందరూ సన్మార్గులని అనడానికి వీలులేదు. సాధారణంగా భర్తలు చేసేదానిని ప్రోత్స హించడమే కాకుండా ఇంకా లేనిపోనివి నేర్పేవాండ్లు అనేక మంది ఉన్నారు. కాబట్టి స్త్రీలు అయినమాత్రాన వాండ్లందరూ మంచివాండ్లు అని అనుకోడానికి వీలు లేదు. పొగాకు అనేది చిన్నచిన్న బిడ్డల దగ్గరనుంచి కూడా అనవసరంగా వాడుతూ వుంటారు. దానిని మనము ప్రోత్సహించవలసిన విషయము కాదు. కాబట్టి పొగాకును వాడుతున్న వాండ్ల మీద వేసేటట్లు యితే ఏమి నష్టములేదు. పసిబిడ్డలుసహా ఇటువంటి వాటికి అలవాటుపడి అసహ్యామైన అలవాట్లను తయారు చేసుకుంటున్నారు. అది ఒక ప్రాంతాన్ని బట్టి కాకుండా - కొంతమంది అనవచ్చును. 'మీరు West Godavari వాండ్లు, మేము గుంటూరువాండ్లము. మీరు మాపొగాకును మినహాయింపు చేయకపోతే మిమ్ములను support చేయమనే' ఉద్దేశముతో కాకుండా అది మంచా చెడ్డా అని ఆలోచించాలి. దేశానికి కావలసిన అక్కరలను మనము support చేయవలసిన

విషయం కాదా అని అనుకోవాలి. కాని ఇది వ్యక్తిగతంగా తీసుకోవలసిన అవసరంలేదా అని వర్తకులకు ఇది అవమానము అని అనుకుంటే అనుకోవచ్చును - ఇండ్లు తనిఖీ చేయడమనేది, సాధారణంగా ఒక officer కు గాని వర్తకునికిగాని ఒక వ్యక్తికిగాని ఒక పేరు ఉండనే ఉంటుంది. వాండ్లు బహుశా అలా చేసి ఉండరు. అలా చేసే మనిషి కాదు అంటే వాండ్ల జోలికే పోరు. ఆ అనుమానము రప్పించుకోకుండా చేసుకొనే బాధ్యత మనమీద వుంది. కాబట్టి ఒకవేళ అలాంటి వాండ్ల ఇండ్లు తనిఖీచేస్తే మాత్రము పెద్ద అవమానము ఏమీలేదు. పెద్ద మనుష్యులు అనుకొనేవాండ్లు యీ బియ్యము control రోజులలో ఎన్నెన్ని బస్తాలు ఇండ్లలో పెట్టుకొని యివ్వకుండా officers వచ్చేటప్పటికి ఎంతో గల్లంతులు చేసిన రోజులున్నాయి. కాబట్టి officers కు full powers యివ్వడము వల్ల ఏమీ నష్టం లేదు. కాని officers మాత్రము లంచగొండిగా తయారుకాకుండా వారిమీదకూడా మనము కొంచెము జాగ్రత్తగా దృష్టిపెట్టి సరిగా నడిపించుకున్నట్లయితే అనవసరంగా ఒకరిని బాధపెట్టకుండా గవర్నమెంటుకు రావలసిన డబ్బును తీసుకొస్తూ వారి విధులను నిర్వహించుకుంటే వారికి బాధ కలుగకుండా చేయడానికి వీలు వుంది. ఇపుడు arrest చేయడమనేది jail కు పంపడమనేది తీసివేయమంటున్నారు. ఏదో ద్రోహము చేస్తేనేకదా jail కు పంపడము. చేసినవాండ్లను ఎందుకు అరెస్టు చేయకూడదో నాకు అర్థము కావడములేదు. ఇదివరకు నేను ఎన్నో సార్లు అనుకున్నాను - ఎందుకు బిల్లు యివ్వరు? Sales-Tax evasion కా అని. మనలోకూడా కొంతమంది దానికి లోబడుతూ వుంటాము. ఏ 4 అణాలో, ఏ రూపాయకోసమో గవర్నమెంటుకు ద్రోహము చేయడానికి తయారౌతాము.

SRI T. JALAYYA :—అంటే వారు ప్రజా నాయకులు పెద్దవారు. అమ్మన్న రాజాగారంటే దేశమంతా తెలుసు. కనుక వాండ్లకు బిల్లు ఎందుకులే అని చెప్పారు తప్ప వేరే ఉద్దేశముతోటి కాదు.

SRIMATHI C. AMMANNARAJA :— తెలియని చోట్లకు వెళ్ళినపుడు చెప్పినవాండ్ల విషయము చెప్పుతున్నాను. అసలు అలవాటు వుంటేనేతప్ప అది జరుగదని నేను చెప్పుతున్నాను. కాబట్టి ఎవరి విధులనువారు సక్రమంగా నిర్వహించుకుంటూ వున్నట్లయితే ఎవరికీ బాధలేదు. లేనపుడు బాధపెట్టినట్లయితే ఆ భయము వల్లనైనా జాగ్రత్తగా వుంటారుకాబట్టి ఇవన్నీ విధులుగా చేయవలసి ఉన్నది. Painful it may be ఐనప్పటికికూడా చాలాఅవసరమైన విషయము. Evasion జరుగుతుంది. చాలామంది అన్యాయము చేస్తున్నారు. గవర్నమెంటుకు రావలసిన

SRIMATHI C. AMMANNARAJA :— అసలే నష్ట పోతున్నారు. బీద వాళ్ళు, గతి లేక వర్తకం చేసుకుంటున్నారు. ఇందులో బాగు పడ్డవాళ్లు చాలా తక్కువ మంది. Wholesalers కు లాభం ఉండవచ్చు. ప్రతి ఇంట్లోను ఎలుకలు యుంటూనే ఉన్నాయి. తెల్లవారే సరికి అన్ని పాడై పోతాయి. స్వంత సామానులు కాపాడుకోవడమే చాలా కష్టంగా వుంటోంది, నాటు పొగాకుమీద పన్ను వేయడం మంచి పని గాదని కొంతమంది అంటున్నారు. దీని వల్ల నిజంగా నష్టంలేదు. తప్పకుండా పన్ను వేయవలసిందే. ఇది దురలవాటు. దీనివల్ల ఆరోగ్యానికి నష్టమేకాని లాభంలేదు, ఇది వాడనందువల్ల మనిషి బాగు పడతాడు.

THE HON. Dr. B. GOPALA REDDI :— విశాఖపట్నంలో ఆడ వాళ్ళుకూడా పొగ త్రాగుతారు.

SRIMATHI C. AMMANNARAJA :— ప్రతిదానికి ఆడవాళ్ళు, ఆడ వాళ్ళని ఎందుకు అంటారో నాకు తెలియదు. ఆడవాళ్ళయినంతమాత్రాన వారిని నేను side చేస్తానని కాని, support చేస్తానని కాని, అనుకోనక్కరలేదు. ఎవరికైనా ఆరోగ్యము ఒకటే. మంచి మంచే, చెడ్డ చెడ్డే. ఇందాక సుబ్బారావుగారు చెప్పారు, ఎవరయినా అధికారి corrupt గా వుంటే వారి ఆడవాళ్ళలో లోపం ఉన్నదేమో అని. అందరికి ఆశలు పుట్టుతూ వుంటాయి, ఒకరిని చూచి ఒకరు ఎక్కువ డబ్బు సంపాదించుకుందామని. ఆడవాండ్లయినంత మాత్రాన అందరూ సన్మార్గులని అనడానికి వీలులేదు. సాధారణంగా భర్తలు చేసేదానిని ప్రోత్స హించడమే కాకుండా ఇంకా లేనిపోనివి నేర్పేవాండ్లు అనేకమంది ఉన్నారు. కాబట్టి స్త్రీలు అయినమాత్రాన వాండ్లందరూ మంచివాండ్లు అని అనుకోడానికి వీలు లేదు. పొగాకు అనేది చిన్నచిన్న బిడ్డల దగ్గరనుంచి కూడా అనవసరంగా వాడుతూ వుంటారు. దానిని మనము ప్రోత్సహించవలసిన విషయము కాదు. కాబట్టి పొగాకును వాడుతున్న వాండ్ల మీద వేసేటట్లయితే ఏమి నష్టములేదు. పసిబిడ్డలుసహా ఇటువంటి వాటికి అలవాటుపడి అసహ్యమైన అలవాట్లను తయారు చేసుకుంటున్నారు. అది ఒక ప్రాంతాన్ని బట్టి కాకుండా - కొంతమంది అనవచ్చును. 'మీరు West Godavari వాండ్లు, మేము గుంటూరువాండ్లము. మీరు మాపొగాకును మినహాయింపు చేయకపోతే మిమ్ములను support చేయమనే' ఉద్దేశముతో కాకుండా అది మంచా చెడ్డా అని ఆలోచించాలి. దేశానికి కావలసిన అక్కరలను మనము support చేయవలసిన

విషయం కాదా అని అనుకోవాలి. కాని ఇది వ్యక్తిగతంగా తీసుకోవలసిన అవసరంలేదా అని వర్తకులకు ఇది అవమానము అని అనుకుంటే అను కోవచ్చును - ఇండ్లు తనిఖీ చేయడమనేది, సాధారణంగా ఒక officer కు గాని వర్తకునికిగాని ఒక వ్యక్తికిగాని ఒక పేరు ఉండనే ఉంటుంది. వాండ్లు బహుశా అలా చేసి ఉండరు. ఆలా చేసే మనిషి కాదు అంటే వాండ్ల జోలికే పోరు. ఆ అను మానము రప్పించుకోకుండా చేసుకొనే బాధ్యత మనమీద వుంది. కాబట్టి ఒక వేళ ఆలాంటి వాండ్ల ఇండ్లు తనిఖీచేస్తే మాత్రము పెద్ద అవమానము ఏమీలేదు. పెద్ద మనుష్యులు అనుకొనేవాండ్లు యీ బియ్యము control రోజులలో ఎన్నెన్ని బస్తాలు ఇండ్లలో పెట్టుకొని యివ్వకుండా officers వచ్చేటప్పటికి ఎంతో గల్లంతులు చేసిన రోజులున్నాయి. కాబట్టి officers కు full powers యివ్వడము వల్ల ఏమీ నష్టం లేదు. కాని officers మాత్రము లంచగొండిగా తయారుకాకుండా వారిమీదకూడా మనము కొంచెము జాగ్రత్తగా దృష్టిపెట్టి సరిగా నడిపించుకున్నట్లయితే అనవ సరంగా ఒకరిని బాధపెట్టకుండా గవర్నమెంటుకు రావలసిన డబ్బును తీసుకొస్తూ వారి విధులను నిర్వహించుకుంటే వారికి బాధ కలుగకుండా చేయడానికి వీలు వుంది. ఇపుడు arrest చేయడమనేది jail కు పంపడమనేది తీసివేయమంటున్నారు. ఏదో ద్రోహము చేస్తేనేకదా jail కు పంపడము. చేసినవాండ్లను ఎందుకు అరెస్టు చేయకూడదో నాకు అర్థము కావడములేదు. ఇదివరకు నేను ఎన్నో సార్లు అను కున్నాను - ఎందుకు బిల్లు యివ్వరు? Sales-Tax evasion కా అని. మనలోకూడా కొంతమంది దానికి లోబడుతూ వుంటాము. ఏ 4 అణాలో, ఏ రూపాయకోసమో గవర్నమెంటుకు ద్రోహము చేయడానికి తయారౌతాము.

SRI T. JALAYYA :—అంటే వారు ప్రజా నాయకులు పెద్దవారు. అమ్మన్న రాజాగారంటే దేశమంతా తెలుసు. కనుక వాండ్లకు బిల్లు ఎందుకులే అని చెప్పారు తప్ప వేరే ఉద్దేశముతోటికాదు.

SRIMATHI C. AMMANNARAJA :— తెలియని చోట్లకు వెళ్ళి నపుడు చెప్పినవాండ్ల విషయము చెప్పుతున్నాను. అసలు అలవాటు వుంటేనేతప్ప అది జరుగదని నేను చెప్పుతున్నాను. కాబట్టి ఎవరి విధులనువారు సక్రమంగా నిర్వ హించుకుంటూ వున్నట్లయితే ఎవరికీ బాధలేదు. లేనపుడు బాధపెట్టినట్లయితే ఆ భయము వల్లనైనా జాగ్రత్తగా వుంటారుకాబట్టి ఇవన్నీ విధులుగా చేయవలసి ఉన్నది. Painful it may be ఐనప్పటికికూడా చాలాఅవసరమైన విషయము. Evasion జరుగుతుంది. చాలామంది అన్యాయము చేస్తున్నారు. గవర్నమెంటుకు రావలసిన

పట్టు రావడము లేదు. ఈవిధంగా చేస్తే బాగుంటుంది అనుకోబట్టే వారు ఆవిధంగా report లో చెప్పారు. ఆ విధంగా ఈ బిల్లులో పెట్టారు. Prohibition వున్నప్ప టికి కూడా చాలమందిని మనము పట్టుకోలేకుండావున్నాము. ఇపుడు పోలీసుకు వచ్చింది. దీనికి public co-operation లేదు. కాబట్టి ఇది జరిగేవిధంగా మనము అందరమూ తోడ్పడాలి కాని ఆ రక్షణలు కావాలి, ఈ రక్షణలు కావాలి మాకు అవమానంగా వుంటుందంటే లాభములేదు. న్యాయంగా వుండేవాండ్లకు అవ మానము లేదు. ఒకవేళ ఎవరైనా search చేసినప్పటికీ అవమానము లేదు. కాబట్టి దీనిని పూర్తిగా మనము బలపర్చాలని, చిన్నచిన్నవి మాత్రము తొలిగించాలని చెప్పారు, సాంబమూర్తిగారిని పంపిస్తాము. వారి సలహా తీసుకొంటామని. వారి సలహాప్రకారమే దీనిలో వ్రాశారు. వారు ఒప్పుకున్నదే. తప్పకుండా ఇప్పుడు చెప్పినట్లయితే మేముకూడా సంతోషిస్తాము. ఇంతటితో నేను విరమిస్తున్నాను.

SRI T. N. VENKATASUBBA REDDI:—I am very glad to commend this amendment of General Sales-Tax to this House for several reasons, the first being that it is going to give us the much needed revenue. More important than this is that the methods devised in this Bill are designed to make collection easy and convenient by reducing the points of collection; and thirdly, I would like to point out to the Hon. Members that some of the taxes or most of the taxes designed in this Bill, are designed in such a way that cottage industries like hand-pounding, jaggery-making and other things have been encouraged. This is a very important matter that will affect the welfare of the poor people in the rural areas.

You will notice that by the levy of the sales-tax on sugar and the absence of any like sales-tax on jaggery, there is a certain amount, even if it is small, of incentive to make jaggery and give a little profit to the cultivator of sugar-cane and producer of jaggery. In the same way, a material which will probably give more benefit to the people is rice where sales-tax has been levied for milled rice and has been exempted for hand-pound rice that is being used for consumption. These two things, are I feel sure, going to give a great deal of benefit to the rural areas and the small labourer or small consumer. Apart from this, the general suggestions that are involved in this Bill are going to give us a large income. At least, we anticipate a very large income which we need very badly. So, I am sure that so far as that is concerned, the entire House will unanimously agree with all the taxes proposed, even though I see there is a little opposition for onions and potatoes. I have not been able to understand the reasoning behind asking for the exemption of these two articles. We have tried to examine the question of

tobacco very carefully and I see no justification to exempt a material like tobacco when we have gone to the extent of taxing daily necessities like rice, cereals and every other things that are needed.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Tobacco is already heavily taxed.

SRI T. N. VENKATASUBBA REDDI :—I had almost forgotten to point out certain other aspects till Mr. Venkateswarlu reminded of that. You must remember that the Government of India has been able to levy a heavy excise duty of As. 12 per pound on Virginia tobacco and 4 annas per pound on country tobacco, for the simple reason that there was a considerable amount of profit in the cultivation of tobacco. That is the main reason why it has been possible for the Government of India to levy this tax. When this has been possible for the Government of India to tax it heavily, I cannot understand why the members of a State Assembly should object for a provincial tax on the same object. It is possible that if we increase the provincial tax, the Government of India will have to reduce their sales-tax, if such a point is raised. Whatever it is, tobacco is not an article, the cost of which will affect anybody. If a consumer desires to consume tobacco, he has got to pay little more than he is paying now. If you examine the tax structures of every other country, the taxes on articles like tobacco are much higher than what they are in this country and I cannot see any justification for exempting either country tobacco or any other tobacco from any tax. As far as the taxes are concerned, I have no doubt that the support of the House will be unanimous.

Coming to the penal provisions, I am constrained to point out, sir, that the tendency has been that we legislate for punishments far in excess of the offences. It may be argued that a large amount of money is involved. I would like to point out that in richer countries thousands of times more than the amounts involved in our State are involved in a wager. Human beings are the same all over the world, and in any place every profession, every walk of life consists of the same cross-section of humanity and as such, you will find good people, bad people and indifferent people in every walk and in every profession. So it is not as if this curruption or this evasion of tax is confined to one merchant class. It is there in agriculture class, official class, it is there in political class and in every class. Every profession and every walk of life has the cross-section of human beings. But then we have got to balance the punishments we levy on any offences that may be committed by the citizens. The Indian Penal Code has been provided after very careful consideration. It is not as if that our administrators who preceeded us

had not the powers to legislate to giving these excessive powers to the administrators. They thought that a certain offence should have a certain punishment, but I seem to feel Sir, that the powers asked for in the present Bill are not desirable for the object that they are sought to achieve, specially by virtue of the reason that the present proposals brought before this House are such that the opportunity for evasion is very little. If you compare it to what is possible under the present Act, if you analise it, you will find that the possibilities of evasion are very few, but I do agree that there are going to be evasions and it will also be a considerable amount. I do not deny that at all. But I only submit that it may not be right or in the interests of the people to give excessive punishment either in this legislation or in any other legislation. I very humbly submit to the Government that they may reconsider this aspect of the Bill which I commend to the House in general. Thank you, Sir.

SRI S. RANGANATHA MUDALIAR:—Mr. Deputy Speaker! Sir, I agree fully with the observations made by the Hon. Speaker before me. But what struck me extraordinary was the mild tone he adopted in respect of the penal clauses that are sought to be enforced under this amendment. As far as I am able to see, the penal clauses have no reference to any particular community, because it is not any particular community, that is engaging itself in trade. All communities are trading. They are traders of various kinds and it is not directed against any one particular community, and there is absolutely no reason why any particular community should feel that they are going to be dishonoured by these penal measures. It is a truism to say that whoever contravenes law are to be punished severely. Social conditions, or status or official position are not respected by law; and we have known cases of men who occupied very high positions in life have been brought before the court like ordinary offenders and being dealt with. On such occasions, no one raised their voice of protest saying that the men highly placed when they are charged before courts should be treated differently from others. My grievance is that the penal provisions are not more stiff. That is my grievance. Mr. Venkata Subba Reddi feels that there will be no evasion. Knowing human nature to be what it is, where a law is promulgated by the State, even before the law comes into effect, measures of evasion are already devised. It will be too much charity on any one's part to say that because the chances of evasion are less under this piece of legislation, the penal clauses must be made less severe. Therefore I would submit that in regard to traders particularly, they are very very careful in regard to methods of evasion. It is very difficult to detect also and

where offences are more difficult of detection and when they are detected, it stands to reason that there must be severe punishment. So I would commend to the House that the amended clauses as they stand do stand and I whole-heartedly agree with the amendment.

As regards exemption sought in respect of onions and potatoes, I was struct with wonder. The other day I saw a dozen of onion and potato merchants in the house of the Hon. the Chief Minister coming in a deputation. Each one of them was a man of ample dimensions. Not one lean man was found in that company. That is a reflection of the enormous profits that those people must have been earning in that trade. There is absolutely no reason why we must show any concession or any charity for those people. Therefore it is very necessary that those articles also must be taxed. I request the Government to see if there are any articles that have escaped their notice and if any article escaped their notice further amendments may be brought, because all of us are agreed in the fact that the finances of our State are very poor and it is the duty of every one of us to see that the financial condition improves Thank you, Sir.

SRI T. G. THIMMAYYA SETTI :— అధ్యక్షా ! మన ప్రభుత్వం తరపున Sales-Tax Committee వారు చాలా ప్రయాసపడి ఒక పెద్ద గ్రంథాన్ని మనకు సమర్పించారు. వారు అన్నివిధాలా అన్ని aspects ను examine చేసి కొన్ని వందల మందిని enquire చేసి యీ గ్రంథాన్ని బయటవేసినారు. ఇది చాలా ప్రశంసనీయమైన విషయం. అయితే యిందులో శిక్షవిషయంలో కానివ్వండి, Officers కు యిచ్చే powers ఎక్కువ వున్నాయి. ఇతర States లో వుండే powers కన్న యిప్పుడు దీనివల్ల సంక్రమించే అధికారం చాలా ఎక్కువని తోస్తున్నది, ఏ States లో నయినా evasion వుంటుంది. అదే ప్రకారం యిక్కడ కూడా evasion వుండవచ్చు. లేదని చెప్పడానికి వీలులేదు. పొరపాట్లు ఉంటాయి. ఐతే దానికి ముఖ్యకారణం లంచగొండి officers వారిని attract చేస్తున్నారు. Officers లంచం తీసుకోకుండా వుంటే యిచ్చేవాడు ఉండడు. భయపడతాడు. లంచం యివ్వాలంటే officer తీసుకుంటాడా లేదా అని యోచన చేసిన తరువాత direct గానో indirect గానో approach చేస్తారు గాని direct గా పోయి వేయి రూపాయలు యిస్తాం విడిచిపెట్టు అని ఎవరూ అడగరు. అట్లాంటప్పుడు ఇంటిని చక్కబెట్టి బయట చక్కబెట్టాలనే రీతిగా మన officers మీద ఎక్కువ control వుంటే వారు

13

న్యాయంగా, corruption లేకుండా వ్యవహరిస్తే శిక్ష యింక అవసరం లేదు. ఉండకుండా, అట్లా ఉండేటప్పుడు అది ఎట్లా సాధ్యం కాదో ఇది కూడా అట్లా సాధ్యంకాని పనిగా వుంటుంది. అందువల్ల సామరస్యంగా పోవడం చాలా న్యాయంకూడా. దాంట్లో యింటిని search చేసే విషయంలో యింట్లో దేముడు పూజ గాని, యింకేమన్నా గాని చేస్తూంటాడు.

THE HON. SRI D. SANJIVAYYA :— పూజగాని ఇంకేమయినా అంటే ?

SRI THIMMAYYA SETTI :— భోంచేస్తుంటాడు. పూజ చేస్తుంటాడు. అయితే దానిని మన మంత్రిగారే ప్రక్కన వ్యాపారం ఎక్కడ వున్నదో అక్కడ మాత్రం search చేయుటకు అధికారం ఇస్తాం అని వీటి విషయంలో accounts వుంటే దానికి sub-magistrate దగ్గర search warrant పుచ్చుకుని వారు search చేసేదానికి అధికారం ఇచ్చినట్టు మేమంతా చెప్పినతరువాత ఒప్పుకున్నందుకు అభినందిస్తున్నాను. అట్లా వుండేటప్పుడు వ్యాపారం అంతా కామధేనువు వంటిది. కల్పతరువు వంటిది అని ప్రభుత్వం గుర్తించింది. ప్రజలు గుర్తించారు. అయితే అటువంటి కామధేనువును మనం మొదలంటా నరికేస్తే ప్రభుత్వానికి ఆదాయం కాని, ప్రజలకు సౌకర్యం కాని కలగడంలేదు. అట్లాంటప్పుడు దానిని మనం పొర పాటు లేకుండా చేసుకోవడం మన ధర్మంగా వుంటుంది. మన Deputy Speaker గారు వైశ్యో విశ్వాస ఘాతకః అన్నారు. వైశ్యులంటే వైశ్యజాతి కాదనుకొంటాను. Business community అనుకొంటాను. అట్లా అంటే సరిగా ఉంటుందిగాని బ్రాహ్మణో మమ దేవతా అనే బదులు బ్రాహ్మణో యమదేవతా అని చెబితే ఎట్లా వుంటుందో !

Mr. DEPUTY SPEAKER :— బ్రాహ్మణులు, రెడ్లు కూడా వ్యాపారం చేసేవారు వైశ్యులలో చేరినారన్నాను.

SRI T. G. THIMMAYYA SETTI :— Then it is all right, Sir. **Bussiness Community** ఒక జాతివారు కారు. వెనుకటి కాలం ఇప్పుడు మారి పోయింది. ఆ పద్ధతులే మారి పోయినవి. వైశ్యులున్నారు, రెడ్లున్నారు, బ్రాహ్మణులున్నారు. అన్ని తెగలు వున్నప్పుడు యీ business community అవడం బాగుంటుంది గాని 'వైశ్యో విశ్వాస ఘాతకః' అనడం బాగుండదు అని యింకో తూరి అంటున్నాను. ఐతే శిక్ష విషయంలో వాడు పొరపాటు చేసివుంటే

6 నెలలు శిక్ష, ఒక సంవత్సరం శిక్ష విధించడం చాలా గొప్ప శిక్ష అనిపిస్తున్నది. పెద్ద పెద్ద ఖూనీలు చేసినప్పటికీ కూడా తప్పించుకొని పోయి శిక్ష గాని, జరిమానా గాని లేకుండా పోయినప్పుడు ఇది after all a little income to the State దానికిగాను వీడిని అంత శిక్ష పాలు చేయడం అది చాలా గొప్ప కష్టం అనిపిస్తుంది business community కి. అందువల్ల శిక్షాస్మృతిని వినియోగించకుండా tax-penalty మాత్రం ఎక్కువవేసి కాదంటే first warning, second warning ఇచ్చి అప్పుడు శిక్ష విధిస్తే బాగుంటుందిగాని ఒక తూరి శిక్ష విధించడం చాలా

SRI PILLALAMARRI VENKATESWARLU :— అంటే ఒక తడవ ఎగకొట్టితే first warning, రెండవ తడవ ఎగకొట్టితే రెండవ warning అట్లా యివ్వాలనా మీ ఉద్దేశం ?

SRI T. G. THIMMAYYA SETTI :—కొంచెం time allow చేసినట్టు ఉంటుంది. వానికే బుద్ధి వస్తుంది. బుద్ధి లేనప్పుడు పొరపాటు చేస్తే తప్పక అనుభవించవలసినదే, ఇదే ప్రకారంగా ఇదికూడా సవరణచేస్తేనే బాగుంటుందని మనవిచేస్తున్నాను. బంగారంమీద tax మొదట నూటికి 0-4-0 ఉండేదానిని పెంచేస్తున్నారు, దీనిమూలంగా. ఇదివరలోనే బంగారం tax 100 రూపాయలకు 0-4-0 వుండేటప్పుడే చాలా ఆదాయం తగ్గుతూవున్నదని దానిలో అవినీతి ఎక్కువ వున్నదని ప్రభుత్వానికి తెలుసును. దానికి కారణం ముఖ్యంగా తులం బంగారంమీదే 0-2-0 వరకు పడినప్పుడు 0-8-0 tax అయితే కొంత చూపేది చూపకుండా పోయేది. ఇంకా అదృశ్యమవుతుంది. Tax తగ్గిపోతుంది. వచ్చే లాభం attraction కన్న tax-evasion ఎక్కువ కావడానికి అవకాశం వుంటుంది.

THE HON. SRI D. SANJIVAYYA :— Tax-evasion ఎక్కువవుతుందని మీరే ఒప్పుకున్నారు. ఆ tax-evasion ను అరికట్టడానికే యీ powers.

SRI T. G. THIMMAYYA SETTI :—ఆ powers వద్దనలేదు. కాని యిచ్చేవాళ్ళకు అధికారాలు యివ్వాలిగాని చిన్న ఉద్యోగుల చేతుల్లో పెద్ద powers యివ్వడంవల్ల వారు యీ సాకు పెట్టుకొని దానిమీద అనేక వేల రూపాయలు సంపాదించడం జరుగుతుంది. కనుక సక్రమమైన వారికిస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. ఇప్పుడు చూసుకుంటే prohibition ద్వారా నీరా society లను ఏర్పాటుచేసినారు. నీరా కల్లుగా మారిపోతూందిగాని సక్రమంగా వున్నట్లు కనిపించడంలేదు. అటువంటప్పుడు చెట్టుకొక రూపాయి చొప్పున tax వేస్తే

Sri A. Venkataramaraju] [21st August 1956

ఏగవేయడమనేది, రెండు అక్కౌంటులు లేని వ్యాపారం జరుగు ఏ చిన్న షాపు కూడా లేదనునది చాలా స్పష్టమైన విషయం. ఒకటి tax account. ఇంకొకటి tax లేని account. అందుకుగాను అసలీ సమస్య మీద నిర్బంధ స్వరూపాన్ని తీసుకొనక పోయినట్లయితే మనం దాని నేవిధంగాను control చేయలేము అనే నా అభిప్రాయం. అయితే జాలయ్యగారు "డబ్బు రూపంలో ఈ శిక్షను వేస్తే ఇల్లు, ఒళ్లు అంతా గుల్లయి పోతుం"దని భయపడి మానేస్తాడు కాబట్టి ఈ జైలు అనే దానితోనే దీనిని మనం control చేయలేము అని చెపుతారు. నేను దానికి పూర్తిగా వ్యతిరేకుణ్ణి. అసలు ఏదైనా control చేస్తే ఇదే చేయాలి తప్ప డబ్బు అసలు ఎట్టి పరిస్థితులలోను control చేయదు. ఇరవై వేల రూపాయలకు తక్కువగా జుల్మానా వేయడానికి limit పెట్టినప్పటికీ దీనిని control చేయడం సాధ్యం కాదని నా అభిప్రాయం. ఎందుకు అని అడిగితే డబ్బును ఆర్జించడం బాగా తెలిసిన వ్యాపారస్థులు డబ్బును ఎప్పుడూ లెక్క చేయరు. ఉదాహరణకి ఇప్పుడు ఈ సారాయి దుకాణాల వ్యవహారాన్ని చాలా గ్రామాలలో చూస్తున్నాం. కేసులు చాలా తక్కువగా పట్టుకొన్నప్పటికీ వాడికి జుల్మానా అంటే మంచినీళ్లప్రాయం అన్న మాట. ఒక అయిదువందల రూపాయలను fine వేశారంటే బయట పడిపోతాడు. Department వారు తీసుకు వెళ్ళి నీవు fine కు ఒప్పుకో, defence పెట్టుకోవద్దంటే fine ను వేయిస్తానని వీడు హామీ ఇస్తే వాడు defence పెట్టడం లేదు. అంటే ఏమిటి? మళ్లా ఒక నెల రోజులు దొరక్కుండా ఉంటే ఇచ్చిన దానిని సులభంగా recovery చేస్తాడు. అందుచేత ఆ రకమైన విశాలమైనటువంటి ధైర్యం డబ్బే గనుక ఇక్కడ పెట్టించినట్లయితే అలాగే ఉంటుంది. అసలు శిక్ష అనే దానిని పెట్టక పోయినట్లయితే ఎట్టి పరిస్థితులలోను ఇది control కాదు అనేది నా దృఢమైన విశ్వాసం. ఇక godowns కు సంబంధించిన విషయం. సరకులు ఎక్కడ ఉన్నాయో, సరకులను search చేసే విషయంలో కూడా కొన్ని సూచనలు వచ్చినవి. ఈ విషయంలో ఏమి జరుగుతుంది? ఏమిటి చెప్పారు? తిమ్మయ్య శెట్టిగారు ఏదో పూజా పునస్కారములు చేసుకొనే దానిని ఆలోచించమన్నారు. సరే నమకోండి. అయితే ఇప్పుడు గ్రామాల్లో ఉన్నటువంటి godowns ను తీసుకొంటే, అసలు ఎక్కడ వర్తకం జరుగుతున్నదో, పబ్లికుగా బోర్డు కట్టిన చోట stocks ఉండవు. ఉన్న stocks ఏదో నామినల్‌గానే ఉంటవి. స్టాకు ఇంటి దగ్గరనే ఉంటుంది. అందుచేత కొట్టులో మనకు సరుకులేదొరకవు. Account లేని మొత్తం సరుకంతాకూడా ఇంటిదగ్గరనే వుంటుంది. అందుచేత అసలీ godowns ను search చేసేవిషయంలో చాలా నిశితమైన వైఖరిని తీసుకోక పోయినెట్లయితే, ఎంతసరుకు turn over అవుతుందో తెలియనటువంటి పరిస్థితులు ఉన్నవి. అందుచేతనే మనకు

ఇప్పుడు వారు చెప్పారు, 540 కోట్ల రూపాయలు వరకు రమారమి, మొత్తం మన state లో యీ Business turn over అంతాకూడా జరుగబడుతున్నది. అందులో రమారమి 154 కోట్ల రూపాయలు ఒక బియ్యంమీదనే జరుగుతుందని కూడా మన జాలయ్యగారు చెప్పారు. అయితే లెక్కల్లో sales-tax కట్టాల్సి వచ్చేసరికి ఎన్నికోట్ల రూపాయలమీద ఈవేళ మనకు tax వస్తూంది అంటే, ఇందులో ¼ కూడా అంటే జరుగుతూన్న turn-over లో రావటం జరగడంలేదు అనే సాధారణంగా చెప్పుకొనేటటువంటి అభిప్రాయం. అందుకని ఈ go downs search విషయంలోకూడా మనము నిశితమైన వైఖరిని అవలంబించక పోయినట్లయితే ఈ సమస్యను మనం control చేయలేము అనే నా అభిప్రాయం. అసలు దీన్ని అరికట్టడానికి మనం చేస్తున్న సహాయం ఏమిటి, మనం చేస్తున్నటువంటి దోహదం ఏమిటి, మనం ఏ పద్ధతులను అవలంబిస్తే ప్రభుత్వానికి పన్ను వచ్చేటట్లుగా తోడ్పడగల్గుతాం, అయితే ఇక్కడ Department కు సంబంధించిన విషయాన్నికూడా మంత్రిగారి దృష్టికి తీసుకొనిరావాలి. ఉదాహరణకు, మన వైపునుంచి ప్రోత్సాహం ఇచ్చి ఎక్కడ ఈ అరాచకం జరుగుతోందో, ఎక్కడ ఈ double account వ్యాపారం జరుగుతోందో దీనిని అంతనుకూడా తెలియజేస్తే వాడు రాజీలు పోయేవరకు, అంటే మాకు సంబంధించినంతవరకు తాలూకా centre కు పోయేసరికి మాఫీ చేసేటటువంటి పరిస్థితులలో అవిశ్వాసం చాలా ఎక్కువ ఉండేటటువంటి మనం వీధినబడి దీన్ని తెలియజేసేవరకు, ఇవ్వడంతప్పితే కొనవరకూ పోయి, punish చేసేవరకు, ఈ కేసు బ్రతుకడంలేదు. ఆ రకమైనటువంటి agreement form లో Department కు, వ్యాపారస్థులకూ మధ్యన ఒక నిర్దిష్టమైనటువంటి system of percentage ఉన్నదన్నమాట. ఏ percentage లో సర్దుబాటు చేసుకోవాలన్నది కూడా వాళ్లకు లోపాయికారిగా, శాసనాలు తయారైన పరిస్థితులు ఈ వేళ ఉన్నవి. కాబట్టి తోడ్పాటు ఇవ్వాలని conscience ఉన్నవారు ఎవరూకూడా, కేసు బ్రతుకుతుందనే విశ్వాసంలేక ఇవ్వలేక పోతున్నారు. అందుచేత మనం తీసుకొనే నిర్దిష్టమైన వైఖరివల్ల తోడ్పాటు ఇచ్చే వారికికూడా ఒకరకమైన విశ్వాసం కల్గుతుంది. అట్లా కలిగేటట్లు చేయాలని నా అభిప్రాయం. ఆఖరుగా departments లో direct గా తాలూకా Head Quarters లో ఒక tax officer ఉంటాడు. వాడు అదిగో కదిలాడు అనేటప్పటికి సాధారణంగా జరుగుతూండేదేమిటంటే, వాడిదగ్గర ఉండే బంట్రోతు, ఇదిగో ఈ వేళ ఫలా[illegible] centre కు వెళ్లుతాడనే information ను ఇచ్చేస్తున్నాడు. రేపు ఆయన ప్రో[illegible] వేసుకొనేసరికి, ఈవేళ అన్నీ ready అవుతాయి. అన్ని దుకాణాలలోకూ[illegible] private accounts ఇంటికి వెళ్లిపోతాయి. Public accounts మాత్రమే అ

ఉంటాయి. అందుకని దీన్ని మనం అమలులోనికి తీసుకొనేవరకు, ఎక్కడ Head-quarters ఉంటుందో తెలియనటువంటి ఒక C. I. D. డిపార్టుమెంటును, ఇటు officials యొక్క work నూ వర్తకుల నడకనూ పరిశీలించి ఒక నిశితమైనటువంటి చర్యను తీసుకొని - శాశ్వతంగా ఉండాలని నా అభిప్రాయం కాదు. కొంతకాలం - ఆ రకంగా direct గా వర్తకులతోటి dealings లేని ఒక Department ను మనం వేసి దీనిని పరిశీలనలో పెట్టుకోవాలి. తద్వారా జాలయ్యగారు చెప్పిన విధంగా department లోని currupt officers ను పట్టుకోవడాన్కి కొంతవరకు తోడ్పడు తుంది. అలాగే ఈవేళ tax విషయంలో జరిగేటటువంటి లోటును కూడా మనం భర్తీచేయడానికి అవకాశం ఉంటుందని కోరుతూ, ఇంతటితో సెలవు తీసు కొంటున్నాను.

SRI S. K. V. KRISHNAVATHARAM :— అధ్యక్షా! అధ్యక్షుల వారు వారి స్థానంలోకి రావడంవలన నాకు కొన్ని చిక్కులు తగ్గినాయి. ఉపా ధ్యక్షులవారు ఆ స్థానంలో వుండగా నన్ను మాట్లాడమంటారేమోనని భయ పడ్డాను. ఎందుచేతనంటే మన ఎదుటనే ఉపాధ్యక్షులవారు వర్తకుల విషయమై తీవ్రంగా మాట్లాడారు. ఒక Prosecutor Judge గారు అయినట్లు వీరు అధ్యక్ష స్థానంలోకి వచ్చారు. వారి ఎదురుగుండా నేను మాట్లాడవలసి వస్తుందేమోనని సంకోచించాను.

మన దేశంలో ఇప్పుడు ఎంత ముఖ్యమో వ్యాపారంకూడ అంత ముఖ్యమే. ప్రతీ దేశంయొక్క ఆర్థిక స్తోమత వ్యాపారంమీదనే ఆధారపడి వుంటుంది. వ్యాపారంవల్ల మనకు రావలసిన tax ను జాగ్రతగా రాబట్టుకోవాలి. ఈ Department లో "కంచే చేను మేస్తోంది" అన్నట్లుగా వుంది. ఈ Department లో అన్ని డిపార్టుమెంటులనుండి వచ్చిన ఉద్యోగస్థులను నియ మిస్తున్నారు: ఏ Department లోనైనా retrenchment వచ్చినవారిని, Prohibition Department వారిని తీసుకువచ్చి ఈ Department లో వేస్తున్నారు. అందువల్ల ఈ Department లో ఒక discipline లేకపోవుటకు కారణం అయింది.

THE HON. SRI D. SANJIVAYYA :— ఇతర Departments లోని మంచివారిని తీసుకువచ్చి ఈ Department లో నియమిస్తున్నారు.

SRI S. K. V. KRISHNAVATHARAM :— మంచివారినికాదు, ఏ department లో నైనా retrenchment వస్తే ఇందులో వేస్తున్నారు. ఇది ముఖ్యమైన department కనుక ఇందులోని Personnel ను special service

క్రింద treat చేసి జాగ్రత్తగా build up చేయవలసిందిగా ప్రభుత్వానికి సలహా యిస్తున్నాను. ఈ బిల్లులోని Provisions ను గురించి క్లాజువారీ చర్చ వచ్చినపుడు వివరంగా మాట్లాడుటకు అవకాశం వుంటుంది. ఇండ్లను సోదా చేయడం విషయంలో amendment తీసుకురావడం ముదావహం. Residential Quarters ను search చేసేముందు Magistrate యొక్క search warrant ను తీసుకోవాలనడంవల్ల ఇందులోవున్న కఠినత్వాన్ని తొలగించడం జరుగుతుంది. Income-tax విషయంలో పెద్ద fraud జరుగుతోంది. మనకు తెలియకుండానే మన పేర 10 వేల రూపాయలు జమకట్టడం జరుగుతుంది (నవ్వులు).

అనేక సంవత్సరాలనుంచి ఆ department తో సరైన supervision చేసి rules ను కట్టుదిట్టంగా అమలుచేయడంవలన frauds నన్నింటినీ detect చేయడం జరుగుతోంది. చాలా మందికి heavy penal assessment పడుటవలన fraud తగ్గుటకు అవకాశం వుంది. ఇప్పుడు ఈ department ను మంచి స్థితికి తీసుకు వచ్చినతరువాత మిగిలిన provisions ను గురించి ఆలోచించాలి. ప్రస్తుత పరిస్థితిలో ఎంత కఠినమైన clauses పెట్టినప్పటికీ corruption కు అవకాశం వుంటుందని మనవి చేస్తూ నేను విరమిస్తున్నాను.

SRI K. APPA RAO :— అధ్యక్షా! పన్నుల విచారణ సంఘంవారు Sales tax విషయమై సమగ్రంగా దర్యాప్తుచేసి పన్నుల ఎగవేత విషయంలోనూ, ఆదాయాన్ని అభివృద్ధి చేయడం విషయంలోనూ ఈ శాఖలో పరిపాలన సక్రమంగా జరిపించే విషయంలోనూ చర్చలు జరిపి నిర్ణయాలకు వచ్చారు. కొన్ని వస్తువులమీద single point పన్నును అమలు జరపడంలోనూ, administrative measures tighten చేయడంలోనూ ప్రభుత్వంవారు కొన్ని మార్పులు చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. ఇంకా ఈ బిల్లులో చాలా విషయములు చేర్చాలి. ఈ బిల్లును తొందరగా ప్రవేశపెట్టవలసి వచ్చుటవలన అవన్నీ అమలుజరుపుట లేదనుకొంటాను. ఆ విషయాలన్నింటినీ మనం కూలంకషంగా చర్చించినపిమ్మట అమలు చేసినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని మనవి చేస్తున్నాను. అనేక రోజులు వర్తక సంఘాలవిషయమై చర్చించాము. కాని ఈ బిల్లులో వర్తక సంఘాల విషయమై ఏవిధంగానూ ప్రస్తావించకపోవడం విచారకరం. సంఘాలు నిర్దుష్టంగాపనిచేసే చోట్ల ఎంత ఎక్కువ ఆదాయం పెరుగుటకు వీలుంటుందనే విషయాన్ని చర్చించాము.

Sri K. Appa Rao] [21st August 1956

ఈ కిరాణా వర్తక సంఘాలు భీమవరంలో ఒకటి, కైకలూరులో ఒకటి వున్నాయి. ఇవి చాలా నిర్దుష్టంగా పనిచేసి అక్కడి ఆదాయాన్ని అభివృద్ధి చేశాయని ప్రభుత్వంవారి అంచనాప్రకారం తెలుస్తోంది. ఈ రెండు సంఘాలను గురించి కమిటీ రిపోర్టులో వ్రాసిన విషయమును సభవారికి తెలియచేయకపోతే నేను నావిధిని సక్రమంగా నెరవేర్చుటలేదేమో అనుకుంటాను.

"The Committee desires to mention in this connection two Merchants' Associations in this State which have been pioneers in this direction viz., The Kirana Merchants' Association of Bhimavaram in West Godavari District and the Kirana Merchants' Association of Kaikalur in Kistna District. These Associations have been working zealously to improve business standards and reduce unwealthy practices in the trade in their areas in consequence of which there has been a four-fold increase in revenue under sales-tax in their respective areas." అని ఉంది.

ధరలు హెచ్చిన రోజులలో అందరూ బాగా వ్యాపారం చేసిన రోజులలోకంటె ఈనాడు ఈ సంఘాలలో 4 రెట్లు ఆదాయం పెరిగిందంటే రాష్ట్రవ్యాప్తంగా ఎంత పన్నుల ఎగవేత వుందో సభవారు గుర్తించాలని మనవి చేస్తున్నాను. ప్రతి సరుకుయొక్క అమ్మకం, కొనుగోలు సరిగా జమా ఖర్చు అవుతోందా? లేదా అనేది ఈ సంఘపెద్దలు దర్యాప్తు చేస్తుంటారు. ప్రతి బండిమీదనుంచి, లారీల నుంచి దిగుమతి చేయబడే సరుకును register లో వ్రాసి వర్తకులు జమా ఖర్చులు వ్రాస్తున్నారా; అని counter check చేయడం, ప్రభుత్వోద్యోగుల తనిఖీలకు ముందుగానే సంఘ పెద్దలు పోయి తనిఖీ చేయడం, ప్రభుత్వోద్యోగులకు ఈ విషయమై ఏమీ పనిలేకుండా చేయడం, ఎవరైనా తప్పుడు లెక్కలు వ్రాస్తూంటే వారికి జరిమానా విధించడం మున్నగునవి చేస్తారు.

ఈ రెండు సంఘాలు చాలా నిర్దుష్టంగా, సక్రమంగా పని చేస్తున్నాయని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఈ విజయం కమిటీవారు గుర్తించారు. ప్రభుత్వాధికారులు యిళ్ళను సోదా చేసేటప్పుడు ఇట్టి సంఘాల ప్రతినిధులను దగ్గరపెట్టుకుంటే బాగుంటుందనే నిర్ణయానికి వచ్చాము. ఇట్లా అయినప్పటికీ ఎవరైనా ఉద్యోగులు అక్రమంగా ప్రవర్తిస్తుంటే ఏమి చేయాలనే ప్రశ్నకూడా వచ్చింది. ఇట్టి సందర్భంలో ఒక గ్రామ పెద్ద, ఒక సంఘ పెద్ద, ఒక ప్రభుత్వాధికారి ముగ్గురూ కలిసి ఒక tribunal గా ఏర్పడి ఆ కేసును విచారణ చేయుటకు అవకాశం వుండాలనే నిర్ణయానికి వచ్చాము. సోదాలకు C. T. O. లే అక్కరలేదు. ఈ C. T. O. లు Dy. Commissioners వచ్చి పరిశీలించేలోపల duplicate

accounts దాచేస్తారు. మా సంఘపెద్ద ఒకరు వుంటారు కాబట్టి ఒక Senior Deputy commercial-tax officer వుంటే సరిపోతారు. సాధారణంగా shops లో duplicate accounts వుండవు. ఇది ఎక్కడో చెడు అలవాట్లుగల వర్తకుల విషయంగాని, మంచి వర్తకులకు సంబంధించిన విషయం కానేకాదు.

దీనివల్ల వర్తకులందరూ duplicate accounts తయారు చేస్తారనుకోవడం న్యాయం కాదు. చెడ్డ వర్తకులను దృష్టిలో పెట్టుకొనే వారిని శిక్షించాలనే సిఫార్సు చేశాము. ఒక అనధికారిని దగ్గర పెట్టుకొని ఇండ్లను సోదా చేయుటలో ప్రభుత్వాని కనేకసాధకబాధకాలుండవచ్చును. అయినప్పటికీ ఈ విధంగా వుండుటవలన ప్రజలలో అలజడి ఏర్పడకుండా వుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER :—ఈ search చేసేటప్పుడు అనధికారులను, పెద్ద మనుషులను దగ్గర పెట్టుకోవాలని వుంది. అదే దానికికూడా apply అవుతుంది.

SRI K. APPA RAO :—Magistrate warrant విషయంలో ఒక amendment వచ్చింది. కాని warrant వచ్చే లోపున పుస్తకాలు ఎక్కడో దాచేస్తారేమో అనేవిషయంకూడా ఆలోచించాలి. ఆదాయాన్నిఅభివృద్ధి చేయుటకు imprisonment లేకుండా వుంటేనే బాగుంటుందని మేము ఒక stage లో అభిప్రాయపడినాము. సభ్యులంతా తీవ్రంగా చర్చించుకున్న మీదటనే మేము ఈ ఏకాభిప్రాయానికి వచ్చాము.

ప్రథమంలో వ్యాపారస్తులు తప్పు చేస్తే heavy penalties వేయవచ్చును. ఆ తప్పే మళ్ళీ చేసినట్లయితే wilful గా చేస్తున్నాడు గనుక దానికి జైలుశిక్ష వేయవచ్చు. ఆ విధంగా Committee report లో కూడా ఉన్నది. ప్రతి అంశము ఎంతో కూలంకషంగా ఆలోచించాము. ప్రభుత్వమువారికి అనేక సాధక బాధకాలు ఉంటాయి. అందువలన ఇవన్నీ అమలు జరపడం కష్టంకావచ్చును.

ఇక exemptions గురించి మనవిచేస్తాను. Handloom goods విషయంలో exempt చేయాలని కోరాము. Handloom goods పెద్దపెద్ద shop లలో మాత్రమే అమ్ముతారని అనుకోనవసరంలేదు. 2, 3 వేల రూపాయల పెట్టుబడి పెట్టుకొనేటటువంటి చిల్లరవర్తకులు మిల్లు సరకులతోపాటు handloom goods కూడా అమ్ముతారు. ఈ వర్తకులు ప్రతి ఊళ్లోను ఉన్నారు. ప్రత్యేకంగా handloom goods అమ్మేటటువంటి వర్తకునికి పన్ను చెల్లించవలసిన అవసరంలేదు. మిల్లు సరుకులతోపాటు handloom goods కూడా అమ్మేవాళ్లు పన్ను చెల్లించవలసి వస్తున్నది. Handloom goods dealer పంచలచాపు 10 రూ॥లకు అమ్మితే,

Sri K. Appa Rao] [21st August 1956

దాలిచే మామూలు వర్తకుడు రు. 10-2-0 కు అమ్మవలసి వస్తోంది. అటువంటప్పుడు సహజంగా తక్కువధరకు అమ్మేచోటనే కొనుక్కోవడానికి ఆస్కారం ఉంటుంది. ఒకే రకమైనటువంటి వస్తువుపై ఇటువంటి వ్యత్యాసాన్ని పెట్టడం బాగుండలేదు. 3 కోట్ల ఆదాయం, 6 కోట్లు అవడానికి సావకాశం ఉన్నపుడు ఏవో కొన్నిటికైన మినహాయింపు చేస్తే ఫరవాలేదని మేము అనుకొన్నాము.

Onions, potatoes నెలలతరబడి నిలవ ఉండవచ్చు. బెండకాయ, బీరకాయ మొదలైన కాయగూరలు రోజులు నిలవ ఉండవచ్చు. కాని అవి కూరగాయల జాతికి చెందినవని, కూరగాయలతో కలిపి వండుకొనేవి గనుక వాటిని పన్ను నుంచి మినహాయించాలని ఇతర రాష్ట్రాలలో కూడా కొన్నిచోట్ల మినహాయించారని, అవన్నీ దృష్టిలో పెట్టుకొనే ఈ సిఫార్సు చేయడం జరిగింది.

Raw tobacco విషయంకూడా చాల సుదీర్ఘంగా చర్చించుకొన్నాము. అన్నిటిలో దాదాపు ఏకీభావానికి వచ్చాము కాని ఈ raw tobacco విషయంలో ఏకీభావానికి రాలేక పోవడం తటస్థించింది. Raw tobacco poor man's luxury అని అందరు ఒప్పుకొన్నారు. Poor man's necessity అయిన కూడు గుడ్డ మీద పన్ను ఉన్నప్పుడు poor man's luxury మీద ఉండడంలో నష్టం ఏమిలేదు. రాష్ట్రంలో ఉన్న లోటు పరిస్థితులనుబట్టి, ఎక్కువగా ఆదాయం వచ్చే item కాబట్టి ఒప్పుకుంటేనే బాగుంటుంది. రాగులు జొన్నలు మొదలగు అతివృష్టికి అనావృష్టికి లోనైన మెరక పంటలమీద, కూరగాయలు ఎండు చేపలు మొదలైన వాటి మీద పన్ను మినహాయించి tobacco మీద accept చేయడానికి కూలంకషంగా చర్చించి అది కూడా ఒక నిర్ణయానికి వచ్చాము. ఈ సందర్భములో బహుశా యింకో బిల్లు వస్తుందని నేను ఆశిస్తున్నాను. వర్తక సంఘాల విషయమై ఒక చిన్న మనవి చేస్తున్నాను. నిర్దుష్టంగా పని చేసే టటువంటి వర్తక సంఘాలకు Government వారిచేత cash books ఇప్పించడంలో మనం సహాయపడవచ్చునేమో కూడా చర్చించాము. వర్తకం. చేసే వర్తకుడు 1000 రూ॥లు Association నుంచి బోనసు వస్తోందిగదా అని 2, 3 వేలు వెయ్యవచ్చు. అప్పుడు వాళ్ళకుకూడా ఇవ్వవలసివస్తుంది. కాబట్టి ఇది పెద్ద ప్రశ్న. ఇందులో ఏదో రకమైనటువంటి బోనసు ఇవ్వాలనే ప్రశ్నకూడా వస్తుంది. అందువలన ఇటువంటి ఎంక్వయిరీ కమిటీలలో మాకు ప్రాతినిధ్యం ఇవ్వడం మొదలైన విషయాలలో మమ్మల్ని అనేక విధాలుగా గుర్తించాలని కోరుతున్నాను. మాకు అది చాలు, బోనసులు, rewards మాకేమీ అక్కరలేదు.

వర్తకులు, అధికారులు, అనధికారులు అందరు కూడా సమగ్రంగా చర్చించినటువంటి మా నివేదికకు సంబంధించి కొన్ని సవరణలు, పెంపుదలలు చేసి త్వరలో మరొక బిల్లు పెడతారని ఆశిస్తూ ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను.

SRI G. NARASIMHA MURTY :—అధ్యక్షా! మంత్రిగారు తీసుకు వచ్చినటువంటి బిల్లును బలపరుస్తూ ఈ సందర్భంలో నాకు తోచిన 2, 3 విషయాలను సూచించ దలచుకొన్నాను. ముఖ్యంగా మంత్రిగారు కొబ్బరికాయలు అంటున్నారు గనుక కొబ్బరికాయలతోనే ప్రారంభిస్తాను. లోగడ purchase-tax వేసినపుడే దీనిమీద చాలవరకు విమర్శ జరిగింది. ఇటువంటి చిల్లర విషయాలలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తక్కువ. బంగాళాదుంపలు, నీరుల్లిపాయలు ఇటువంటి చిన్న చిన్నవాటిల్లో వచ్చే స్వల్ప ఆదాయంకోసం ప్రభుత్వం పట్టు పట్టడం సమంజసంగా లేదు. జీవనోపాధికి కూలిపని గాకుండా వర్తకం అనే గౌరవం ఉంటుందిగదా అని తట్ట నెత్తినపెట్టుకొని, కావిడ బుజాన పెట్టుకొని, ఆడది, మగవాడు అందరుకూడా చేసే ఈ వర్తకంమీద account లు వ్రాయడం, ఎన్ని చేతులుమారితే అన్నిసార్లు పన్ను వేయడం ఇదంతాకూడా చాల నష్టదాయకమైన పని. వారి కృషిని అరికట్టి, వారి జీవనానికి ఇబ్బందికలిగించే విషయంగనుక ఇటువంటి చిన్న విషయాలలో పట్టువదలి, వీటిని పన్నులలోనుంచి మినహాయింపు చేసి, బంగారం, మణులు మొదలైనవాటిమీద ధైర్యంగా పన్ను హెచ్చించవలసిందని నేను మనవిచేస్తున్నాను. బంగాళాదుంపలు, నీరుల్లిపాయలు రాష్ట్రం మొత్తంమీద ప్రతిచోటకూడా అవసరమైనటువంటి వస్తువులు. నీరుల్లిపాయవల్ల రైతులకు ఎక్కువనష్టం కలుగుతుంది. దీనిమీద పన్నుపడటంవల్ల అటు పండించే రైతుకు, ఇటు వర్తకునికి కూడా ప్రోత్సాహం తగ్గించి అసలు ఉత్పత్తికే భంగం కలిగించేటటువంటి విషయంగా పరిణమించడానికికూడా అవకాశం ఉన్నది. అందుచేత దీనిని మినహాయించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వానికి deputation గా వచ్చినవారందరుకూడా చాల బలిసి ఉన్నారని, చాల లావుగా ఉన్నారని దీనినిబట్టి ఇది ధనవంతులకు సంబంధించిన సమస్య అని రంగనాథ మొదలియార్ గారు అభిప్రాయపడ్డట్లు తెలుస్తున్నది. అది సరియైనది కాదు. ఆ constituency నుంచి వచ్చిన రంగనాథ మొదలియార్ గారు సూటు వేసుకొని, ఎఱ్ఱగా, చక్కగా ఉన్నారుగనుక, ఆ నియోజకవర్గంలోని ప్రజలందరుకూడా అదేవిధంగా ఉన్నారని మనం అనుకోరాదు. అదేవిధంగా వచ్చిన ప్రతినిధులనుచూసి అభిప్రాయాలను నిర్ణయించుకోవడం గౌరవ సభ్యులకుగాని, మంత్రులకుగాని న్యాయమైన విషయం కాదని మనవిచేస్తున్నాను. ఇది కేవలం తూర్పు గోదావరి, పశ్చిమ

గోదావరి, ఈ రెండు జిల్లాలకు సంబంధించిన సమస్యేనన్న భావము వీరిలో ఉన్నట్టు నేను విన్నాను. సర్వత్రాకూడా దీని అవసరం ఉన్నది. సర్వేసర్వత్రా ఈ వస్తుకం ఉన్నది. కనుక నీరుల్లిపాయలు, బంగాళాదుంపలను పన్నులనుంచి మినహాయించ వలసిందని మనవిచేస్తూ నేను విరమిస్తున్నాను.

SRI N. P. CHENGALARAYA NAIDU :— అధ్యక్షా ! ఇక్కడ ఒక చిన్న సవరణను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

"Small pan shop-keeper" or "a person doing business in small bunk" means a person who does business in shops or other premises whose floor area is not more than 64 sq.ft. and who does not employ any paid labour for conducting the business." అని ఉంది.

THE HON. Dr. B. GOPALA REDDI :— 64 అడుగుల వరకు పెట్టుకోవచ్చు.

SRI N. P. CHENGALRAYA NAIDU :— ఇప్పుడు square feet జాస్తీగా ఉంటే business ఇంకా పెద్దది చేసుకొని, దానికి accounts పెట్టబోయేది లేదు. turn over మనకు చూపించేది లేదు. Registration మాత్రం చేసుకొంటారు. 64 square feet ఉంటే వేరే business చేసుకోవడానికి అవకాశం వున్నది. స్వంతంగా బట్టల shop పెట్టుకొని, గుమాస్తా లేకుండా ఒక్కడే చేసుకుంటూ ఉంటే, 20 వేల రూపాయలు turn over అయినా, 30 వేల రూపాయల turn over అయినా మనకు తెలియదు. లెక్కలను అడిగేది లేదు. కాబట్టి square feet తగ్గించి 25 square feet గాని లేక 30 square feet గాని పెట్టవలెనని, అంతకుమించి పెట్టకూడదని మనవి చేస్తున్నాను.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా! చాలా కాలంగా ఈ single-point-tax ను ప్రవేశపెట్టాలని ఆంధ్రదేశంలో ఆందోళన ఉన్నది. దాని ఫలితంగా ఇప్పుడు ప్రభుత్వము చాలా ముఖ్యమైనటువంటి వస్తువులమీద మొదటి దఫాగా పన్ను విధించేటటువంటి ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. అయితే అక్కడకూడ వీరు నమోదు చేసినటువంటి వస్తువులమీద మరి కొంత అదనంగా పన్ను విధించడానికి అవకాశమున్నదేమో ప్రభుత్వము పరిశీలించి ఉండవలసినది. కాని ఎందువల్లనో సాఫీగా ధనవంతులు వాడకం చేసేటటువంటి వస్తువులమీద పన్ను కొంత ఉదారంగానే వేయడానికి ప్రభుత్వము ప్రయత్నం చేసింది. అలా కాకుండా, కొంచెము అదనంగా వేయడానికి అవకాశముంటుందేమో ఇప్పుడైనా ప్రభుత్వము పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కాని వర్తకులు మాత్రము చాలా ఆందోళన చెందుతున్నారు. వర్తకులంటే చాలా మంది భ్రమ పడుతున్నారు, ఇదేదో ఒక కులానికి సంబంధించినదని. అది చాలా పొరబాటైన అభిప్రాయము. ఈ వేళ వర్తకం, వాణిజ్యం చేసేవారిలో అన్ని కులాలవారు, అన్ని మతాలవారు, అన్ని జాతులవారు ఉన్నారు. అందువల్ల ఏ ఒక్కరినో కించపరచడం కోసం ఈ శాసనం ప్రవేశ పెడుతున్నారని మనం అనుకోవడం భ్రమ. అయినప్పటికీ, కొంత వొత్తిడి తెచ్చేదానికోసం ఈ శాసనంలో కొన్ని క్లాజులు ప్రవేశ పెడుతున్నారు అనేది ఆలోచిస్తే, ఇప్పుడు ప్రభుత్వము ప్రతిపాదించాలని అనుకొన్నటువంటి సవరణవల్ల మనకు ఉన్నటువంటి సాధక బాధకాలు ఏవికూడ ఇకవర్తక లోకానికి ఉండవని నేను అనుకొంటున్నాను. ఎందుకంటే దుకాణంలోనికి వెళ్ళి సరాసరిగా search చేయవచ్చు. కాని దుకాణం కాకుండా ఏ వసతి గృహములోకైన వెళ్లి search చేయాలంటే, Magistrate గారి search warrant కావాలి, అది బహుశా రెండు, మూడు రోజులు పడుతుంది. Magistrate గారికి ఒక requisition దాఖలు చేయాలి. ఆయన అదంతా పరిశీలన చేసి warrant ఇచ్చే లోపల సాధారణంగా ఈ వసతి గృహములో ఉన్న పుస్తకాలు, ఇతర వివరాలు ఉన్నటువంటివి అన్నీ మటుమాయమై పోతాయి తప్ప, అవి మన ఆఫీసర్లకు లభ్యం అవుతాయనేటటువంటి నమ్మకం నాకు లేదు. ఊళ్లోనే Magistrate ఉంటారు, Commercial-Tax Officer ఊళ్లోక వస్తారు, ఆయన తాలూకు గుమాస్తాలు ఉంటారు. మామూలుగా ఈ search warrant కోసం ఏ విధంగా ప్రయత్నం జరుగుతున్నది అని ఆ మాత్రం గమనించలేనివారు అసలు పెద్ద వ్యాపారం చేయడం సాధ్యం కాదు అని అనుకొంటాను. అందువల్ల ఇదేదో మన కొంపమీదకి వస్తున్నది అని భయపడవలసిన అవసరంలేదు. ప్రభుత్వము ఆలాంటి సవరణ ఒకటి ప్రతిపాదించినందుకు మన వర్తకుల తరఫున మనము ప్రభుత్వాన్ని అభినందించవలసి యున్నదని అంటున్నాను. ఇక ఈ సందర్భంలో జరిమానాలు శిక్షలు విధించే విషయంలో, నాకు కొంత భేదాభిప్రాయము ఉన్నది. ఈ జరిమానాను మరి కొంత అధనం చేసి శిక్ష వ్యవహారంలో ప్రభుత్వము కొంత ఉపసంహరణ చేసుకొంటే మంచిదేమో అనేటటువంటి అభిప్రాయము నాకు కూడ ఉన్నది. ఆ విషయములో ప్రభుత్వానికి నేనొక విజ్ఞప్తి చేస్తున్నాను. పోతే, ఇక ముఖ్యంగా ఉల్లిగడ్డలు, బంగాళాదుంపలు విషయం అందరు చెప్పారు. అయితే మొత్తము పన్ను మినహాయించవలసిందని నేను చెప్పను. కాని hawkers గా ఉండి బజార్లలో అమ్ముకునేటటువంటివారు, తరువాత retailers గా చిల్లర దుకాణాలలో అమ్ముకొనేటటువంటివాడు, వీరిద్దరిని మినహాయించడానికి ప్రత్యేక పదుపాయము చేయాలి. టోకు వ్యాపారం చేసేవారిమీద ఉల్లిపాయలైనా సరే

బంగాళా మండలమీదైనా సరే పన్ను విధించవచ్చు. అయితే bunk owners ను pan shop keepers ను tax నుండి exempt చేస్తున్నామని మన చంగల్ రాయ నాయుడుగారు ఏదో చెప్పు తున్నారు. అది నాకు అర్థంకావడం లేదు. ఎక్కడో మామూలుగా register పొందాలని చెప్పుతున్నారుగాని tax నుంచి వారిని ఎక్కడ exempt చేసినట్లు లేదు. మనము single-point-tax వేస్తున్నా మంటే, వారు సరాసరి కొనడం జరుగదు. కాబట్టి వారిమీద single-tax రాదు. ఇంకా ఇతర అనేకమైనటువంటి వస్తువులు అమ్ముతున్నప్పుడు, పదివేల కంటే turn over దాటేట్లుగా ఉంటే వారు కూడ పన్ను చెల్లించుకోవలసిందే. కనుక వారిని ఏదో exempt చేస్తున్నాము, కాబట్టి వారి స్థలాలు కొద్దిగా పెట్టాలి, 25 అడుగులే పెట్టాలని అంటున్నారు; 25 అడుగులే కాదు, 65 అడుగులు పెట్టుకొన్నా మాకేమి అభ్యంతరం లేదు. ఎందుకంటే 7500 రూపాయలు turn over దాటినప్పుడు, pan shop keepers అయినా సరే, bunk owners అయినా సరే పన్ను కట్టవలసినటువంటి అవసరమున్నదిగాని, వారిని పన్ను నుంచి మినహాయించడంలేదు. కాబట్టి వారి స్థలాన్ని పరిమితం చేయవలసినటువంటి అవసరం నాకేమి కన్పించడం లేదు. తరువాత, ముఖ్యంగా, ఎండు చేపలు, ఉప్పు చేపలు అమ్ముకొనేవాళ్లు చాలా పేదవాళ్లు. బహుశా వాటిని గురించి notify చేసి అవి మినహాయించడానికి ప్రభుత్వానికి అధికారమున్నదని అనుకొంటాను. ఆ విషయంలో పేదవాళ్లకు సహాయం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా ! Sales-Tax Enquiry Committee report ను ఆధారంగా చేసుకొని ప్రభుత్వము ఒక బిల్లు తీసుకువచ్చింది. ఇదివరకు ఉన్న multi-point taxation మార్చి single-point taxation ప్రవేశపెట్టాము గనుక ఇది జయప్రదంగా జరుగుతుందని మనమంతా కూడా ఆశిస్తున్నాము. కాని ఆ రిపోర్టులో మొత్తంమీద చూస్తే ఈ tax evasion జరుగుతూ ఉన్నదనే విషయం స్పష్టంగా మనకు బోధపడుతున్నది. ఏ విధంగా ఈ evasion ను ఆపగలుగుతామనే విషయంమాత్రం దాంట్లో సాకల్యంగా చెప్పబడ లేదు అనేటటువంటి అభిప్రాయంలో ఉన్నాను. అనేక విధాలుగా ఈ రోజున tax ఎగ్గొట్టడం జరుగుతున్నది. జాలయ్యగారు ఉపన్యాసం నేను విన్నాను. వ్యాపారస్థులను arrest చేసేటప్పుడు ఎంత బాధపడతారో ఆ బాధంతాకూడ వ్యక్తం చేశారేకాని ఈ evasion ఏ విధంగా జరుగుతున్నది, సభ్యులుగాని, ప్రభుత్వముగాని ఏ చర్యలు తీసుకొంటె దాన్ని ఆపగలుగుతారు అనే విషయాన్ని

మాత్రం వారు చెప్పలేదు. కాని వారికి అధికారం ఇచ్చినట్లయితే (అంటె మంత్రిగా కాకపోవచ్చు, Honorary Adviser గా అనుకోండి) పదికోట్ల రూపాయలు దీనిమీద ఎక్కువ తెచ్చిపెట్టడానికి నేను ప్రయత్నంచేస్తానని తెలియజేశారు. నా ఉద్దేశంకూడా ఈ Act successful గా అమలు జరగాలంటె, Merchants Association Co-operation ఉన్నప్పుడు, public co-operation ఉన్నప్పుడు అది సాధ్యమవుతుంది అనేది అగుపడుతుంది. మన అప్పారావుగారుకూడా అదే తెలియజేశారు. Merchants Association ఎక్కడైతె co-operate చేసిందో, అక్కడ evasion తగ్గుతూ వచ్చింది. కాబట్టి మనము తప్పకుండా Merchants Associations పెంచి, దాని ద్వారా ఈ taxation అమలు జరపడానికి ప్రయత్నం చేయవలసిన అవసరమున్నది. అలా జరిగినప్పుడే evasion తగ్గడానికి వీలుంటుందని అనుకొంటాను. ఉద్యోగుల విషయంకూడా ఉన్నదనుకోండి. అనేక చోట్ల లారీలు పోతూఉన్నా, చూస్తూ ఊరుకుంటారు. వారి మామూళ్లు వారు పుచ్చుకొంటూ ఉంటారు. ఒకవేళ పెద్దపెద్ద ఉద్యోగస్తులకు జీపుకార్లు ఇచ్చి త్రిప్పుతూఉంటే సరిపోతుందా అంటె, ఒకరోజు, రెండురోజులు తిరుగగలరు గాని నెలపొడవునా, 30 రోజులూ తిరుగడం సాధ్యమా అనే సమస్య వస్తుంది. అందువల్ల ఈ సమస్యలు సమస్యలుగానే ఉండిపోతాయి. కనుక మనము public co-operation ఏనాడైతే పొందగలుగుతామో ఆనాడు ఈ taxation జయప్రదంగా అమలు జరుగుతుంది అనేది బోధపడుతుంది. మొత్తంమీద చూచుకొన్నట్లయితే గోపాలరెడ్డిగారు వచ్చినతరువాత ఇతర పన్నులతోపాటు ఈ sales-tax కూడా చాలా ఎక్కువ వసూలు అవుతున్నదనేది అంకెలనుబట్టి మనకు స్పష్టంగా బోధపడుతున్నది. క్రిందటి సంవత్సరానికి, ఈ సంవత్సరానికి చూస్తే 80 లక్షల రూపాయలు అదనంగా మనకు ఆదాయం దాంట్లో ఉండవచ్చు. ఇప్పుడు క్రొత్తగా వేసేటటువంటి పన్నులుచూస్తే ఇంకొక కోటిరూపాయలు అదనంగా రావచ్చునని ఆశిస్తున్నాము. ఈ figures చూస్తేనే బోధపడుతుంది. 1955-56 revised estimates లో 3 కోట్ల 29 లక్షలున్నూ, అంతకుపూర్వము 1954-55 లో 2 కోట్ల 98 లక్షలు మాత్రమే ఉన్నది. ఈ ఏడాది 3 కోట్ల 80 లక్షలు వేసుకొన్నాము. తప్పకుండా ఇది వస్తుందనేదాంట్లో ఏ విధమైన అనుమానంలేదు అయితే మొత్తం మీద చూచినట్లయితే, ఈ taxation ఎక్కువ వేయడంవల్ల ఎక్కువ వసూలు అవుతుంది అనేది నాకు అనుమానంగా ఉన్నది. ఒకవేళ ఇది ఎక్కువ evasion కు కూడా దారితీస్తుందేమో అనే అనుమానంకూడ కలుగుతున్నది. ఎక్కువ tax వేసినప్పుడు సహజంగా దాన్ని తప్పించుకోడానికి ప్రయత్నించడం జరుగుతుంది. పేదప్రజానీకము ఎక్కువ tax ఇచ్చుకోవలసి వచ్చినప్పుడు, షావుకారు

బాంక్లో కేసో, మూడు అణాలో తీసుకొంటే తీసుకోని, బాధలేదు, దానితో పీడ వదలిపోతుంది, గవర్నమెంటు ఏమైపోతే మనకేమి అనేటటువంటి స్థితి ఉన్నది. అది మంచిదికాదు, అదితప్పే. ఆ చైతన్యం వారిలో లేకపోవడం చాలా విచారకరమైన విషయం. ఏది ఏమైనప్పటికి, పన్నులు పెరిగిపోయేటప్పటికి, అవి తట్టుకోలేక evasion జరుగుతున్నదనే విషయం స్పష్టంగా బోధపడుతుంది.

ముఖ్యంగా ఆహా పదార్థములమీద, కట్టుకునే గుడ్డమీద పన్ను ఎక్కువ అయినకొద్దీ, వర్తకులు evade చేయడము ఎక్కువ అవుతుందనే అనుమానము కలుగుతుంది. అందువల్ల ఆహారపదార్థములమీద, కట్టుకునే బట్టమీద, వీటిమీద, వాటిమీద, అన్నింటిమీదకూడా పన్ను పెంచుతున్నకొద్దీ వర్తకులు evade చేయడము ఎక్కువగా కనపడుతుంది. ఇది దృష్టిలో పెట్టుకుని. ఇది ఎక్కువగా పేద ప్రజానీకానికి సంబంధించింది గనుక, వాటిమీ పన్ను పెంచగూడదు అనేది ప్రభుత్వం ఆలోచించి వ్యవహరించాలని నేను కోరుతున్నాను. తరువాత hand-loom cloth విషయము ఇదివరకు ఒకసారి చర్చలలోకి వచ్చింది. ఇప్పుడు వున్నటువంటి hand-loom cloth అంతాగూడ ఒకచోట చేర్చి అమ్మించితేనే దానికి అమ్మకపు పన్ను లేకుండాపోతుందని చెబుతున్నారు. నిజానికి hand-loom cloth ను ప్రభుత్వం ప్రోత్సహించాలి అని ఉద్దేశిస్తున్నట్లయితే ఆ క్లాత్‌ను అంతా ఒకచోటకు సేకరించి అమ్మించండి. దానిని కొనుక్కున్నందుకు పన్ను లేకుండా చేస్తే, ఇంకా ఎక్కువగానే అమ్ముడుపోతుంది. మిల్లుబట్టతో పోల్చిచూస్తే, దానికి ధర ఎక్కువగా ఉండడమువల్ల ఈ పన్నులు, చేరి మరీ ఎక్కువ అయ్యేటప్పటికి కొనలేకపోవడంకూడ జరుగుతున్నది. అందువల్ల hand-loom cloth ఎక్కడ అమ్మినాసరే, ఏ కొట్లో పెట్టినప్పటికీ కూడ, దీనికిమాత్రం sales-tax లేకుండా చేయవలసిన అవసరమున్నదని యిదివరకే సూచించుతున్నారు. దీనిద్వారా sales tax ఎంత వస్తుందో తెలియదు. తెలుసుకోవటానికికూడ కష్టముగా వుండవచ్చు. కాని వచ్చిన మొత్తముకూడ తక్కువ అనేటట్లుగా వుంటుందేమోనని అనుకుంటున్నాను. అందువల్ల hand-loom cloth ను ప్రభుత్వం ప్రోత్సహించాలి అనుకునేటట్లయితే, తప్పకుండా యీ క్లాత్‌మీద sales tax తీసి వేయాల్సిన అవసరం మున్నదని చెబుతున్నాను.

తరువాత ఉల్లిగడ్డలు, పుగాకు విషయము ప్రతివారు చెబుతూనే వున్నారు. ఈరోజున ముఖ్యంగా potatoes, onions విషయములో అనేక రిపోర్టులు recommend చేస్తూ వచ్చాయి. Land Reform Committee Report కూడ వచ్చింది. చూచాము. Land Reforms కమిటీవారు land reforms మనకు

అక్కరలేదనే వారందరు చేరి అక్కరలేదని వ్రాశారు. కాని అదృష్టవశాత్తు ఈ Sales-tax Committee వారి రిపోర్టు sales-tax అక్కరలేదని మాత్రము వ్రాయ లేదు. Sales tax ఖచ్చితముగా వసూలు కావాలనే వ్రాశారు. అందువల్లనే ఈ Sales-Tax Committee Report మీద ఎక్కువగా మనకు అందరి అంగీకారము కుదరడమే ఒక కారణమని అంటున్నారు. అంతేకాన్ని ఈ sales-tax ఎట్లా evade చేసి ఎగగొట్టాలి అనే ఉద్దేశ్యము గలవారిని ఈ కమిటీలో చేర్చినట్లయితే యీ కమిటీ రిపోర్టు ఈ విధముగా ఉండేది కాదు. అందువల్ల ఈ రిపోర్టును ఆధారంగా చేసుకొన్న తరువాత, అందరుకూడా onions మీద, potatoes మీద పన్ను తీసివేయవలసిందిగా కోరుతున్నారు. వీటిమీద వచ్చే ఆదాయముకూడా చాలా తక్కువేననిగూడా చెబుతున్నారు. మిగిలిన food stuffs మీద tax ను తీసివేసి నప్పుడు, onions మీద, potatoes మీద మాత్రం ఎందువల్ల తీసివేయకూడదు అనే విషయము తీసుకునివస్తున్నాము. వీటిమీద ఆదాయము చాలా తక్కువే ననేది దృష్టిలో పెట్టుకుని, మిగిలినవాటిమీద తగ్గించినా, తగ్గించకపోయినా, కనీసము potatoes rich people వుపయోగిస్తారు కాబట్టి, వీటి రెంటిమీదనైనా అందులో ఇది చాలా poor classes దినదినము ఉపయోగించుకొనేవి కాబట్టి ఈ పన్ను వాళ్ళు భరించలేరు కాబట్టి onions మీదనైనాసరే tax తీసివేయాలని అంటున్నాను.

THE HON. SRI D. SANJIVAYYA :— అప్పుడు ప్రభుత్వానికి ఏమి వుండదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అయితే అది ఋజువు చేసుకోవలసిన భారము ప్రభుత్వానిదే. ఒక కానీయో ఎంతో పెట్టి single point గా పెట్టితే సరి పోతుందని అన్నారు. దానికి చెప్పింది ఏమిటంటే వారిని, ఎవరినో పంపించాము. విచారణ చేయిస్తామని అన్నారు. ఈ విచారణ అంతా Sales-tax Enquiry Committee ద్వారా పూర్తి అయింది. మాజీమంత్రి పట్టాభి రామారావుగారు, మీరు అందరూచేరి విచారణ పూర్తి చేశారు. ఒకసారి విచారణ చేసిన తరువాత, మరొకసారి విచారణ చేయవలసిన అవసరము ఏమిటి ? ఇదంతా ఏదో కొంత కాలయాపన చేయటానికి తప్ప వేరుకాదు. (Interruption) ఉల్లి పాయలు మీదది single point కు మార్చటానికి, అందుకు విచారణ చేయాలని అంటున్నారు. Sales-Tax Enquiry Committee విచారణ చేసిన తరువాతనే దీనిని రద్దు చేయమని అందరూ ఏకగ్రీవముగా చెప్పారు. అటువంటప్పుడు

మరల యీ విషయములో విచారణ ఎందుకు అవసరమో తెలియ జెప్పాలి. కాబట్టి యీ బిల్లులోనే పీటమీద tax ను రద్దుచేశాము అనే సంగతి చేర్చి దీన్ని single point గా మార్చవలసిందిగా కోరుతున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI :—Single point tax వేయటానికి, కొంత exempt చేయటానికి ప్రభుత్వానికి ఎప్పుడూకూడ అధికారము ఉండనే ఉన్నది. ఏ point గా మార్చటానికిగాని, కాక అంతా exempt చేయటానికిగాని ప్రభుత్వానికి ఎప్పుడూ అధికారము ఉన్నది. అందుకు ప్రభుత్వానికి ఒకటి enabling clause ఉన్నది. దీనికి ఎసెంబ్లీయొక్క ఆమోదముకూడ పని లేదు. The Government can by a notification declare it. ప్రభుత్వం ఆ point consider చేస్తున్నది. ఎసెంబ్లీయొక్క ఆమోదముతో పని లేకుండానే ఒక point మార్చటానికిగాని లేకపోతే అంతా exempt చేయటానికిగాని ప్రభుత్వానికి అధికారము యీ enabling clause ద్వారా వస్తున్నది. కాబట్టి అది అంతా ఆలోచిస్తున్నామనే చెబుతున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అది అంతా ఆలోచిస్తున్నామని అంటున్నారు. కమిటీవారు ఆలోచించి వ్రాసిన రిపోర్టే ప్రభుత్వము ముందు ఉన్నదిగదా. అది ఎందుకు ఒప్పుకోకూడదు?

THE HON. Dr. B. GOPALA REDDI :—వచ్చిన రిపోర్టులన్నీ మేము ఒప్పుకుంటామని చెప్పలేదు. Land Reforms Committee Report గూడా. మేము అట్లాగే చేస్తాము.

SRI PILLALAMARRI VENKATESWARLU:— ఏవీ అక్కరలేదు అని చెప్పేవారి కమిటీ రిపోర్టులు తప్ప, మిగిలినవారి రిపోర్టులు అన్నీ ఒప్పుకోటానికి మాకేమీ అభ్యంతరము లేదు. ప్రభుత్వానికి అన్ని విధములుగా అధికారము ఉన్నదని అంటున్నారు. అధికారము ఉంటే multipurpose tax ను single point tax గా చేయటానికిగాని, కాకపోతే అసలే రద్దుచేయటానికి గాని అధికారము ఉన్నది. దానికి శాసనసభ్యుల ఆమోదముకూడ అక్కరలేదు. అందువల్ల మేము రద్దు చేశామనే అభిప్రాయము కలుగజేయటానికైనా సరే, దానిని తక్షణము రద్దు చేయదమో, కాకపోతే అది కాదు అనే చెప్పేటట్లయితే single point గా మార్చడమో, చేయవలసిన అవసరము ఉన్నదని తెలియజేస్తున్నాను.

మరొక విషయము. ఆరు నెలలక్రిందటనే ఒక బిల్లునుతెచ్చి country tobacco మీద పన్నుకాకుండా exempt చేశాము. అదే మాదిరి ఎండుచేపల

విషయములో కూడ చేస్తామని చెబుతున్నందులకు సంతోషమే. ఎండుచేపలుకూడ poorman's luxury కాబట్టి, దీనినికూడ country tobacco తో బాటు చేర్చండి. (Interruption) ఇవికూడ ఎండినతరువాతనే కొంచెము త్రుంచి నోట్లో వేసుకుంటారు గనుక, ఎండుచేపలను నాటు పుగాకుతోగూడ చేర్చితే బాగా వుంటుందని అభిప్రాయము ఉన్నది. అందువల్ల దీనినికూడా exempt చేయమనే కోరుతున్నాము. సుందరయ్యగారు పంపిన note లో కూడ వ్రాశారు. అది సభ్యులకు తెలియజేయమని కోరారు. రిజిస్ట్రేషనుకు వాటికి సంబంధించినంతవరకు పదివేల నుంచి ఇరవై వేలకు మార్చితే బాగా ఉంటుందనే అభిప్రాయము తెలియజేశారు. అలాంటప్పుడు tax evasions కూడా చాలా తక్కువగా ఉంటాయి. దీనివల్ల ఎక్కువమందికి affect కాదు. ఎక్కువమందికి యిబ్బంది ఉండదు. అందువల్ల యీ exemption limit పదివేలనుంచి ఇరవై వేలకు మార్చినట్లయితే ప్రభుత్వానికి ఎంత tax నష్టము వస్తుందో తెలియజేయమని మంత్రిగారిని అడుగుతున్నాను. చిన్న చిన్న వ్యాపారస్తులకైనా యిది లాభిస్తుంది. అందువల్ల యీ exemption limit ఇరవై వేలకు మార్చాలని అంటున్నాను. జాలయ్యగారుకూడ ఎంతో మంది చిన్న చిన్న వ్యాపారస్థులు బాధపడుచున్నారని కూడ చెప్పారు. ఈ arrest ఏమిటి, search warrants తీసుకుని రావడము ఏమిటి, అనికూడ అన్నారు. ఇవి అక్కరలేదంటే, పన్ను ప్రభుత్వానికి సక్రమంగా కట్టి, యీ arrests searches లేకుండా చేసుకోమనండి. అప్పుడు యీ clause ను effectless గా చేయవచ్చుగదా! పన్నులు ఎగవేయకుండా ఉండే ఉద్దేశము వర్తకులకు ఉంటే, వీటితో పనియే వుండదు. వారు పన్నులు ఎగవేస్తారన్న ఉద్దేశ్యముతోనే, యీ arrests కు searches కు అవసరము వస్తున్నది. వీటితో అవసరము లేకుండా చేసుకోకూడదా? ఒక్క జాలయ్యగారే కాదు, వ్యాపారస్తుడు. అప్పారావుగారు కూడ వ్యాపారస్తుడే. అందువల్ల భయపడవలసిన పనిలేదు. ఎవరైనా పన్ను ఎగవేయాలి అనే ఉద్దేశ్యము వుంటే భయపడాలిగదా! ఈ arrests, searches కులాలకు, మతాలకు సంబంధము లేదుకదా! పన్నులు ఎవరైతే ఎగవేయటానికి సిద్ధపడుతారో వాళ్ళకు కదా ఈ క్లాజు వర్తించేది. ఇదివరకు మన నెహ్రూగారు కూడ చెప్పారు. పన్నులు ఎగవేసేవారిని ఉరితీయాలని అన్నారు. ఆ భయముతో వాళ్ళు పన్నులు కట్టుతారుగదా! అలాంటి భయము వుంచడము తప్పా? ఇలాంటి పన్నులు ఎగవేసేవాళ్ళు ఉంటే, దేశము బాగుపడడము కష్టమే. ఏ కొద్దో త్రాగితే తప్పా ప్రభుత్వానికి డబ్బు ఎగవేయవచ్చునుగాని త్రాగితే తప్పా? ఏ కొద్దో త్రాగితే, త్రాగినవాళ్ళకు 3 నెలలు, 6 నెలలు శిక్ష వేసి జైలులో మన నాగేశ్వరరావుగారు పెట్టిస్తున్నారు. మన కృష్ణావతారముగారు

Sri Pillalamarri Venkateswarlu] [21st August 1956

చెప్పినట్లుగా Income tax ప్రభుత్వానికి చెల్లించకుండా యెగవేస్తే దిక్కు లేదు గాని దీనికి వచ్చిందా అని అన్నారు. దానికి గూడ పెట్టవలసింది అని కోరడము పోయి, దానిని యెగవేస్తున్నారుగదా, యిది గూడ యెగవేయండి. రైతుల దగ్గరనుంచి land revenue మాత్రము వసూలు చేస్తాము. మిగిలినవాటిమీద పన్నులు కట్టనవసరము లేదని చెబితే మంచిది. అలాంటప్పుడు అవసర ముండదు గనుక అసలు ఏ tax గూడ కట్టవలసిన పని లేదని అనుకోవచ్చు. మంత్రి సంజీవయ్యగారు వ్యాపారస్థుల ఇళ్ళకు పోయి search చేసేముందు, మేజస్ట్రేటు దగ్గరకు పోయి వారంటు తెచ్చి search చేసే ముందు, ఇదుగో! మేము ఫలానారోజున మీ ఇల్లు search చేయబోతున్నాము. మీ దగ్గర వున్న రికార్డులు, బుక్కులు దాచుకొండి. మీరు జాగ్రత్త పడండి అని తెలుసుకోటానికి ముందుగా వారికి సహాయము చేయడానికి, ఒక నోటీసు ముందుగా పంపడానికి వీలుగా ఒక amendment తీసుకుని వచ్చి move చేయబో తున్నారు. ఆ విధంగా ముందుగా నోటీసు ఇచ్చేటట్లయితే, వారి ఇళ్ళకు పోయి search చేయటానికి warrant ఎందుకు? అలాంటప్పుడు దీనికి సంబంధించిన క్లాజు పని లేదు. ముందుగా నోటీసు ఇచ్చి వారంటు తీసుకుని వెళ్ళితే దొరికేదిఏమి వుంటుంది? పుస్తకాలు దాచుకుంటారు. అవి ఎక్కడా ఎవరికికూడా అందకుండా చేస్తారు. అయినా వ్యాపారస్థు లందరు తప్పుడు లెక్కలు పెట్టుతారనీ కాదను కోండి. ఎవరైతే ఆ విధంగా చేస్తారో, వారికే ఈ search warant క్లాజు వర్తిస్తుంది. జాలయ్యగారు ఇలాంటి క్లాజును ఎందుకు oppose చేస్తున్నారో తెలియ డములేదు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయమునంతా సక్రమంగా వసూలు చేసి జమకట్టుతామని హామీ ఇస్తున్నవారు, ఇవ్వకుండా ఎగకొట్టేవాళ్ళు కట్టవలసిన సొమ్ము తన జేబులోనుంచి ఇవ్వటానికి సిద్ధపడడములేదే. అలాంటప్పుడు ఈ penal clause ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో తెలియదు. ప్రజలదగ్గర తీసుకున్న డబ్బు ప్రభుత్వానికి కట్టుతామన్న డబ్బు ఈ వర్తకులు ప్రభుత్వానికి కట్ట కుండా దాచుకుంటున్నారు. ఆ డబ్బును ప్రభుత్వానికి ఇచ్చివేయమనే మేము చెబుతున్నాము. ఆ డబ్బు కట్టవచ్చేటప్పటికి వాళ్ళకు ఎంతో కంటకముగా వున్నది. ప్రజల డబ్బు కట్టటానికి కంటకము ఎందుకు? దీనిని మరే విధంగా వసూలు చేయాలో చెప్పండి? జాలయ్యగారే కాదు మరెవ్వరైనానసరే, search చేయటా నికి తీసుకునిపోయిన warrant ను Magistrate నుంచి తీసుకునిరావాలని పెట్టితే అప్పుడు తెలుస్తుంది. మేజస్ట్రేటుదగ్గరకు వారంటుకొరకు పోయినారంటే, అది అప్పుడే ఊరంతా ప్రాకిపోతుంది. మా జగ్గయ్యపేటలో ఏ చిన్న విషయమైనాసరే, తహశీల్దారు వారంటు తీసుకుని కోర్టువద్దకు పోతున్నాడు అనేటప్పటికి,

ఆయన ఆకోర్టుకు పోకముందే, మూలన ఉన్న ముసలమ్మకు గూడ తెలిసిపోయి ఉంటుంది. ఆవేళకు ఏకోర్టులో ఉండే తప్పుడు లెక్కలు అప్పటికప్పుడు మాయమై పోతాయి. అలాంటివి జరగకుండా నిజస్థితి బైటపడటానికే, నోటీసు లేకుండా వారంటు కావాలని అంటున్నాము. అలాంటిది జరగకపోతే, యీబిల్లు తెచ్చిన ప్రయోజనము ఏమిటి ? ఇటీవల Cultural squad performances జరిగేటప్పుడు చందా వేయండి అని అడిగితే ఒకటి వేసి సున్న మీచేతితో మీరే పెట్టుకోండి, అది నాచేత కాదు అని మన గోపాలరెడ్డిగారు చెప్పారని అన్నారట. అదేవిధముగా వీరి మీద శిక్ష వేయాలంటే గోపాలరెడ్డిగారు, "సున్న పెట్టి దాని ప్రక్కన శిక్ష ఎంత వేయాలో నేను శిక్ష యింత అని చెప్పివేయలేను, ఆ ఒకటి, యిటో అటో మీరే పెట్టుకోండి" అని అన్నారట. అంతకంటే వేరేమికాదు. అందువల్ల నేను విజ్ఞప్తి చేసేది 'అసలు sales-tax అనేది గాని, మరే tax గాని, మిగిలినవన్నీ మనము ఏవిధముగా సాధించుకో గలుగుతున్నామో అదేవిధముగా మనము యీ tax ను ఖచ్చితముగా వసూలు చేయాలి అంటాను. అంతేకాని ప్రభుత్వానికి కట్టవలసిన సొమ్ము కట్టకపోతే, మహాపాపము అని గుర్తించినప్పుడే, మనము యీ బిల్లును సక్రమంగా అమలు జరుపుకో గలుగుతామని గుర్తించాలి. ఇక్కడ ప్రజలదగ్గరనుంచి వసూలుచేసిన డబ్బు ప్రభుత్వానికి ఇస్తామని తీసుకుని, అది కట్టకుండా ఎగవేసి, తిరుపతికి పోయి దేవునికి ముడుపు కట్టుదామని అంటే, అదేమి లాభము లేదని మనవిచేస్తూ ఇప్పుడు సంజీవయ్యగారు move చేయబోతున్న amendment వల్ల లాభములేదు కాబట్టి, దానిని ఆమోదించకూడదు. అది Tax ఎగగొట్టేవారికే లాభదాయకము కాబట్టి, దానిని ఆమోదించకుండా ప్రతిఘటించాలని కోరుతున్నాను. ఒకవేళ అది ఆమోదిస్తూ యీ బిల్లును ప్యాస్ చేస్తేమటుకు, యిది అంతా వృథాయేనని చెబుతూ శాసనసభ్యులను హెచ్చరిక చేస్తూ విరమిస్తున్నాను.

(At this stage Mr. Speaker resumed the Chair)

THE HON. SRI D. SANJIVAYYA :— అధ్యక్షా ! ఈ బిల్లుమీద 18 మంది గౌరవనీయులైన సభ్యులు మాట్లాడినారు. అందులో ప్రధానంగా రెండు మూడు విషయాలమీదనే వారి దృష్టిని కేంద్రీకరించారు ఈ అధికారులకు ఇంకా ఎక్కువ అధికారాలు మీరు ఇస్తున్నారు; వారు ఆ అధికారాలను దుర్వినియోగం చేస్తారేమో అని కొంతమంది అంటున్నారు. మరి కొంత మంది ఈ అధికారాలు ఇస్తేనే బాగుంటుంది; వ్యవహారాలను కట్టుదిట్టంగా సాగిస్తారు; ప్రభుత్వానికి సక్రమంగా రావలసిన ఆదాయం చేకూర్చడానికి బాగుంటుంది అని అంటున్నారు. హెచ్చు మంది ఈ అధికారాలు ఇవ్వడమే మంచిదనే భావాన్ని

Sri D. Sanjivayya] [21st August 1956

